రెడ్డి సామాజిక, చారిత్రక కథనాల సమాహారం

# రెడ్డి జాగృతి

అక్షరంగా మొలకెత్తిన ప్రతీ సిరాచుక్క ఒక కరవాలం

సంపుటి : 05 సంచిక : 07 జనవరి - 2022 పేజీలు : 68



## ప్రజల మనిషి - పీ.జే.ఆర్ కు
# జన్మదిన స్మృత్యంజలి



వైకల్యం ఓడిన వేళ



నాన్నకే అంకితం



గాలి జనార్ధన్ రెడి
జన్మదినోత్సవ వ్యాసం



**KOLANU VENKATESHWAR REDDY**
Honorable President
REDDY JAGRUTHI
RBN Founder



**BUTTEMGARI MADHAVA REDDY**
Founder President
REDDY JAGRUTHI
Contact : 9533099999

## REDDY JAGRUTHI FOUNDER MEMBERS



**KOTTAM MADHUSUDHAN REDDY**
Contact : 9000465027



**AKULA THIRUMAL REDDY**
Contact : 9000619911




**YEDLA UPPAL REDDY**
Contact : 9640663366



**YEDDANDI MADHUSUDHAN REDDY**
Contact : 9603059594



**NEERUDU DAYAKAR REDDY**
Contact :9494549806



**VENNAM RAJITHA REDDY**
Karimnagar - Mahila Inhcarge



**KOTHA VIDHYA REDDY**
Contact : 9121865877



**KANDADI RAJI REDDY**
Contact : 9052011115



**MENDU SRIKANTH REDDY**
Contact : 9490906777



**KETHI REDDY SATHISH REDDY**
Contact : 7799855055

## REDDY JAGRUTHI DISTRICT INCHARGE



**RAGURAM SHIVANADH REDDY**
YOUTH WING PRESIDENT
Contact : 8897355599



**MEKA SOMI REDDY**
YADADRI- BHUVANAGIRI DISTRICT ICHARGE
Contact : 8008935749



**PAKALA GOVARDHAN REDDY**
PEDDAPALLI IN CHARGE
Contact : 9550258666



**PUSULURU SUDHAKAR REDDY**
JOGULAMBA- GADWAL DISTRICT INCHARGE
Contact : 7997179133



**RAVULA RAM REDDY**
JANGAON INCHARGE
Contact : 9908658099



**SURAKANTI NARSI REDDY**
SURYAPET INCHARGE
Contact : 7013663381



**SARASAANI SURENDER REDDY**
MAHABUBABAD INCHARGE
Contact : 8309495781



**GADE SAIDI REDDY**
NALOGNDA DISTRICT INCHARGE
Contact : 8008299187



**KUKUTAM VASANTH REDDY**
SANGAREDDY DISTRICT INCHARGE
Contact : 9618247111



**NAREDDY NARASIMHA REDDY**
KHAMMAM DISTRICT INCHARGE

# రెడ్డి జాగృతి

రెడ్ల ఆత్మగౌరవ పత్రిక

సంపుటి : 05 సంచిక : 06 జనవరి - 2022


**గౌరవ సంపాదకులు**

బుట్టెంగారి మాధవ రెడ్డి

సెల్ : 95330 99999

**సంపాదకులు**

గుర్రం పాపి రెడ్డి

**ఎడిటోరియల్ బోర్డ్**

కొట్టం మధుసూదన్ రెడ్డి

సెల్ : 90004 65027

ఆకుల తిరుమల్ రెడ్డి

సెల్ : 90006 19911

నిరుడు దయాకర్ రెడ్డి

సెల్ : 94945 49806


**రెడ్డి బంధువులకు విన్నపం**

మన రెడ్ల అభివృద్ధికి దోహదమయ్యే ప్రతి అంశాన్ని సృజిస్తూ...మీ ఇంట అడుగుపెట్టిన రెడ్డి జాగృతి మానస పుత్రిక మన రెడ్డి జాగృతి. మీకు చేరువ అవుతున్న రెడ్డి తేజం పత్రిక చందాదారులుగా చేరండి. చేర్పించండి. రెడ్ల ఐఖ్యతను చాటుకుందాం.

1 సంవత్సరం – రూ. 400/–

3 సంవత్సరాలు – రూ. 1000/–

మరింత సమాచారం కోసం సంప్రదించండి.
ఫోన్ : 9533099999 వాట్సాప్ : 9290906777

బ్యాంక్ ఎకౌంట్ వివరాలు :

**REDDY JAGRUTHI SEVA SANGAM**

A/C No : 0439104000126090,

IFSC Code : IBKL0000439


Printed, Published & Owned By : **SWAPNA**
Printed at GRR Printers, Plot No.267, Near Community Hall,
Huda Sai Nagar - Vanastalipuram, Rangareddy Dist-70.
TS Published at H.No.4-57, Torror -Village, Abdullapurmet (Mandal),
Hayath Nagar, Rangareddy ( Dist.) -501511.


## విషయసూచిక


| | |
|---|---|
| 1. సంపాదకీయ వ్యాసం | 04 |
| 2. వైకల్యం ఓడి, సంకల్పం గెలిచిన వేళ | 05 |
| 3. ప్రజల మనిషి పీజేఆర్ (కవర్‌పేజీ కథనం) | 08 |
| 4. రెడ్డి కులమా...? బిరుదా? | 10 |
| 5. ప్రపంచకప్ పతకం నాన్నకే అంకితం | 11 |
| 6. ఉమ్మడి వ్యవసాయంతో అభివృద్ధి | 12 |
| 7. గాలిజనార్ధన్ రెడ్డి జన్మదిన ప్రత్యేకం | 14 |
| 8. అంతర్యాతీయ చాంపిన్‌షిప్‌లో | 16 |
| 9. సీనియర్ దర్శకుడు పి.సి. రెడ్డి | 16 |
| 10. ప్రవాసభారతీయుడు తుమ్మలపల్లి | 17 |
| 11. పద్మశ్రీ డి.నాగేశ్వర్ రెడ్డిగారికి అవార్డు | 18 |
| 12. పద్మశ్రీ అవార్డు పొందిన చింతల | 20 |
| 13. కథం కథం మే లధనా సీఖో | 24 |
| 14. విశ్వకవి యోగి వేమన | 26 |
| 15. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి | 28 |
| 16. వెన్నముద్దల బాలకృష్ణుని దేవాలయం | 30 |
| 17. మకర సంక్రమణ పుణ్యకాలం | 31 |
| 18. రెడ్ల శాఖలను గురించి | 39 |
| 19. ఈడబ్ల్యూఎస్ అమలు కేంద్రం నిబంధనలివి | 43 |
| 20. రెడ్లచరిత్ర నాటినుండి నేటిదాకా | 44 |


....ఇంకా మరెన్నో...కథనాలు


Send your Emails to Us
E-mail : reddyjagruthieditor2021@gmail.com

డిటిపి, సబ్ ఎడిటింగ్
నల్లా సాయి రెడ్డి
Contact No : 9160205677

# కొత్త ఏడాదిలో సరికొత్త ఉత్సాహం అడుగేద్దాం...

కాలగర్భంలో మరోసంవత్సరం కలిసిపోయింది. 2021 కొత్తసంవత్సరంలోకి అడుగుపెట్టాం. గడిచిన సంవత్సరం చేదు జ్ఞాపకాలను వదిలేసి, కొత్త జ్ఞాపకాలను పోగు చేసుకోవడానికి అందరూ సిద్ధమయ్యారు.

కొత్త సంవత్సరానికి స్వాగతం పలికాం. కొత్త సంవత్సరం అంటే కొత్తగా ఆలోచించడం, కొత్త ప్రణాళికలు వేసుకోవడం, కొత్త పనులు ప్రారంభించడం లాంటివి.

కొత్త సంవత్సరంమార్పు కోరుకుంటుంది. కొత్త నిర్ణయం తో కొత్తజీవితాన్ని ఆస్వాదించాలి. అయితే కొత్త సంవత్సరానికి స్వాగతం చెప్పినా, పాత సంవత్సరానికి వీడ్కోలు పలికినా అది ఒక్కరోజు మాత్రమే. మళ్లీ నిన్నటి సమస్యలే నేడు కన్పిస్తాయి.

నిన్నటిమాటలే నేడు వినిపిస్తాయి. ఉల్లి గడ్డలను కొనలేక ప్రజలు అగచాట్లు పడుతూనేఉంటారు. గడచిన సంవత్సరంలో బాధపెట్టిన సమస్యలే మళ్లీ ఈసంవత్సరంలో ఉండకూడదు.

నేడు యువత నిరుద్యోగంతో నిరుత్సాహంతో తల్లడిల్లిపోతుంది. నిరాశా నిస్పృహలతో కొందరు నేరాలకు పాల్పడుతున్నారు.

అన్నీ సదుపాయాలున్నా రాజకీయ నాయకులు, ధనికులు ఎన్ని నీతులైనా వల్లిస్తారు. కానీ సామాన్యవ్యక్తి మాటేమిటి? మరణ శిక్షలు దేనికీ సమాధానం కాదు. మనిషికి సంస్కరించి, ఆ మనిషికున్న సహజమైన టాలెంట్స్‌ని సమాజానికి వాడుకోవాలి తప్ప అంతం చేయకూడదు.

కొత్త ఏడాదిలో కొత్త ఉత్సాహంతో.. ఇప్పటివరకు చేసిన తప్పులను సరిదిద్దుకుంటూ.. కొత్త ఏడాదిలో కొత్త ఉత్సాహంతో మరింత ముందుకు సాగిపోవాలని కోరుకుంటూ..మీకు, మీ కుటుంబ సభ్యులకు కొత్త సంవత్సర శుభాకాంక్షలు. కొత్త సంవత్సరం అనగానే మనం న్యూఇయర్ రిజల్యూషన్స్ పెట్టుకుంటాం.

ఏదో సాధించేందుకు కొన్ని గోల్స్ ఫిక్స్ చేసుకుంటాం. అలాగే ఈ సంవత్సరం ఇలా చెయ్యాలి, ఇవి పూర్తి చెయ్యాలి, అధిక బరువు తగ్గాలి... ఇలా మనకు ఉండే చిన్న చిన్న కోరికలు మనకు ఉంటాయి.

అవి మనకు కొత్త ఎనర్జీ తెస్తాయి. ఫ్యూచర్‌ని పాజిటివ్‌గా చూసేలా చేస్తాయి. ప్రస్తుతం ఇండియాలో ఒమైక్రాన్ వేరియంట్ వ్యాపిస్తోంది. ఎప్పుడూ నవ్వుతూ ఉండాలి. కన్నీటిని జారవిడువకు. చిరునవ్వు చెదరనివ్వకు. ఇది సంతోష సమయం.

**హ్యాపీ న్యూ ఇయర్ 2022.**

# వైకల్యం ఓడి, సంకల్పం గెలిచిన వేళ : జయపాల్ రెడ్డి

జైపాల్‌రెడ్డికి చేవెళ్లతో ప్రత్యేకమైన అనుబంధం ఉంది. ఆయన కాంగ్రెస్ నుంచి 2009లో చేవెళ్ల ఎంపీగా ఎన్నికై కేంద్రంలో మంత్రి పదవి చేపట్టారు. చేవెళ్ల పార్లమెంట్ ఏర్పడిన తర్వాత తొలిసారి ఆయన ఇక్కడి నుంచి ఎంపీగా గెలిచారు.



జైపాల్‌రెడ్డి కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగా ఉన్న సమయంలోనే ఈ ప్రాంతానికి ఏదైనా చేయాలనే ఆలోచనతో వికారాబాద్‌ను శాటిలైట్ టౌన్‌షిప్ గా మార్చేందుకు నిర్ణయం తీసుకున్నారు.

చేవెళ్ల ప్రాంతంలో రహదారులు, ఇతర అభివృద్ధి పనులకు జైపాల్‌రెడ్డి ఎంతో సహకరించారు. జైపాల్‌రెడ్డి రాజకీయ ప్రస్థానమిదే..

**ఉస్మానియా విద్యార్థి సంఘం నాయకుడిగా**

జైపాల్‌రెడ్డి రాజకీయ ప్రస్థానం ఆరంభమైంది. 1963-64మధ్య ఉస్మానియా విద్యార్థి సంఘం అధ్యక్షుడిగా పనిచేశారు.

1966-67లో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్నారు. ఇదే సమయంలో యూత్ కాంగ్రెస్ జాతీయ సభ్యుడిగానూ కొనసాగారు. 1971 వరకు జాతీయ పార్టీ సభ్యుడిగా ఉన్నారు.

1969లో తొలిసారి కల్వకుర్తి నుంచి అసెంబ్లీలో అడుగుపెట్టారు. వరుసగా నాలుగుసార్లు అక్కడినుంచే గెలిచారు.

ఈ సమయంలో వీసీసీ ప్రధాన కార్యదర్శిగానూ పనిచేశారు. ఎమర్జెన్సీ సమయంలో కాంగ్రెస్ జాతీయ నాయకత్వ తీరును ఖండిస్తూ కాంగ్రెస్ నుంచి బయటికొచ్చారు. అనంతరం 1979లో జనతాపార్టీలో చేరారు. 1985 నుంచి 1988 వరకు జనతాపార్టీ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. 1980లో మెదక్ పార్లమెంట్ స్థానం నుంచి ఇందిరాగాంధీపై పోటీ చేసి 60వేల పైచిలుకు ఓట్లతో ఓటమి పాలయ్యారు.

1984,98లో మహబూబ్‌నగర్ నుంచి పార్లమెంట్‌కు ఎన్నికయ్యారు. 1999లో మళ్లీ కాంగ్రెస్ గూటికి చేరారు.

1999, 2004లో మిర్యాలగూడ నుంచి ఎంపీగా గెలుపొందారు. 1999-2000 వరకు సభాహక్కుల ఉల్లంఘన కమిటీ చైర్మన్‌గా ఉన్నారు. 2009లో చేవెళ్ల ఎంపీగా ఎన్నికయ్యారు.

1990, 1996లో రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికయ్యారు. 1991-1992 వరకు రాజ్యసభ పక్ష నేతగా వ్యవహరించారు. ఐకే గుజ్రాల్ కేబినెట్‌లో కేంద్ర సమాచార ప్రసారశాఖ మంత్రిగా ఉన్నారు. 2004-2014 మధ్య పెట్రోలియం, పట్టణాభివృద్ధి, సాంస్కృతిక శాఖ మంత్రిగా పనిచేశారు.

1998లో ఉత్తమ పార్లమెంటేరియన్

పురస్కారం అందుకున్నారు. దక్షిణాది నుంచి తొలిసారి ఉత్తమ పార్లమెంటేరియన్ పురస్కారం అందుకున్న నేతగా జైపాల్‌రెడ్డి నిలిచారు.

**రాజకీయ వక్తగా చెరగని ముద్ర**

భారత రాజకీయాల్లో అధ్యయనం, అవగాహన, వాక్పటిమల మేళవింపుగా రాణించిన అరుదైన రాజకీయవేత్త జైపాల్ రెడ్డి అని సీనియర్ జర్నలిస్ట్ సీహెచ్ కృష్ణారావు అన్నారు.

గాంధేయవాద పరంపరకు, సోషలిస్ట్ భావజాలానికి ఆయన దాదాపు చివరి ప్రతినిధి అనుకోవచ్చని చెప్పిన కృష్ణారావు, "సాహిత్యాన్ని, తత్వశాస్త్రాన్ని లోతుగా అధ్యయనం చేసి ఆ పునాదుల మీద రాజకీయవాదాన్ని నిర్మించుకున్న రాజకీయ నాయకుడు జైపాల్ రెడ్డి.

అరిస్టాటిల్ నుంచి మార్క్స్ దాకా ఆయన దేని గురించైనా మాట్లాడేవారు. యునైటెడ్ ఫ్రంట్ కామన్ మినిమం ప్రోగ్రామ్ ఆయనే రూపొందించారు. భారతదేశ ప్రాధాన్యాల గురించిన ఆయన అవగాహన ఎలాంటిదో తెలుసుకోవడానికి ఆ డాక్యుమెంట్ ఒక్కటి చాలు" అని చెప్పారు.

ఆ స్థాయి కలిగిన నేతలు ఇప్పుడు ఎవరున్నారో వెతకడం కూడా కష్టమేనని ఆయన అన్నారు. జైపాల్ రెడ్డితో సన్నిహితంగా ఉన్న మరో సీనియర్ జర్నలిస్ట్ జింకా నాగరాజు కూడా, "ఆయన రాజకీయ తత్వవేత్త లేదంటే తాత్విక రాజకీయవేత్త" అని వ్యాఖ్యానించారు.

"పార్లమెంటులో ఆయన చేసిన ప్రసంగాలు గమనిస్తే, ఆయన ఏ అంశాన్నీ ఉపరితలంగా, ఆరోపణలే ప్రధానంగా చేసుకుని మాట్లాడరని తెలిసిపోతుంది.

ప్రతి సమస్యకున్న తాత్విక పునాదులను అర్థం చేసుకుని లోతైన అవగాహనతో మాట్లాడడం ఆయన నైజం. అందుకే, ఆయన స్వరం వినిపిస్తే పార్లమెంటు నిశ్శబ్దంగా చెవులు రిక్కించేంది.

లౌకిక స్ఫూర్తికి ఆయన నిఖార్సయిన నిదర్శనం. ఒక ఇంద్రజిత్ గుప్తా, ఒక జైపాల్ రెడ్డి.... ఇలా ఉత్తమ పార్లమెంటేరియన్లు ఒకరొకరే వెళ్ళిపోతుండడం బాధ కలిగిస్తోంది" నాగరాజు ఆయన వ్యక్తిత్వాన్ని విశ్లేషించారు.

**యువతకు ఆదర్శం**

పోలియో బారిన పడ్డా, మొక్కవోని దీక్షతో పనిచేసి జైపాల్ రెడ్డి రాజకీయాల్లో ఉన్నత స్థానానికి చేరారని, ఆయన జీవితం యువతకు ఆదర్శమని ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు.

నేను ఎమ్మెల్యేగా ఎన్నికైన తొలినాళ్ళలో ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో మా ఇద్దరిదీ ప్రత్యేకమైన పాత్ర. వ్యక్తి కన్నా ప్రజాస్వామ్య వ్యవస్థకు వారు అధిక ప్రాధాన్యతనిచ్చే వారు. విద్యార్థి నాయకుడిగా, ఎమ్మెల్యేగా, ఎంపీగా, కేంద్ర మంత్రిగా జైపాల్ రెడ్డి ప్రతి అడుగు ప్రజల కోసమే ముందుకు సాగింది" అని వెంకయ్యనాయుడు అన్నారు.

జైపాల్ రెడ్డి మంచి వక్త. అపారమైన మేధస్సుతో పాటు అందరినీ ఆకట్టుకునే విశ్లేషణలు ఆయన సొంతం. తెలుగు, ఆంగ్ల భాషల్లో ఆయనుకున్న ప్రావీణ్యం అమోఘమైంది. వారి వ్యక్తిత్వం, ప్రజా సమస్యలను చూసే కోణం, మాట్లాడే విధానం మా ఇద్దరినీ మంచి మిత్రులుగా మార్చింది" అని వివరించారు.

## ఓయూ నుంచి హస్తినకు..

క్షేత్రస్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు పనిచేసిన చోటల్లా తనదైన ముద్ర వేసిన నాయకుడు, పార్టీలకు అతీతంగా అందరితోనూ అపర చాణక్యుడనిపించుకున్న మహనీయుడు సూదిని జైపాల్ రెడ్డి.

విద్యార్థి నాయకుడిగా రాజకీయాలను ఒంటబట్టించుకున్న ఆయన.. నాలుగుసార్లు శాసనసభకు, ఐదుసార్లు లోక్‌సభకు ఎన్నికయ్యారు. రాజ్యసభ సభ్యుడిగా కూడా పనిచేసిన జైపాల్ రెడ్డి.. దక్షిణాది నుంచి చిన్న వయసులోనే ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు అందుకున్నారు.

కాంగ్రెస్ పార్టీ నుంచి రాజకీయ ప్రస్థానం ప్రారంభించి మధ్యలో జనతా పార్టీలో చేరి అక్కడా అగ్రనాయకుడిగా వెలుగొందిన ఆయన.. మళ్లీ హస్తం పార్టీలో చేరి కేంద్ర మంత్రి అయ్యారు. తెలంగాణ రాష్ట్ర సాధనలోనూ కీలక పాత్ర పోషించారు.

## 1969లో కల్వకుర్తి ఎమ్మెల్యేగా..

చిన్న వయసులోనే పోలియోతో అంగవైకల్యానికి గురైనా ఆయన ఆత్మవిశ్వాసం ఏమాత్రం చెక్కు చెదరలేదు. ఉన్నత విద్యనభ్యసించాలన్న ఆయన తపనకు వైకల్యం ఏమాత్రం అడ్డుకాలేదు. ఉస్మానియా యూనివర్సిటీలో చదువుతున్న సమయంలో చురుకుగా వ్యవహరించిన జైపాల్‌రెడ్డి..

1965లో రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా పనిచేశారు. కల్వకుర్తి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి 1969లో తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. అనంతరం 1972, 1978, 1983 అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించారు. 1975లో దేశంలో ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ విధించడాన్ని వ్యతిరేకించారు. కాంగ్రెస్ పార్టీని వీడి జనతా పార్టీలో చేరి అగ్రనేతగా ఎదిగారు.

## 1984లో ఎంపీగా ఎన్నిక

1980లో తొలిసారిగా మెదక్ పార్లమెంటు స్థానం నుంచి ఇందిరాగాంధీపై పోటీచేసి ఓడిపోయారు. అనంతరం 1984లో మహబూబ్‌నగర్ పార్లమెంటు నుంచి జనతాపార్టీ అభ్యర్థిగా టీడీపీ మద్దతుతో బరిలో దిగి తొలిసారి పార్లమెంటులో అడుగుపెట్టారు.

1998లోనూ పాలమూరు నుంచి విజయం సాధించారు. అయితే 1999లో మళ్లీ కాంగ్రెస్‌లో చేరి మిర్యాలగూడ లోక్‌సభ స్థానం నుంచి విజయం సాధించారు. 2004లోనూ మిర్యాలగూడ నుంచి, 2009 చేవెళ్ల నుంచి జైపాల్‌రెడ్డి ఎంపీగా విజయం సాధించారు. అయితే.. 2014 ఎన్నికల్లో మహబూబ్‌నగర్ నుంచి పోటీ చేసి.. జితేందర్ రెడ్డి చేతిలో ఓటమిపాలయ్యారు.

1990-1998 మధ్యలో రెండుసార్లు రాజ్యసభకు ఎన్నికయ్యారు. 1997లో ఐకే గుజ్రాల్ ప్రభుత్వంలో తొలిసారి కేంద్రమంత్రి (సమాచార ప్రసార శాఖ)గా పనిచేసే అవకాశం లభించింది.

కాంగ్రెస్ సారథ్యంలోని యూపీఏ ప్రభుత్వంలో 2004, 2009ల్లోనూ ఆయన కేంద్ర మంత్రిగా ఉన్నారు. కొన్నేళ్లు ఏఐసీసీ అధికార ప్రతినిధిగా పనిచేశారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలకంగా వ్యవహరించిన జైపాల్‌రెడ్డి ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో భాగస్వాములు అయ్యారు. ❊

కవర్ పేజీ కథనం

## ప్రజల మనిషి

# పి.జనార్ధన రెడ్డి జన్మదినవ్యాసం

**పి జె ఆర్ గా పిలువబడే పి.జనార్ధనరెడ్డి (12 జనవరి 1948) భారత కార్మిక, రాజకీయ నాయకుడు. ఇతడు భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నుండి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మంత్రిగా కూడా పనిచేశాడు. ఖైరతాబాద్ నియోజకవర్గం నుండి 1978, 1985, 1989, 1994, 2004 లలో వరుసగా గెలిచాడు.**



పి. జనార్ధన రెడ్డి 1948, జనవరి12,పాపి రెడ్డి, శివమ్మ దంపతులకు హైదరాబాదులోని దోమలగూడలో జన్మించాడు. పాలిటెక్నిక్ కళాశాల నుండి ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో డిప్లొమా పొందాడు. సనత్‌నగర్‌లోని ఎపి ఎలక్ట్రికల్ ఎక్విప్‌మెంట్ కార్పొరేషన్‌లో సూపర్‌వైజర్‌గా పనిచేశాడు.

సులోచనతో పిజేఆర్ వివాహం జరిగింది. వీరికి ఒక కుమారుడు (పి.విష్ణువర్ధన్ రెడ్డి) , నలుగురు కుమార్తెలు (గాయత్రి రెడ్డి, అనురాగిణి రెడ్డి, విజయారెడ్డి, పావనీ రెడ్డి) ఉన్నారు.

పిజేఆర్ 1967లో ట్రేడ్ యూనియన్ నాయకుడిగా తన వృత్తిని ప్రారంభించాడు. ప్రత్యక్ష రాజకీయాల్లోకి ప్రవేశించే ముందు హైదరాబాద్ ఆల్విన్, కేశవ్రామ్ సిమెంట్స్, ఎన్టిపిసి, వైజాగ్ స్టీల్ ఫ్యాక్టరీ వంటి కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం వహించాడు.

అసోసియేటెడ్ గ్లాస్ ఇండస్ట్రీస్ వర్కర్స్ యూనియన్,ఎలక్ట్రికల్ ఎక్విప్‌మెంట్ కార్పొరేషన్ ఎంప్లాయీస్, ఇండస్ట్రీస్ ఎంప్లాయీస్ యూనియన్, కృషి ఇంజిన్‌లకు అధ్యక్షుడిగా కూడా పనిచేశాడు.

1978లో ఖైరతాబాదు శాసనసభ నియోజకవర్గం నుండి తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీకి ఎన్నికయ్యాడు. అదే నియోజకవర్గం నుండి మరో నాలుగు సార్లు (1985, 1989, 1994, 2004) ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాడు. ఇది రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన నియోజకవర్గాలలో ఒకటి.

1980లో సహకార, యువజన సేవల మంత్రిగా, 1982లో ఆర్కైవ్స్ మంత్రిగా, 1990 నుండి 1992 వరకు కార్మిక, ఉపాధి, గృహనిర్మాణ మంత్రిగా, 1993లో పౌర సరఫరా మంత్రిగా పనిచేశాడు. 1994 - 1999 మధ్య కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ (సిఎల్పి) నాయకుడిగా ఉన్నాడు. ఎన్‌టి రామారావు, ఎన్.చంద్రబాబు నాయుడు పాలనలో ప్రతిపక్ష నేతగా ఉన్నాడు.

తెలుగుదేశం ప్రభుత్వానికి వ్యతిరేకంగా హైదరాబాదు నగరంలో పలు నిరసనలు చేశాడు. ప్రత్యేక

తెలంగాణ రాష్ట్రానికి మద్దతునిచ్చాడు. తెలంగాణ ప్రాంతానికి న్యాయమైన నిధుల కోసం పోరాడాడు.

పార్టీ సమావేశానికి వెళుతుండగా 2007 డిసెంబరు 28న పిజేఆర్ కు గుండెపోటు వచ్చింది. ఆసుపత్రికి తరలిస్తున్న సమయంలో దారిలోనే మరణించాడు. తమ నాయకుడికి నివాళులర్పించడానికి వేలాదిమంది ఆయన ఇంటికి వచ్చారు. వేలాది మంది అనుచరులు, కాంగ్రెస్ నాయకుల సమక్షంలో రాష్ట్ర లాంఛనాలతో అంత్యక్రియలు జరిగాయి.

పిజేఆర్ మరణం తరువాత కుమారుడు విష్ణువర్ధన్ రెడ్డి, కుమార్తె విజయారెడ్డి రాజకీయాల్లోకి వచ్చారు. పి. విష్ణువర్ధన్ రెడ్డి జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాడు. విజయారెడ్డి 2012లో వైయస్ఆర్ కాంగ్రెస్‌లో చేరింది. 2014లో తన అనుచరులతో కలిసి టిఆర్ఎస్‌లో చేరింది.

పి. జనార్థన్ రెడ్డి మొదటి వర్ధంతి సందర్భంగా ఖైరతాబాద్ జంక్షన్ వద్ద పిజేఆర్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. పిజేఆర్ కుమార్తె విజయారెడ్డి ప్రజల సంక్షేమం కోసం 2011లో పిజెఆర్ ఫౌండేషన్‌ను ప్రారంభించింది.

బాలానగర్ ప్రాంతము కూడా ఆయన హయాంలోనే అభివృద్ధి చెందింది. 1998 లోనే పి.జె.ఆర్ బాలానగర్ ఫ్లయ్ ఓవర్ బ్రిడ్జ్ కు ప్రపోజల్ కూడా పెట్టడం జరిగినది. సాకారమవుతుంది. ఈ ప్రాంతముతో ఆయనకున్న అనుబంధము తెలియనిది కాదు. ఈ ప్రాంతమంతా ఆయన అనుయాయుల మయము. అనుయాయులు ఒక్క పార్టీలోనే కాదు. పార్టీలలో ఉన్నారు.

తెలంగాణా మట్టిబిడ్డకు నివాళులర్పించేందుకు ఇదొక సదవకాశము. వివక్షతకు గురైన తెలంగాణా బిడ్డను, పోరాటయోధుడిని సదా స్మరించుకోవడానికి, బాలానగర్ ఫ్లయ్ ఓవర్ బ్రిడ్జ్ కు " పి.జె.ఆర్ ఫ్లయ్ ఓవర్ బ్రిడ్జ్ " గా నామకరణం చేయాలని సి.ఎం విజ్ఞప్తి చేయడమైనది.

శక్తిస్వరూపిణి అయిన అమ్మవారు దుష్ట శిక్షణ ... శిష్ట రక్షణ కోసం వివిధ రూపాలలో అనేక ప్రాంతాలలో అవతరించింది. అలా అమ్మవారు రాక్షస సంహారం అనంతరం సేదదీరిన ప్రదేశంగా హైదరాబాద్ – జూబ్లీహిల్స్ లోని 'పెద్దమ్మ గుడి' చెప్పబడుతోంది. ఇక్కడి అమ్మవారు పూర్వకాలంలో పల్లెవాసాలకు దగ్గరగా వుండి గ్రామదేవతగా పూజలు అందుకుంటూ వుండేదట.







(తరువాత 29వ పేజీలో...)

# రెడ్డి కులమా...? బిరుదా...??

వర్తమాన పరిస్థితుల్లో రెడ్డి పదం చుట్టూ అనేక వాదాలు వివాదాలు విమర్శలు కొనసాగుతున్నాయి. రెడ్డి అంటే ఒక అహంకారానికి దుర్మార్గానికి అరాచాకానికి ప్రతీకగా చిత్రిస్తున్న వాళ్లు ఎక్కువయ్యారు. భారత స్వాతంత్ర్యం మొదలుకొని ఇటు తెలంగాణ సాయుధ పోరాటం...అటు తమిళ పెత్తరికాన్ని నిరసిస్తూ ఆంద్రోద్యమం వరకు రెడ్ల త్యాగాలు పోరాటాలు అనివార్యంగా ఉన్నాయి.

ముఖ్యంగా నిజాం కాలంలో నాయకులుగా ప్రతినాయకులుగా కూడా రెడ్లు తమ ఆధిపత్యాన్ని కొనసాగించారు. ఈ క్రమంలో భూస్వామ్య వ్యవస్థలో అట్టడుగు జనాలు ఆగమై పోతున్నారని పోరాటం ప్రారంభించి మట్టి మనుషులను మారణాయుధాలుగా మలిచింది రెడ్లే ! ఆ మట్టి మనుషులకు తమ వేల ఎకరాలను దానం ఇచ్చింది రెడ్లే !

తమ దొరతనానికి అనుచరులుగా బతికిన బడుగు వర్గాలకు ఆయుధాలు చేతికిచ్చి అసాధ్యులుగా ముందుకు నడిపించింది రెడ్లే ! తమను నమ్ముకున్నోళ్లకు భూములు రాసిచ్చి ఆర్థికంగా ఆదుకుని నిలబెట్టింది కూడా రెడ్లే !

ఇప్పుడు రెడ్డి వర్గం చుట్టూ ముండ్ల కంచెలు ఎందుకు పెరుగుతున్నాయి? రెడ్ల త్యాగాలను కీర్తిస్తే శత్రుత్వం ఎందుకు మొదలవుతున్నది?రెడ్డి పదం వినబడితే అక్కసు ఎందుకు కక్కబడుతున్నది? పేరు వెనుక రెడ్డి ద్వేషాన్ని ఎందుకు రగిలిస్తున్నది? యుద్ధనీతిలో మంచికి చెడుకు వారధులుగా బతికిన రెడ్లు ఇప్పుడు కేవలం నియంతృత్వానికి ప్రతీకగా ఎందుకు దూషించబడుతున్నారు !? త్యాగాల చరిత్రలు ఎందుకు మరుగున పడుతున్నాయి !?

రాజరికం, దొరతనం, ప్రజాస్వామ్యం ఈ మూడు కాలాల్లో రెడ్లు నియంతలా? దోపిడీ దారులా? రెడ్లల్లో మంచి చెడు రెండూ ఉన్నాయి. ఒక్క రెడ్లల్లోనే కాదు అందరిలో ఈ భేదం ఉన్నది. కానీ రెడ్లల్లో చెడును.... అందరిలో మంచిని.... ఈ సమాజం ఎందుకు పరిగణలోకి తీసుకుంటున్నది?

అప్పుడు ఊరికి ఒక్కడే దొర. ఇప్పుడు ప్రజాస్వామ్యంలో కులాలకు అతీతంగా అన్ని వర్గాల్లోంచి అవతరించి అడుగడుగున కనిపిస్తున్న దొరల గురించి ఎవ్వరూ ఎందుకు మాట్లాడట్లేదు? అంటే వీళ్ళు నిరసించేది దొరతనాన్ని కాదా... సామజిక వర్గాన్ని మాత్రమేనా?

సమాజాన్ని నడిపించిన రెడ్లు ఇప్పుడు చాలా వరకు చితికి పోయారు. అయినప్పటికీ వారి పేరువెనక రెడ్డి పదం వారి అస్తిత్వాన్ని ఇబ్బందుల్లో పడవేస్తున్నది. అంబేద్కర్ బొమ్మను తన ఆరాధకుడిగా చూపెడుతున్న వారు అభ్యుదయ వాదులుగా ఎందుకు కొనియాడబడుతున్నారు? అదే ఉయ్యాలవాడ నరసింహారెడ్డి బొమ్మను అభిమానంతో పెట్టుకుంటే కులగజ్జిగా ఎందుకు ఎత్తి చూపబడ్తున్నారు !?

లోపం ఎక్కడఉంది? చూసే చూపుల్లో ఉందా? ఆలోచించే మెదళ్లలో ఉందా? భావించే మనస్తత్వంలో ఉందా? అట్టడుగు బడుగు బలహీన వర్గాలు అంటే కులాలు మాత్రమేనా? ఆర్థిక అసమానతలు కావా?

**( తరువాత భాగం 35 వ, పేజీలో )**

# ప్రపంచకప్ పతకం నాన్నకే అంకితం

ఐదేళ్ల వయసు.. అప్పటికి పెద్దగా ఊహ కూడా తెలియదు. నాన్న తీసుకెళ్లి కరాటే క్లాసులో చేర్చాడు. సత్తా చాటుకుంది. తర్వాత నాన్న కరాటె కాదు.. జిమ్నాస్టిక్స్ అన్నాడు. నాన్న మాటే వేదం. చెప్పినట్లే ఆట మార్చుకుంది. అందులోనూ ప్రతిభ చాటుకుంది.

సాధన కోసం స్టేడియానికి తీసుకెళ్లేది నాన్నే. అక్కడి నుంచి ఇంటికి తీసుకొచ్చేది నాన్నే. పాఠశాలకు వెళ్లాలన్నా... తిరిగి ఇంటికి రావాలన్నా నాన్నే. వయసు పెరిగింది. ఆట మెరుగైంది. అప్పుడు కూడా ఎక్కడ పోటీ జరిగినా వెంట నాన్నే ఉండాలి. ఆయనే నడిపించాలి. ఇలా అన్నీ తానై వ్యవహరించిన ఆయన హఠాత్తుగా కన్ను మూశాడు.



ఎప్పుడూ తన వెంటే ఉండి నడిపించే తోడు లేదు. ధైర్యం సడలింది. భవిష్యత్తు భయంకరంగా కనిపించింది. అలాంటపుడు 14 ఏళ్ల అమ్మాయి మానసిక స్థితి ఎలా ఉంటుందో చెప్పేదేముంది..? కానీ అంత కష్టంలోనూ ఆ అమ్మాయి పట్టు వదల్లేదు. ఆటను విడవలేదు.

నాన్న కలను నెరవేర్చడమే ధ్యేయంగా సాగింది. ఏళ్ల తరబడి కష్టపడింది. ఇప్పుడు భారత జిమ్నాస్టిక్స్ చరిత్రలోనే ఎవ్వరూ సాధించని ఘనతను అందుకుంది. ప్రపంచకప్‌లో పతకం గెలిచిన తొలి భారత జిమ్నాస్ట్‌గా నిలిచింది. తన విజయాన్ని తండ్రికి అంకితం చేసింది. ఇదీ బుద్దా అరుణారెడ్డి విజయగాథ!

అనంతపురం జిల్లా తాడిపత్రికి చెందిన అరుణ కుటుంబం దాదాపు మూడు దశాబ్దాల కిందటే హైదరాబాద్‌లో స్థిరపడింది. తండ్రి నారాయణరెడ్డి వృత్తి రీత్యా అకౌంటెంట్. ఆయనకు క్రీడలంటే చాలా ఇష్టం.

ఆ ఇష్టంతోనే తన చిన్న కూతురు అరుణను ఐదేళ్ల వయసులోనే కరాటేలో చేర్చాడు. అందులో ప్రతిభ చాటుకున్న ఆమె రెండేళ్ల లోపే బ్లాక్‌బెల్ట్ సాధించింది. అయితే అరుణ శరీరం జిమ్నాస్టిక్స్‌కు సరిపోతుందన్న సలహా మేరకు తర్వాత అందులో చేర్చాడు తండ్రి. నిజానికి మొదట్లో జిమ్నాస్టిక్స్ అంటే అంత ఆసక్తి లేకున్నా తండ్రి మాట ప్రకారం అందులోనే సాధన చేసిందామె.

కొంత కాలానికే అందులోనూ సత్తా చాటుకుంది. కొంచెం వయసు పెరిగే కొద్దీ ఈ ఆటపై ఆసక్తి పెరిగింది. పదేళ్ల వయసులోనే జాతీయ స్థాయి పోటీల్లో సత్తా చాటుకుంది. 12 ఏళ్ల వయసులో 2007 జాతీయ క్రీడల్లో వాల్ట్ విభాగంలో

**( తరువాత భాగం 21వ, పేజీలో )**

# ఉమ్మడి వ్యవసాయంతో అభివృద్ధి సాధించిన రెడ్డి సోదరులు



నాన్న 12 ఎకరాలు పంచారు , కుమారులు 120. ఎకరాలకి పెంచారు....!!!!

ఒక్కొక్కరికీ నాలుగు చొప్పున నాన్న పంచిన 12 ఎకరాల్లో ముగ్గురన్నదమ్ములూ ఉమ్మడిగా వ్యవసాయం చేశారు. ప్రకృతి వైపరీత్యాలను, మార్కెట్ ఒడుదొడుకులను జయించారు.

మంచి లాభాలు ఆర్జిస్తూ ఇప్పుడా పొలాన్ని 120 ఎకరాలకు పెంచారు...నాలుగే పంటలతో అధిక దిగుబడులు సాధిస్తూ.. ఖర్చులు పోను ఏడాదికి రూ. 2.5 కోట్లు ఆర్జిస్తున్నారు.

పంటలు నష్టపోకుండా తోటి అన్నదాతలకు సలహాలిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు.. వారే ఏపీలోని అనంతపురం జిల్లా వెంకటరెడ్డిపల్లి గ్రామానికి చెందిన స్వామిరంగారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి.. ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లా తాడిపత్రి మండలం వెంకటరెడ్డిపల్లి గ్రామానికి చెందిన అన్నదమ్ములు స్వామిరంగారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి.

నాన్న పంచి ఇచ్చిన 12 ఎకరాల్లో.. ముగ్గురన్నదమ్ములూ 1995లో ఉమ్మడి వ్యవసాయం ప్రారంభించారు. రాజశేఖర్‌రెడ్డి చదువుకున్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నారు. బడివేళలు ముగియగానే వ్యవసాయ క్షేత్రానికి వెళ్తారు.

తన సోదరులకు ఆధునిక పరిజ్ఞానం అందిస్తారు..దిగుబడి మొదలు ఉత్పత్తిని మార్కెట్‌లో విక్రయించే దాకా ముగ్గురూ కలిసి.. అన్నీ

ప్రణాళికాబద్ధంగా చేస్తారు. దానిమ్మ, ద్రాక్ష, మునగ, బత్తాయి సాగు చేస్తూ ఏటా రూ. 2.5 కోట్ల ఆదాయం పొందుతున్నారు.

కుటుంబ ఖర్చులు పోగా, మిగిలిన సొమ్ముతో సాగు భూములు కొనుగోలు చేస్తున్నారు. మంచి లాభాలు ఆర్జిస్తూ ఉన్న 12 ఏకరాల పొలాన్ని 120 ఎకరాలకు పెంచారు , పంటలు నష్టపోకుండా తోటి అన్నదాతలకు సలహాలిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. ప్రతి నీటి బొట్టూ బంగారంతో సమానమని..

ప్రతి నీటి బొట్టూ బంగారంతో సమానమని గుర్తెరిగారు ఈ అన్నదమ్ములు. తమ వ్యవసాయ క్షేత్రంలో ఆరు ఎకరాల్లో 12 కోట్ల లీటర్ల సామర్థ్యంతో నీటి కుంటను ఏర్పాటు చేశారు.

ఏడు కిలోమీటర్ల దూరంలోని పెన్నానది నుంచి ప్రత్యేకంగా పైపులైను వేసి, కుంటను నిత్యం నిండుకుండలా ఉంచుతున్నారు. దీనికి అనుబంధంగా వ్యవసాయ క్షేత్రంలో అరెకరా విస్తీర్ణం చొప్పున మరో రెండు చోట్ల 50 లక్షల లీటర్ల నీటిని నిల్వ చేసి డ్రిప్ పైపుల ద్వారా మొక్కలకు అందిస్తున్నారు.

వాతావరణ మార్పులపై రాజశేఖర్‌రెడ్డి ఎప్పటికప్పుడు తన సోదరులను అప్రమత్తం చేస్తుంటారు.

స్వామిరంగారెడ్డి, రామకృష్ణారెడ్డి కూలీలతో కలిసి పంటలకు రక్షణ చర్యలు తీసుకుంటారు. అందువల్లే వీరి తోటల్లోకి చీడపీడలు రావని ధీమాగా చెబుతుంటారు.

నాణ్యమైన పురుగు మందులు, ఎరువులు, డ్రిప్ పరికరాలు ఎక్కడ చౌకగా లభిస్తాయో విచారిస్తారు. అంతర్జాలంలో శోధించి సరసమైన ధరకు కొనుగోలు చేస్తారు.

మార్కెట్ విషయానికొస్తే.... దిగుబడి మొదలయ్యే రెండు నెలల ముందు నుంచే దేశంలో ఆయా ఉత్పత్తుల ధరల తీరుతెన్నులను లోతుగా పరిశీలిస్తారు.

ప్రస్తుతం మునగ దిగుబడి వస్తోంది. దీన్ని బెంగళూరు, చెన్నై తదితర మార్కెట్లలో ఎక్కడ ధర ఎక్కువ లభిస్తే అక్కడికి పంపుతున్నారు. పొరుగు రాష్ట్రాల వ్యాపారులు.. వీరి నాణ్యమైన ఉత్పత్తులను మార్కెట్ ధర కంటే కొంత అధికంగా ఇచ్చి కొనుగోలు చేస్తున్నారు.

అనవసర మందులు, ఎరువుల వాడకాన్ని కట్టడి చేసినట్లుగానే, కూలీల అవసరాన్నీ పరిమితం చేసుకోవటం వీరి ప్రత్యేకత. కలుపు తీయటం మొదలు, మందు, ఎరువులు వేయటం వరకు పూర్తిస్థాయిలో యంత్రాలను వినియోగిస్తున్నారు.

తమ తోటలకు వచ్చే కూలీల సంక్షేమానికీ ఈ రైతు సోదరులు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు. వ్యవసాయ క్షేత్రంలోనే ఆరు కుటుంబాలకు ఇళ్లు నిర్మించారు. ❋



**స్వామిరంగారెడ్డి, రామకృష్ణారెడ్డి కూలీలతో కలిసి పంటలకు రక్షణ చర్యలు తీసుకుంటారు. అందువల్లే వీరి తోటల్లోకి చీడపీడలు రావని ధీమాగా చెబుతుంటారు.**

# గాలి జనార్ధన్ రెడ్డి జన్మదిన ప్రత్యేక వ్యాసం

గాలి జనార్ధన్ రెడ్డి కర్ణాటకలో భారతీయ జనతా పార్టీకి చెందినవాడు, కర్ణాటకలో అత్యంత ధనవంతులైన రాజకీయ నాయకులలో ఒకడు. అతను బళ్లారి జిల్లా బిజెపి అధ్యక్షుడుగా పనిచేశాడు. 2006 లో ఆయన శాసన మండలి సభ్యునిగా ఎన్నికయ్యారు.



బి.ఎస్. యడ్యూరప్ప మంత్రివర్గంలో పర్యాటకం కేబినెట్ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. బళ్లారి, ఓబుళాపురం అక్రమ మైనింగ్ కుంభకోణంలో చిక్కుకున్నాడు. జ్యుడీషియల్ కస్టడీలో ఏళ్ల తరబడి జైల్లో ఉన్నారు.

జనార్ధన రెడ్డికి ఇద్దరు సోదరులు కరుణాకర రెడ్డి, సోమశేఖర రెడ్డి, ఒక సోదరి రాజేశ్వరి ఉన్నారు. అతను, అతని సోదరులు పారిశ్రామికవేత్తల నుండి ఒక దశాబ్దం కంటే తక్కువగా బళ్ళారి జిల్లాలోని స్థానిక ప్రభుత్వాన్ని ఆధిపత్యం వహించే రాజకీయ నాయకులలో తమని తాము మార్చుకున్నారు, వారికి రాష్ట్రంలో అత్యంత ధనవంతులైన ఇనుము ధాతువు నిక్షేపాలు కలిగిన భూమి ఉంది.

1999 లో జరిగిన లోకసభ ఎన్నికలలో రెడ్డి సోదరులు, సోనియా గాంధీ పై బళ్లారిలో బిజెపి అభ్యర్థిగా పోటీ చేసిన సుష్మా స్వరాజ్ కోసం ప్రచారంలో పనిచేసినప్పుడు జనార్ధన రెడ్డి బాగా వెలుగులోకి వచ్చారు.

స్వరాజ్ ఓడిపోయినప్పటికీ, భారతీయ జనతా పార్టీ రాజకీయ నాయకుడుగా యొక్క పోషకుడిగా ఉన్నాడు, సుష్మా స్వరాజ్ బళ్లారిని తరచూ సందర్శించేవారు. రెడ్డి సోదరులు ఆరోపణలు ఎదుర్కొంటున్న సమయంలో, ఛార్జి షీట్ దాఖలు చేసి, న్యాయవ్యవస్థకు పంపారు, స్వరాజ్ వారి నుండి దూరమయ్యారు, కానీ ప్రజల అవగాహన భిన్నంగా ఉంది. కర్నాటకలో బిజెపికి చెడ్డపేరు తెచ్చి, రాష్ట్రంలో అవకాశవాద రాజకీయాలను బహిర్గతం చేశారు.

2001 లో, బిజెపి మొదటిసారి బళ్లారిలో స్థానిక మున్సిపల్ ఎన్నికలను గెలుచుకుంది, 2004 లో కర్నాటక చరిత్రలో మొదటిసారి బిజెపి ఎంపీ, బిజెపి ఎమ్మెల్యేలు బళ్లారి నుండి గెలిచారు.

2005 లో బిజెపి మొదటిసారి బళ్లారీలో జిల్లా పరిషత్ ఏర్పాటు చేసింది. వరుసగా మూడుసార్లు విజయం సాధించింది. బిజెపి ఎంపీ సీట్లపై వరుసగా 3 సార్లు నిరంతరాయంగా గెలుపొందగా, జనార్ధనారెడ్డి చురుకుగా పాల్గొన్నారు.

2006 లో బిజెపి-జెడిఎస్ సంకీర్ణ ప్రభుత్వాన్ని జనతానారెడ్డి, బి. శ్రీరాములు ప్రయత్నాలతో కేబినెట్

మంత్రిగా నియమించారు. 2006 లో జనార్దనా రెడ్డి తన చురుకైన పాత్ర కోసం, ఎమ్మెల్సీగా నియమించబడ్డారు. తరువాతి రోజు ముఖ్యమంత్రి హెచ్. డి. కుమారస్వామికి వ్యతిరేకంగా పోరాడారు.

ఆరోపణలు చేస్తూ, బిజెపి పార్టీ నుండి సస్పెండ్ చేసిన ఒక అవినీతి రాజకీయ నాయకుడని హెచ్.డి కుమారస్వామికి వ్యతిరేకంగా సాక్ష్యాలు ఇచ్చారు. బి.ఎస్.యడ్యూరప్పతో పాటు 2008 లో అసెంబ్లీ ఎన్నికలలో బిజెపికి ప్రచారం చేశారు.

బిజెపి ఒక పెద్ద పార్టీగా 110 సీట్లతో ఆవిర్భవించింది. మరోసారి జిజెఆర్ చొరవతో 5 స్వతంత్ర ఎమ్మెల్యే బిజెపి మద్దతుతో దక్షిణాదిలో ప్రభుత్వం ఏర్పడింది.పర్యాటక, ఇన్ఫ్రాస్ట్రక్చర్ మంత్రిగా జనార్ధన రెడ్డికి కేటాయించబడింది.

కడపలోని వెనుకబడిన జిల్లాలో బ్రాహ్మణి ఇండస్ట్రీస్ ( స్టీల్ ఉత్పాదక విభాగం) ఏర్పాటు చేసిన గాలి జనార్ధన్ రెడ్డి 10000 మంది వ్యక్తులకు నేరుగా, పరోక్షంగా ఉపాధి కల్పించాలని తలచారు.

గాలి జనార్ధన్ రెడ్డి కుటుంబం, వారి గ్రూప్ కంపెనీలు బ్రహ్మని ఇండస్ట్రీస్ యొక్క ప్రధాన ప్రమోటర్లు. బ్రహ్మని ఇండస్ట్రీస్ స్థాపించటం కూడా కడప జిల్లా వెనుకబడిన ఆ ఏరియా అభివృద్ధికి ఒక మంచి ఉద్దేశంతో, ఉద్దేశపూర్వకంగా ఏర్పాటు చేసిన గాలి జనార్ధన్ రెడ్డి ఉపాధి కల్పించాలని తలచారు.

బళ్లారి ప్రాంతంలోని ఈ ఇనుము ధాతువు చట్టవిరుద్ధంగా ప్రభుత్వానికి అతి తక్కువ రాయల్టీలు చెల్లించిన తరువాత అక్రమంగా ఖనిజాలుకరుణాకర రెడ్డి, జనార్ధన రెడ్డికి చెందిన ఓబుళాపురం మైనింగ్ కంపెనీ ప్రధాన అక్రమంగా అటవీ భూములను, అటవీ భూములను ఆక్రమించటం, ఇనుప ఖనిజం యొక్క మార్కెట్ ధరలకు సంబంధించి రాష్ట్ర గనుల రాయల్టీలు భారీగా చెల్లించటం, ప్రభుత్వం గనుల సంస్థల క్రమబద్ధమైన బళ్లారీ మైదానంలోని లోకాయుక్త ఎక్కువ మొత్తంలో ఉల్లంఘనలు కారణమైన ఒక నివేదిక ఖరారు చేయబడింది, సెంట్రల్ సర్కిల్లో ఆదాయపన్ను శాఖ యొక్క కమిషనరేట్ నుండి ఇన్పుట్లతో తయారు చేయబడింది.

2009 లో, సుప్రీం కోర్టు ఆఫ్ ఇండియా నియమించిన సెంట్రల్ సాధికారత కమిటీ రెడ్డికి చెందిన ఓబుళాపురం మైనింగ్ కంపెనీకి వ్యతిరేకంగా చర్య తీసుకుంది.

మైనింగ్ కుంభకోణాల నేపథ్యంలో పోలీసులు అరెస్టు చేసి హైదరాబాద్‌లోని చంచల్‌గూడ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. గాలి దగ్గర నుంచి రెండు హెలికాప్టర్లు, రూ. 10 కోట్ల రెండు లగ్జరీ కార్లను పోలీసులు సీజ్ చేశారు. కేసులో ఎఫ్ఐఆర్ సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ దాఖలు చేసింది.

ఓఎంసీ కేసు దర్యాప్తులో భాగంగా సీబీఐ హైదరాబాద్ విభాగం గాలి జనార్ధనరెడ్డి అరెస్టు చేయడం ఆంధ్ర సరిహద్దు దాటి కర్ణాటకలో కూడా మైనింగ్ తవ్వకాలు జరిపారనే ఆరోపణలపై గాలి జనార్ధన్ రెడ్డి దాదాపు 4 సంవత్సరాల పాటు జైలు శిక్ష అనుభవించి బెయిల్ పై విడుదలైడు.

బాగేపల్లి సుంకులమ్మ ఆలయం తొలగించిన తరువాత నుంచి కష్టాలు అన్నీ వచ్చాయి అని ప్రచారంలో ఉంది ❉

## అంతర్జాతీయ ఛాంపియన్‌షిప్‌లో...

అంతర్జాతీయ ఛాంపియన్ షిప్ పోటీల్లో సత్తా చాటిన తండ్రీకొడుకులు మేకల అభినవ్ రెడ్డి , తండ్రి భాస్కర్ రెడ్డి..

నేపాల్ లోని ఫోఖ్రా పట్టణంలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ ఛాంపియన్ షిప్ పోటీల్లో తెలంగాణకు చెందిన తండ్రీకొడుకులు సత్తాచాటారు.

నల్గొండ జిల్లా గుర్రంపోడు మండలం వద్దిరెడ్డి గూడెంకు చెందిన మేకల అభినవ్ రెడ్డి అండర్-17 విభాగంలోని బ్యాడ్మింటన్ పోటీల్లో బంగారు పతకం సాధించారు. అతని తండ్రి భాస్కర్ రెడ్డి అండర్-45 విభాగంలోని 10 కే పరుగు పందెంలో రజత పతకం గెలుపొందారు.

అభినవ్ రెడ్డి తండ్రి క్రీడాకారుడు కావడంతో కుమారునికి శిక్షణ ఇవ్వగా... ఆయన కూడా క్రీడల్లో పాల్గొని దేశానికి పేరు తెచ్చారు.

అంతర్జాతీయ ఛాంపియన్ షిప్ పోటీల్లో ఇద్దరం గెలవడం సంతోషంగా ఉందని భాస్కర్ రెడ్డి తెలిపారు. వచ్చే ఏడాది జనవరి 10 నుండి దుబాయిలో జరిగే పోటీల్లో సైతం పాల్గొనున్నట్లు పేర్కొన్నారు.




## సీనియర్ దర్శకుడు పి.సి రెడ్డి మృతి

**సీనియర్ దర్శకుడు పి. చంద్రశేఖర్ రెడ్డి సోమవారం ఉదయం కన్నుమూశారు. చెన్నైలోని ఆయన స్వగృహంలో ఉదయం 8.30 గంటలకు తుదిశ్వాస విడిచారు.**

**1933,అక్టోబర్ 15వ తేదీన నెల్లూరు జిల్లా, అనుమసముద్రం గ్రామంలో నారపరెడ్డి, సుబ్బమ్మ దంపతులకు పీసీ రెడ్డి జన్మించారు. 1959లో అసిస్టెంట్ డైరెక్టర్ గా సినీరంగ ప్రవేశం చేశారు. వి. మధుసూధనరావు ఆదుర్తి సుబ్బారావు వద్ద సహాయ దర్శకుడిగా, సహ దర్శకుడిగా పని చేశారు.**

**అనూరాధ అనే సినిమాకు మొదటి సారి దర్శకత్వం వహించారు. ఎక్కువగా సూపర్ స్టార్ కృష్ణకు దర్శకత్వం వహించారు.రైతు ప్రధాన కథాంశాలతో సినిమా తీయడంలో దిట్ట.**

**గ్రామీణ ప్రాంతాల నేపథ్యంలో ఆయన ఎన్నో సినిమాలు చేశారు. భలే అల్లుడు, మానవుడు దానవుడు, కొడుకులు, జగన్నాయకుడు, బడిపంతులు, విచిత్ర దాంపత్యం, రగిలే గుండెలు, నవోదయం, పాడిపంటలు, బంగారు కాపురం, రాజకీయ చదరంగం, అన్నా వదిన, పెద్దలు మారాలి, పట్నవాసం, అన్నా చెల్లెలు తదితర చిత్రాలకు పిసి రెడ్డి దర్శకత్వం వహించారు.**

**దాదాపు 80 చిత్రాలను ఆయన తెరకెక్కించారు. తెలుగు ఇండస్ట్రీలో సక్సెస్‌ఫుల్ డైరెక్టర్లుగా పేరు తెచ్చుకున్న కోదండరామి రెడ్డి, బి గోపాల్ లాంటి వాళ్లకు చంద్రశేఖర్ రెడ్డి గాడ్ ఫాదర్ లాంటి వారని పరిశ్రమ వర్గాలు అంటాయి.** ❇

# ప్రవాస భారతీయుడు తుమ్మలపల్లి వినయ్ రెడ్డి కి అత్యున్నత పదవి


అమెరికాలో మరో ప్రవాస భారతీయుడు తుమ్మలపల్లి వినయ్ రెడ్డి గారికి అత్యున్నత పదవి. ఇండియన్ అమెరికన్, మాజీ దౌత్యవేత్త తుమ్మలపల్లి వినయ్ రెడ్డిగారు యూఎస్ ట్రేడ్ అండ్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ డిప్యూటీ డైరెక్టర్, ప్రధాన నిర్వహణ అధికారిగా నియమితులయ్యారు.

ఈ మేరకు అధికారిక ప్రకటన చేసింది. అమెరికా ప్రెసిడెంట్ డెన్ వినయ్ తుమ్మలపల్లిని యుఎస్‌టిడిఏ డిప్యూటీ డైరెక్టర్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్‌గా నియమించారు. విదేశాలతో అమెరికా వాణిజ్య అభివృద్ధిలో యూఎస్‌టీడీఏ కీలక పాత్ర పోషిస్తోంది.


అంతకు ముందు.. వినయ్ తుమ్మలపల్లి యునైటెడ్ స్టేట్స్‌లో ఉద్యోగాలు సృష్టించే, వ్యాపార పెట్టుబడిని సులభతరం చేసే యుఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలోని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా పనిచేశారు.

2013 నుంచి 2017 వరకు ఆయన ఈ బాధ్యతల్లో కొనసాగారు. ఇక, ఆయన అమెరికా అంబాసిడర్‌గా వ్యవహరించిన తొలి ఇండియన్ అమెరికన్‌గా చరిత్రలో నిలిచారు. 2009 నుంచి 2013 వరకు బెలిజ్‌లో యుఎస్ అంబాసిడర్‌గా కూడా పనిచేశాడు.

హైదరాబాద్‌కు చెందిన వినయ్ రెడ్డి 1974లో అమెరికా వచ్చారు. వినయ్ తండ్రి టీ ధర్మారెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆంధ్రప్రదేశ్ ఫోరెన్సిక్ సైన్సెస్ లేబొరేటరీలో శాస్త్రవేత్తగా పని చేశారు. అమెరికాలో ఉన్నత విద్యాభ్యాసం చేసేటప్పుడు వినయ్ రెడ్డి అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామాకు రూమ్మేట్‌గా ఉన్నారు. ఒబామా హయాంలోనే వినయ్‌ను బెలిజ్‌కు అమెరికా రాయబారిగా నియమించారు. ❊



## మన గ్రంథాలయంలో...కొత్త విభాగం




**2022 కొత్త సంవత్సరం నుండి మన రెడ్డి జాగృతి వెబ్‌సైట్‌లో మన గ్రంథాలయం పేరుతో ఉచిత పుస్తకాలను అందుబాటులోకి తేవడం జరిగింది. రెడ్డి బంధువులు చదవగలరు.** ❊

# పద్మశ్రీడాక్టర్ డి.నాగేశ్వర్ రెడ్డి గారికి మరో ప్రతిష్ఠాత్మక అవార్డు

ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రో ఎంటరాలజీ (ఏఐజీ) ఆసుపత్రుల ఛైర్మన్, ప్రముఖ జీర్ణకోశ వ్యాధి నిపుణులు డాక్టర్ డి. నాగేశ్వరరెడ్డికి అరుదైన పురస్కారం దక్కింది.

ప్రపంచ ఎండోస్కోపీ ఆర్గనైజేషన్ (డబ్ల్యూఈవో) ప్రతిష్ఠాత్మకమైన జీవిత సాఫల్య పురస్కారాన్ని (లైఫ్ టైం ఎచీవ్‌మెంట్ అవార్డు) ప్రకటించింది. ఆయన ఈ ఘనత అందుకున్న తొలి భారతీయ గ్యాస్ట్రో ఎంటరాలజిస్టు కావడం గమనార్హం.

ఈ మేరకు బుధవారం డబ్ల్యూఈవో మాజీ అధ్యక్షుడు, అవార్డుల కమిటీ ప్రొఫెసర్ జీన్ ఫ్రాంకోయిస్ రే అభినందన లేఖను పంపించారు. పురస్కార కమిటీ డాక్టర్ నాగేశ్వరరెడ్డిని ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు అందులో పేర్కొన్నారు. ఆయన ఎండోస్కోపీలో చేసిన పరిశోధనలు, ప్రచురణలు, ఆవిష్కరణలను ప్రశంసించారు.

2022 మేలో జపాన్‌లోని టోక్యోలో జరిగే ప్రపంచ ఎండోస్కోపీ కాంగ్రెస్‌లో ఈ అవార్డును ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. ఈ ఏడాదిలో డాక్టర్ నాగేశ్వరరెడ్డిని మూడు ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ పురస్కారాలు వరించాయి.

తొలుత అమెరికన్ సొసైటీ ఆఫ్ జీఐ ఎండోస్కోపీ నుంచి రుడాల్ఫ్ షిండ్లర్ అవార్డును దక్కించుకున్నారు. తర్వాత అమెరికన్ అసోసియేషన్ ఫర్ అడ్వాన్స్‌మెంట్ ఆఫ్ సైన్స్ ఫెలోషిప్ వరించింది.

పద్మశ్రీడాక్టర్ డి. నాగేశ్వర్ రెడ్డి జీర్ణాశయ ప్రేగుల వైద్య నిపుణులు. ప్రపంచంలో అతిపెద్ద



గ్యాస్ట్రోఎంటరాలజీ ఆసుపత్రి అయిన ఆసియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రోఎంటరాలజీ ఛైర్మన్. విజయవాడలో ఇంటర్ పూర్తిచేశారు. కర్నూలు మెడికల్ కళాశాలలో చదువుకున్నారు.

2002లో పద్మశ్రీఅవార్డు అందుకున్నారు. చెన్నైలో ఇంటర్నల్ మెడిసిన్, అటుపైన గ్యాస్ట్రో ఎంటరాలజీ, పీజీఐ చండీగఢ్‌లో డీఎం చేశారు. నిమ్స్‌లో పనిచేశారు. తర్వాత గాంధీలో ప్రొఫెసర్‌గా పనిచేశారు.

అమెరికన్ సొసైటీ ఆఫ్ గ్యాస్ట్రోఇంటెస్టినల్ ఎండోస్కోపీ వారు 2009 లో దువ్వూరు నాగేశ్వర్‌రెడ్డికి మాస్టర్ ఎండోస్కోపిస్ట్ అవార్డ్ ను ప్రదానం చేశారు. ఈ అవార్డ్ ఎండోస్కోపీ రంగంలో ప్రపంచ అత్యధిక పురస్కారంగా, తరచుగా ఎండోస్కోపీ యొక్క నోబెల్ బహుమతిగా అభివర్ణించబడుతుంది.

2013 మాస్టర్ ఆఫ్ వరల్డ్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ

2013 ప్రపంచ అత్యుత్తమ గ్యాస్ట్రో ఎంట్రాలజీ వైద్య నిపుణులుగా ఈయన ఎంపికయ్యారు. చైనాలోని షాంఘై నగరంలో 23-9-2013న జరిగిన ప్రపంచ

గ్యాస్ట్రో ఎంట్రాలజీ సదస్సులో మాస్టర్ ఆఫ్ వరల్డ్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ పురస్కారాన్ని డాక్టర్ నాగేశ్వర్‌రెడ్డికి ప్రదానం చేశారు.

ప్రతి నాలుగు సంవత్సరాలకు ఒకసారి ఇచ్చే అంతర్జాతీయ ప్రతిష్ఠాత్మక పురస్కారం అయిన ఈ పురస్కారాన్ని అందుకున్న భారతీయుల్లో మొదటి వ్యక్తి నాగేశ్వరరెడ్డి.

జీర్ణకోశ సంబంధిత వ్యాధులకు సంబంధించిన ఎండోస్కోపీ చికిత్సల్లో అనేక కొత్త విధానాలు వైద్య ప్రపంచానికి అందించడం, జీర్ణకోశ సంబంధిత వ్యాధుల పరిశోధనల కోసం అత్యుత్తమ పరిశోధనాలయం ఏర్పాటు చేయడం, రోగులకు అత్యాధునిక వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడం వంటి నిరంతర కృషికి గుర్తింపుగా ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఆసియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రోఎంటరాలజీ హార్వర్డ్, హాంకాంగ్ తర్వాత మూడో స్థానంలో ఉంది.

లండన్ తదితర ప్రాంతాలనుంచి చాలా ఆఫర్లు వచ్చినా, పదేళ్ళక్రితం హార్వర్డ్ యూనివర్సిటీ కోటి రూపాయల జీతం ఆఫర్‌చేసినావెళ్ళలేదు. స్వదేశంలోనే ఉండాలని నిర్ణయించుకున్నారు. ఇప్పుడు విదేశీయులే ఈయన దగ్గర శిక్షణకు వస్తున్నారు.

మా ఆస్పత్రిలో అందరికీ జీతాలే. ఎవరూ ప్రాక్టీస్ చేయరు. దురదృష్టవశాత్తు ప్రభుత్వం కూడా పరిశోధనపై దృష్టి పెట్టడంలేదు.

ప్రభుత్వం ప్రాథమిక వైద్యం అందించి, టెర్షరీ వైద్యాన్ని ప్రైవేట్‌కు వదిలిపెట్టాలి. ఆరోగ్యశ్రీ వంటి వాటిపై మేం ఆధారపడటంలేదు. అన్ని ప్రైవేట్ ఆస్పత్రులు ఇలా సామాజిక బాధ్యత తీసుకుంటే చాలా బాగుంటుంది. ఉదాహరణకు కేన్సర్ వైద్యానికి ప్రభుత్వం చాలా ఖర్చుచేస్తోంది. దానివల్ల జీవితకాలాన్ని కొంత పొడిగించగలం.

అదే ప్రభుత్వం పరిశోధనలకు తగిన నిధులు వెచ్చించి కేన్సర్ వ్యాక్సిన్‌ను కనుగొనేందుకు తోడ్పడితే ఎంతోమంది ప్రాణాలు నిలబడతాయి. ప్రైవేట్ ఆస్పత్రులు కూడా సామాజిక బాధ్యతతో టెర్షరీ వైద్యాన్ని 20 శాతం ఉచితంగా చేయాలి. ఆరోగ్యశ్రీకన్నా బీమాపై ప్రభుత్వం దృష్టి పెట్టాలి.

గ్రామీణ ప్రాంతాల్లో 90శాతం రోగాలకు మంచి నీరు లేకపోవడమే కారణం. పౌష్టికాహార లోపం, ఆరోగ్యంపై అవగాహన లేకపోవడమూ ప్రధాన కారణాలే.

డాక్టర్‌కు మానవతాదృక్పథం ఉండాలి. తానెందుకు ఈ వృత్తిలోకి వచ్చానన్న స్పష్టత అవసరం. డాక్టర్ పై నమ్మకం లేకపోతే మందు సరిగా పనిచేయదు.

మంచి వైద్యానికి డబ్బు కూడా కావాలి. మంచి డాక్టర్లకు జీతాలెక్కువ ఇవ్వాలి. అందుకే వైద్యం మొత్తం ప్రభుత్వమైనా ఉచితంగా చేయలేదు.



డబ్బుకోస మే వైద్యం చేస్తున్నారని పేషంట్లు భావిస్తున్నారు. ఆస్పత్రులపై దాడులు చేస్తున్నారు. రెండువైపులా నమ్మకం పెరిగేలా డాక్టర్లు కొంచెం ఎక్కువ కృషిచేయాలి.

రాయలసీమలో చాలామంది అన్నంలో మిరపకాయ వేసుకుని తింటారు. కారం తిన్న పేషంట్‌కే అల్సర్ తొందరగా మాడింది. కాబట్టి అల్సర్‌కు కారానికి సంబంధం లేదు.

మన దగ్గర నేలకూడా కలుషితమైపోయింది. నేలలో అఫ్లో టాక్సిన్ అనే విషపదార్థం ఉంటుంది. వేరుశనగకాయల్లోకి అఫ్లోటాక్సిన్ అనే ఫంగస్ ప్రవేశిస్తుంది. ఇటువంటి వాటిని తినడం వల్ల పశు వులిచ్చే పాలల్లో కూడా ఈ ఫంగస్ ఉంటుంది. దీనివల్ల లివర్ కేన్సర్ వచ్చే ప్రమాదముంది. చిన్నపిల్లల్లో ఎదుగుదల ఉండదు. భారతీయుల్లో గ్యాస్ట్రో ఎంటరాలజీ జీన్స్ బలహీ నం. కడుపులోకానీ, కొలన్‌లో కాని, పాంక్రియాస్, లివర్‌లో వీక్‌గా ఉంటాయి. భారతీయుల్లో చాలామందికి ట్రంక్‌లో ఒబేసిటీ వస్తుంటుంది. అంటే మనిషి సన్నగా ఉన్నా పొట్ట మాత్రం వస్తుంది. అది జెనెటిక్ సమస్య. దీనివల్ల క్రమంగా లివర్‌లోకి ఫ్యాట్ చేరుతుంది. చివరకు లివర్ సిర్రోసిస్‌కు దారితీస్తుంది. ఆల్కహాల్ తీసుకోకపోయినా, ఆహార నియమాలు పాటించినా జన్యులోపం వల్ల ఈ సమస్య వస్తుంది. ❇

# పద్మశ్రీ అవార్డు పొందిన ఉత్తమ రైతు శ్రీ చింతల వెంకట్ రెడ్డి

సికింద్రాబాల్‌లో అల్వాల్ ప్రాంతానికి చెందిన చింతల వెంకట రెడ్డి అంతర్జాతీయ పేటెంట్ పొందిన తొలి భారతీయ రైతుగా గుర్తింపు పొందారు.

పొలంలోనే మట్టిని తవ్వి బయటకు తీసి, ఎండబెట్టి దాన్నే ఎరువుగా వాడతారు. అంతే కాదు... ఆ మట్టినే నీటిలో కలిపి పురుగు మందుగానూ పంటపై పిచికారి చేస్తారు.

అంటే ఆయన పండించే పంటకు మట్టే పురుగు మందు, మట్టే ఎరువు. దీంతో ఆయన సేంద్రీయ పద్ధతిలో పంటలు పండించే విధానం అందర్నీ ఆకర్షించింది.

ద్రాక్ష సాగులో వెంకటరెడ్డి వినూత్న ప్రయోగాలు చేపట్టారు. కీసరలోని కుందనపల్లిలో ఆయనకు ద్రాక్ష తోట ఉంది.

అల్వాల్‌లో రీసెర్చ్ ఫామ్ ఉంది. ఆయన పండించిన ద్రాక్ష పండ్లను అమెరికా అధ్యక్షులు బిల్ క్లింటన్, జార్జి బుష్ రుచి చూడటం విశేషం.

అనాబ్-ఇ-షాహీ ద్రాక్ష సాగు చేసి హెక్టార్‌కు 105 టన్నులు దిగుబడి సాధించిన వెంకటరెడ్డి వరల్డ్ రికార్డ్ క్రియేట్ చేశారు. 2006లో ఆయన ఉత్తమ రైతు పురస్కారాన్ని అందుకున్నారు.... ❇





(11వ, పేజీలోని భాగం తరువాత )

పతకం కూడా గెలిచింది. తన కూతురు ప్రపంచ స్థాయి క్రీడాకారిణి కాగలదని నారాయణరెడ్డికి నమ్మకం కుదిరింది అప్పుడే. ఆ తర్వాత పలు జాతీయ టోర్నీల్లో సత్తా చాటుకుందామె.

2010.. అరుణ జీవితం పెద్ద కుదుపునకు లోనైన సంవత్సరం. ఆమె తండ్రి గుండెపోటుతో మృతి చెందాడు. ఆయన ఉన్నపుడు కారుండేది. దానికి డ్రైవర్ ఉండేవాడు. తెల్లవారుజామునే అరుణను నిద్ర లేపి ఇంటి నుంచి ఎల్బీ స్టేడియంకు తీసుకెళ్లడం, సాధన అయ్యాక ఇంటికి తీసుకురావడం.. ఆపై పాఠశాలలో దింపి తన పనులు చూసుకోవడం.. మళ్లీ సాయంత్రం ఇంటికి తీసుకురావడం.. ఇదీ నారాయణరెడ్డి దినచర్య.

అరుణ ఎక్కడ టోర్నీకి వెళ్లినా వెంట ఆయనుండేవాడు. ఏ ఇబ్బంది లేకుండా చూసుకునేవాడు. కానీ నారాయణరెడ్డి మరణానంతరం పరిస్థితి తల్లకిందులైంది. ఆయన చికిత్సకు చాలా ఖర్చయింది. తల్లి గృహిణి. బయటి ప్రపంచం తెలియదు. సోదరికి అప్పటికే పెళ్లయింది. నారాయణరెడ్డి మరణంతో ఆదాయం ఆగిపోయింది.

బీమా ద్వారా వచ్చిన డబ్బులతో ఇంటి అవసరాలైతే తీరాయి కానీ.. అరుణ ఆటలో కొనసాగడానికి అవసరమైన ఖర్చులు భరించడమే కష్టమైంది. ఆర్థిక ఇబ్బందులకు తోడు తనకు అన్నీ తానై వ్యవహరించే తండ్రి లేని బాధ ఆమెను కుంగదీసింది.

దీంతో జిమ్నాస్టిక్స్ వదిలేద్దామన్న ఆలోచన వచ్చింది. కానీ ఆ సమయంలో తల్లి, అక్కా, బావ, కోచ్ బ్రిజ్ కిషోర్ ఆమెకు అండగా నిలిచారు. ధైర్యం నింపారు. తాను ప్రపంచ స్థాయి జిమ్నాస్ట్ కావాలని తండ్రి కన్న కలను నెరవేర్చి ఆయన రుణం తీర్చుకోవాలనుకుంది. దీంతో ఎన్ని ఇబ్బందులొచ్చినా ఆటలో కొనసాగాలనే నిర్ణయానికి వచ్చింది. తండ్రి చనిపోయాక కారు అమ్మేశారు.

అప్పట్నుంచి సిటీ బస్సుల్లోనే ప్రయాణం. అంతకుముందు కార్లో ఏ కష్టం లేకుండా 20 నిమిషాల్లో స్టేడియానికి వెళ్లేది. కానీ తర్వాత బస్సు కోసం ఎదురు చూడటం.. కిక్కిరిసిన జనాల మధ్య ప్రయాణించడం.. ప్రయాణానికే చాలా సమయం అయిపోవడం..లాంటి ఇబ్బందులు తప్పలేదు. ఓవైపు సాధన, మరోవైపు చదువు.. ఇంకా టోర్నీలు, గాయాలు, చికిత్సలు.. అప్పుడప్పుడూ కొన్ని వైఫల్యాలు.. ఇన్ని అడ్డంకుల మధ్య తన ప్రయాణాన్ని కొనసాగించింది అరుణ.

టోర్నీల్లో ప్రదర్శన ద్వారా వచ్చే ప్రైజ్‌మనీలు, ప్రభుత్వం నుంచి అందే ప్రోత్సాహకాలతోనే గత ఎనిమిదేళ్లుగా నెట్టుకొస్తున్న ఆమె.. తల్లికి ఏనాడూ భారం కాలేదు.

ఆశల్లేని స్థితి నుంచి..ఎంత కృషి, పట్టుదల ఉన్నప్పటికీ పరిస్థితుల ప్రభావంతో ఏదో ఒక దశలో నైరాశ్యం అలుముకోవడం సహజం. గత ఏడాది అరుణ కూడా అదే స్థితికి చేరింది. ఆటలో కొనసాగడంపై సందిగ్ధంలో పడింది.

ప్రాక్టీస్‌లో ఇబ్బందులు, ఇతర కారణాల వల్ల తన ప్రదర్శన ఒక స్థాయికి మించి మెరుగవకపోవడంతో ఆమె ఆత్మవిశ్వాసం దెబ్బ తింది. ఏడాదిలో ఓ మూణ్నాలుగు నెలలు జాతీయ శిబిరంలో పాల్గొనేది. అక్కడ కోచింగ్ పద్ధతులు

కొంచెం భిన్నం. సౌకర్యాలు మెరుగ్గా ఉండేవి. హైదరాబాద్ వస్తే ఇక్కడ ఆ స్థాయి మౌలిక వసతులు ఉండేవి కావు. ఇక్కడ తన దీర్ఘకాలిక కోచ్ బ్రిజ్ కిషోర్ శ్రద్ధతో ఆమెకు శిక్షణ ఇచ్చినా.. సౌకర్యాల లేమి వల్ల అరుణ లయ దెబ్బ తినేది. దీంతో అంతర్జాతీయ పోటీల్లో ఆశించిన స్థాయిలో రాణించలేకపోయింది.

తన ప్రదర్శన తర్వాతి దశకు వెళ్లలేకపోతుండటం, దీనికి తోడు గాయాల బాధతో ఇక ఆట నుంచి తప్పుకుందామా అన్న ఆలోచన వచ్చిందామెకు. ఆట వదిలేసి సీఏ చేద్దామా అని ఆలోచించింది. అయితే ఆ సమయంలోనే కుటుంబ సభ్యులు, కోచ్ మరోసారి ఆమెలో ధైర్యం నింపారు.

ఇంకో రెండేళ్లు ప్రయత్నించి చూడమని.. లేదంటే చదువుకోవచ్చని చెప్పారు. ఆ సమయంలోనే అరుణ 'టాప్' పథకానికి ఎంపికైంది. కొన్ని నెలల కిందటే ఉజ్బెకిస్థాన్‌లో శిక్షణకు వెళ్లే అవకాశం దక్కించుకుంది.

ప్రభుత్వం నుంచి సకాలంలో నిధులు అందకపోయినప్పటికీ చాముండీశ్వరీనాథ్ సకాలంలో స్పాన్సర్‌ను సమకూర్చి ఆర్థిక సాయం అందేలా చూడటంతో ఆమె అక్కడికి వెళ్లగలిగింది. అక్కడి శిక్షణే అరుణ కెరీర్‌ను మలుపు తిప్పింది. అంతర్జాతీయ ప్రమాణాలతో సాగిన శిక్షణ ప్రదర్శనను మెరుగుపరిచింది.

ఆత్మవిశ్వాసాన్ని పెంచింది. ఆ శిక్షణ పూర్తయ్యాక పాల్గొన్న తొలి టోర్నీ జిమ్నాస్టిక్స్ ప్రపంచకప్. అందులో వాల్ట్ విభాగంలో కాంస్యం గెలిచి చరిత్ర సృష్టించింది అరుణ.

ప్రపంచకప్‌లో పతకం గెలిచిన తొలి భారత జిమ్నాస్ట్‌గా నిలిచిన అరుణ.. ఒక దశలో ఈ టోర్నీకి వెళ్లడమే అనుమానంగా మారింది. రెండేళ్ల కిందట ఆమె భుజానికి గాయమైంది. అది కెరీర్‌నే ప్రమాదంలో పడేసేలా కనిపించింది.

దిల్లీలో ఆమెను పరీక్షించిన వైద్యులు శస్త్రచికిత్స అవసరమన్నారు. అది చేయించుకుంటే వెంటనే కోలుకోవడం, ఒకప్పట్లా విన్యాసాలు చేయడం కష్టమయ్యేది. ఈ ఏడాది ప్రపంచకప్‌కూ దూరం కావాల్సి వచ్చేది. అయితే హైదరాబాద్‌లో తెలిసిన వైద్యుల దగ్గర చూపించి.. మందులు, ఫిజియోథెరపీతోనే కోలుకుంది అరుణ.




ఇక గత నెలలో దిల్లీలో కామన్వెల్త్ క్రీడల ట్రయల్స్‌లో పాల్గొన్నాక ప్రపంచకప్‌కు వెళ్లేందుకు ఏర్పాట్లు చేసుకుంది కానీ.. ఆస్ట్రేలియా వీసా కోసం 20 రోజుల ముందు దరఖాస్తు చేయాల్సి ఉండగా.. అధికారులు ప్రయాణానికి ఐదు రోజుల ముందే దరఖాస్తు పంపారు. దీంతో వీసా కష్టమే అని భావించి

దిల్లీ నుంచి హైదరాబాద్ వచ్చేయడానికి సిద్ధమైందామె. ఐతే అధికారులు తర్వాత అప్రమత్తమై దౌత్య అధికారులకు మాట్లాడి, ప్రత్యేక పరిస్థితుల కింద వీసా ఇప్పించారు. గత నెల 20న సాయంత్రం ప్రయాణమైతే.. ఉదయానికి కానీ వీసా రాలేదు. ఆ రోజు గడిస్తే అరుణ ఆస్ట్రేలియాకు వెళ్లేది కాదు. ప్రపంచకప్ పతకం గెలిచేదీ కాదు.

నన్ను అంతర్జాతీయ స్థాయి క్రీడాకారిణిగా చూడాలన్నది నాన్న కల. ఆయన చనిపోయాక ఆట వదిలేద్దామనిపించింది. కానీ ఆయన కోసమే ఆటలో కొనసాగాను. ఎప్పటికైనా ఓ అంతర్జాతీయ టోర్నీలో నేను పోడియం మీద ఉండగా భారత పతాకం ఎగరాలని లక్ష్యంగా పెట్టుకున్నా. రియో ఒలింపిక్స్‌తో దేశం దృష్టిని ఆకర్షించిన దీప జాతీయ శిబిరాల్లో నా రూమ్ మేట్. ఐదేళ్లుగా కలిసి సాధన చేస్తున్నాం. 2014 కామన్వెల్త్ క్రీడల్లో దీప పతకం గెలిచినపుడు సంతోషించా. కానీ నా వైఫల్యం బాధ పెట్టింది. అయితే దీపకు స్థానికంగా అయినా, జాతీయ శిబిరంలో అయినా ఒకరే కోచ్. సౌకర్యాలు కూడా ఒకేలా ఉంటాయి. నా పరిస్థితి భిన్నం.

జాతీయ శిబిరంలో పాల్గొన్నపుడు ప్రదర్శన మెరుగయ్యేది. హైదరాబాద్ వచ్చాక లయ తప్పేది. సౌకర్యాల లేమితో ఇబ్బంది ఎదురయ్యేది. విదేశీ శిక్షణ నాలో చాలా మార్పు తెచ్చింది.

అరుణకు దశాబ్దం కిందట్నుంచి శిక్షణ ఇస్తున్నాడు కోచ్ బ్రిజ్ కిషోర్. ఆయన తనను కూతురిలా చూస్తాడని, తనకెంతో అండగా ఉంటూ శిక్షణ ఇస్తాడని అంటుందామె. ఆమెతో పాటు ఉజ్బెకిస్థాన్‌లో శిక్షణకు కూడా వెళ్లాడు కిషోర్. నెల తర్వాత అక్కడ తన అవసరం లేదని భావించి హైదరాబాద్ వచ్చేశాడు. అయితే ఉజ్బెకిస్థాన్‌లో ఉండగానే ఆయన అనారోగ్యం పాలయ్యాడు.

ఉదర సంబంధిత జబ్బు వచ్చింది. ఐతే హైదరాబాద్‌లో చికిత్సలో లోపం వల్ల ఆయన ఆరోగ్యం మరింత దెబ్బతింది.

నెల రోజులుగా తిండి తినలేక బాగా నీరసించిపోయాడాయన. తన శిష్యురాలు ప్రపంచకప్‌లో గెలిచి చరిత్ర సృష్టించిన సందర్భాన్ని ఆయన ఆస్వాదించలేని పరిస్థితి.

ఫారోస్ కప్ అంతర్జాతీయ జిమ్నాస్టిక్స్ టోర్నమెంట్‌లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించిన తెలంగాణ మహిళా జిమ్నాస్ట్ బుద్దా అరుణా రెడ్డి మెరిసింది.

ఈజిప్ట్ రాజధాని కైరోలో జరిగిన ఈ టోర్నీలో 25 ఏళ్ల అరుణా రెడ్డి టేబుల్ వాల్ట్, ఫ్లోర్ ఎక్సర్‌సైజ్ ఈవెంట్స్‌లో స్వర్ణ పతకాలు సాధించింది. వాల్ట్ క్వాలిఫయింగ్‌లో అరుణ 13.800 స్కోరు చేసి ఫైనల్‌కు అర్హత సాధించింది.

ఫైనల్లో అరుణ 13.487 పాయింట్లు స్కోరు చేసి అగ్రస్థానాన్ని సంపాదించి స్వర్ణం కైవసం చేసుకుంది. ఈజిప్ట్, పోలాండ్ జిమ్నాస్ట్‌లకు వరుసగా రజత, కాంస్య పతకాలు దక్కాయి.

ఫ్లోర్ ఎక్సర్‌సైజ్ క్వాలిఫయింగ్‌లో అరుణ 11.35 పాయింట్లు స్కోరు చేయగా... ఫైనల్లో 12.37 పాయింట్లు సాధించి విజేతగా నిలిచింది. 2018లో ఆస్ట్రేలియాలో జరిగిన ప్రపంచకప్‌లో అరుణా రెడ్డి కాంస్యం గెలిచి ఈ ఘనత సాధించిన తొలి భారతీయ జిమ్నాస్ట్‌గా చరిత్ర సృష్టించింది. ❋

# కథం కథం మే లఢనా సీఖో - అభినవ చెగోవెరా జార్జ్ రెడ్డి

మనలో చాలా మందికి పాతికేళ్ళు వచ్చే వరకు ఏం చేయాలో జీవితంలో ఎలా ముందుకు వెళ్ళాలి తెలియదు కానీ వ్యక్తి మాత్రం పాతికేళ్లకే వీరమరణం పొందాడు. మరణించి ఎన్నో దశాబ్దాలైనా ఇంకా ఎందరో గుండెల్లో బ్రతికే ఉన్నాడు అతని జార్జ్ రెడ్డి.

తరం యువతకి వ్యక్తి గురించి అంతగా తెలియకపోవచ్చు. కానీ కొన్ని దశాబ్దాల క్రితం యువతని కదిలించిన శక్తి అతను.

అడుగడుగున పోరాటం ఎందరికో ఆదర్శం. ఆయన జీవితం జార్జ్ రెడ్డి పంతొమ్మిది వందల నలభై ఏడు జనవరి పదిహేనున కేరళలో చల్ల రఘునాథరెడ్డి, లీల వర్గీ దంపతులకు జన్మించాడు. జాతీయ రెడ్డి.



చిన్నప్పటి నుంచి చదువు, ఆటలు అన్నింట్లో ముందు ఉండేవాడు. ముఖ్యంగా ఎవరికైనా అన్యాయం జరిగితే వారికీ అండగా ఉండేవాడు.

జార్జ్ రెడ్డి తండ్రి ఉద్యోగరీత్యా అనేక ప్రాంతాలకు ట్రాన్స్‌ఫర్ అవుతూ ఉండటం వల్ల ఆయన చదువు కొల్లం, మద్రాస్, వరంగల్, హైదరాబాదులో సాగింది. హైదరాబాద్ నిజాం కళాశాలలో బీయస్సీ పూర్తి చేశాడు.

1964లో బీయస్సీ చేయడానికి ఉస్మానియా విశ్వవిద్యాలయం సైన్స్ కళాశాలలో చేరాడు. అప్పుడు తెలిసి ఉండదు. ఎవరికీ ఇక్కడ అడుగుపెట్టింది సాధారణ విద్యార్థి కాదు.

ఉద్యమం కిరణం అని ఆయన డిగ్రీ రెండు మూడో సంవత్స రాలు మాత్రం నిజాం కళాశాలలోని పూర్తి చేశాడు. తరువాత ఉస్మానియా విశ్వవిద్యాలయం లో ఎమ్మెస్సీ ఫిజిక్స్‌లో గోల్డ్ మెడల్ సాధించాడు.

ఉస్మానియా విశ్వవిద్యాల యంలో పీహెచ్‌డీ చేస్తూనే కొన్ని నెలలపాటు ఏవి కళాశాలలో జూనియర్ లెక్చరర్‌గా పని చేశాడు.

చదువుపైన జార్జి రెడ్డి ఉన్న విజ్ఞానానికి ప్రొఫెసర్స్ కూడా ఆశ్చర్యపడేవారు. ఎందుకంటే ప్రొఫెసర్స్ చెప్పలేని ప్రశ్నలకు కూడా జార్జ్ రెడ్డి అడిగేవాడు. చిన్నప్పటి నుంచి పుస్తకాల పురుగు కూడా.

ఎన్నో పుస్తకాలు చదివిన జార్జి రెడ్డి మహా మేధావి. ఆయన బ్రతికి ఉంటే ఎంతో సాధించే వారిని జార్జి రెడ్డి తో కలిసి చదివిన విద్యార్థులు ఆయన చదువుకు చెప్పిన ప్రొఫెసర్స్ ఇప్పటికి చెప్తుంటారు.

అంతే కాదు జార్జి రెడ్డి మంచి బాక్సర్ కూడా అంత జ్ఞానం ఉన్న జార్జి రెడ్డి అడుగులు ఉన్నట్టుండి ఉద్యమం వైపు పడ్డాయి.

జార్జ్ రెడ్డి ఉస్మానియాలో చదువుతున్న సమయంలో

ప్రపంచమంతా విప్లవ పోరాటాలతో రగిలిపోతుంది.

దక్షిణ ఆఫ్రికా, వియత్నాం, ఫ్రాన్స్ తదితర దేశాల్లో సామ్రాజ్యవాద వ్యతిరేక ఉద్యమాలు వెళ్ళు వెతుకుతున్నాయి. మరోవైపు విప్లవకారుడు చేతు వేరా జార్జి రెడ్డి ని బాగా ప్రభావితం చేశాడు.

పోరాటం వైపు అడుగులు పడేలా చేసాయి. అందుకేనేమో జార్జిరెడ్డిని హైదరాబాద్ చెగువేరా అని కూడా పిలిచేవారు. 1964 నుంచి 1972 వరకు

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో జరిగిన విద్యార్థి ఉద్యమాల్లో జార్జి రెడ్డి ముఖ్య భూమిక పోషించారు. ఉస్మానియా లో ఎక్కువ శాతం మంది సామాజిక అణచివేతకు గురవుతూ ఉండేవారు. అది చూసి చలించిన జార్జి రెడ్డి విప్లవకారుడిగా మారాడు.

ఒక వర్గం వారు మతం ముసుగులో కులం అహంకారంతో దళితులకు, మహిళలకు చదువు ఎందుకు అంటూ క్యాంపస్ అరాచకం సృష్టించేవారు. దీనితో జార్జిరెడ్డి బ్యాంక్ కి ఎదురు తిరిగాడు. వారి చేతిలో అన్యాయానికి గురైన విద్యార్థులను ఏకం చేసి వారికి ధైర్యం ఇచ్చి వారికి అండగా నిలబడ్డాడు.

తనలాంటి ఆలోచనలు ఉన్న కొంతమంది స్నేహితులతో కలిసి పీడియస్ ఏర్పాటు చేసి అగ్రకుల దురహంకారం శక్తులకు వ్యతిరేకంగా పోరాడాడు. అన్యాయానికి గురైన విద్యార్థులకు అండగా పోరాడుతున్న జార్జి రెడ్డి పై కొన్ని దుష్టశక్తులు ఎన్నోసార్లు దాడులకు పాల్పడ్డారు. ఆయన జార్జ్ రెడ్డి వెనకడుగు వేయలేదు. భయం అనేది తెలియని వాడిలా పోరాడాడు.

చావుకి భయపడకుండా నిరంతరం పోరాడుతూ బ్రతకాలి అనేది జార్జ్ రెడ్డి సిద్ధాంతం. అదే ఎందరినో కదిలించిన నినాదం. ఉస్మానియాలో మొదలైన ఉద్యమాన్ని హైదరాబాద్ అంతా విస్తరించి ఎలా చేశాడు? విద్యార్థులు సమస్యలతో పాటు ప్రజా సమస్యలపై కూడా పోరాడుతూ ప్రజలతో పాటు ఎందరో మేధావులు మద్దతును సంపాదించాడు. తర్వాత తర్వాత జార్జ్ రెడ్డి చేస్తున్న పోరాటం రాష్ట్రమంతా విస్తరించింది. అప్పటివరకు క్యాంపస్ వరకే వరకు పుట్టించిన జార్జి రెడ్డి తన సిద్ధాంతాలతో రాజకీయ శక్తులకు కూడా చెమటలు పట్టించాడు.

దీంతో జార్జి రెడ్డి పైన పీడీయస్ సభ్యుల పైన అక్రమ కేసులు పెట్టారు. ఆయన జార్జ్ రెడ్డి మాత్రం భయపడకుండా వెనకడుగు వేయకుండా ప్రజా సమస్యలపై తన గొంతు వినిపించాడు.

బరువు వైపు ఉస్మానియాలో పంతొమ్మిది వందల డెబ్బై రెండులో విద్యార్థుల సంఘం ఎన్నికలు వచ్చాయి. ఉత్తమ నాణ్యాలు జార్జి రెడ్డి రాకముందు ఒక లెక్క వచ్చిన తర్వాత ఒక లెక్క.

అప్పట్లో మత ఉన్మాద శక్తులకు భయపడి ఎవరు కూడా పోటీ చేసే వారు కాదు. కానీ జార్జి రెడ్డి రాకతో పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. అతని ధైర్యం జార్జ్ రెడ్డి ప్రత్యర్థుల ఓటమి భయం కూడా జార్జ్ రెడ్డి అప్పటికే జార్జ్ రెడ్డి పై దాడి చేసిన ప్రత్యర్థులు మరోసారి ఆయన మీద దాడి చేశారు.

దాడిని జార్జి రెడ్డి తిప్పి కొట్టినప్పటికీ ఇక్కడ నుంచి ఒంటరిగా వెళ్ళొద్దని జార్జి రెడ్డి తన స్నేహితుడు చెప్పారు. జార్జ్ రెడ్డి ప్యానల్ నుంచి సహాయ కార్యదర్శిగా పోటీ చేస్తున్న వ్యక్తి వచ్చి ప్రత్యర్థులు మన ప్రచారాన్ని అడ్డుకున్నారు. అని చెప్పడంతో ఆవేశంతో జార్జి రెడ్డి ఒక్కడే ఇంజనీరింగ్ హాస్టల్ వైపు పరిగెత్తి వెళ్ళగా అక్కడ ముప్పై మంది రౌడీలు ఒక్కసారిగా కత్తులతో జార్జ్ రెడ్డి పైన దాడి చేసి హత్య చేశారు. కానీ ఇప్పటికీ ఎందరో గుండెల్లో ఉద్యమ జ్యోతి లా వెలుగుతూనే ఉన్నాడు. ❊

# విశ్వ (ప్రజా) కవి యోగి వేమన

విశ్వకవి యోగి వేమన....సమాజ రుగ్మతలపై కలాన్ని ఎక్కుపెట్టిన సామాజిక విప్లవకారుడు.

"విశ్వదాభిరామ వినురవేమ" తెలుగువాడై పుట్టిన ప్రతి వాడు కూడా వేమన పద్యాన్ని పఠించనివాడు వుండడు అనేది సందేహం కానీ అతిశయోక్తి కానీ లేదుగా మరిప్పుడు మనం యోగి వేమన గురించి తెలుసుకుందాం.

పామరులకు సైతం అర్థమయ్యే రీతిలో పద్యాలు, గీతాలు ఆలపించి విశ్వకవిగా, యోగివేమనగా ప్రజల గుండెల్లో నిలిచిపోయారు.

సుమారుగా 6 వేలు పైచిలుకు పద్యాలను యోగివేమన రచించినట్లు చరిత్ర ద్వారా తెలుస్తోంది. నేటికి కూడా ప్రజలు యోగివేమన పద్యాలను నెమరు వేసుకుంటూ ఉంటారు. ప్రజా కవి యోగి వేమన





ఆయన పద్యాలు చదువుకోని తెలుగు విద్యార్థులుండరు. చదువురాని వారికి కూడా అలవోకగా ఆయన పద్యాలు కంటస్థం .

చార్లెస్ ఫిలిప్ బ్రౌన్ ద్వారా వేమన పద్యాలు వెలుగులోకి వచ్చాయి. పామరులకు కూడా అర్థమయ్యే భాషలో పద్యాలు చెప్పి ప్రజల్ని మెప్పించిన కవి, వేమన . ఆటవెలదితో అద్భుతమైన కవిత్వము, అనంతమైన విలువ గల సలహాలు, సూచనలు, విలువలు, తెలుగు నంగతులు ఇమిడ్చిన మహానుభావుడు, యోగి వేమన.

సామాజిక రుగ్మతలను రూపుమాపడానికి తన పద్యాలతో విశ్వకవిగా యోగివేమన కీర్తి పొందారు. కొండవీటి రాజులలో చివరి వాడైన వేమారెడ్డి క్రీ.శ. 1328-1428 సంవత్సరాల మధ్య కాలంలో కొండవీటి రెడ్డిరాజుల చివరి పాలకుడు రాజవేమారెడ్డి సోదరుడు. యుక్త వయసులో వేశ్యాలోలుడుగా ఉన్నట్లు చరిత్ర ద్వారా తెలుస్తోంది. ఆ తర్వాత విషప్రయోగం కారణంగా అడవిలో అపస్మారస్థితిలో పడి ఉన్న వేమనను అభిరాముడు సోదరుడు కంసాలి రక్షించాడు. అభిరాముడు లంభికా శివయోగి పుంగవుని సేవించేవాడు.

ఆ యోగి ఉపదేశం పొందిన వేమన సంసార జీవితం పై విరక్తితో సమాజాన్ని సంస్కరించడానికి ప్రయత్నాలు చేశారు. వేమన పద్యాలతో ప్రజల హృదయాల్లోకి వెళ్లిన జనకవి యోగివేమన. పండిత, పామర భేదం లేకుండా వేమన పద్యాలు వినని తెలుగు

వారు లేరంటే అతిశయోక్తి కాదేమో.

అంతగా ఆయన పద్యాలు జనబాహుళ్యంలోకి చొచ్చుకుపోయాయి. ఆయన రాసిన ప్రతి పద్యం ఒక ఆణిముత్యమే. సమాజంలో పాతుకు పోయిన రుగ్మతలపై తన కలాన్ని ఎక్కుపెట్టిన సామాజిక విప్లవకారుడు యోగివేమన.

మూఢనమ్మకాలను, స్వామీజీల మోసాలను ఆనాడే దునుమాడిన సాంఘిక సంస్కర్త వేమన. యోగిగా మారిన వేమన పద్యాలు, కవిత్వాలు వల్లెవేస్తూ గాండ్లపెంట మండలం కటారుపల్లిలో జీవసమాధి పొందారు.

వేమన గుంటూరు, నెల్లూరు, కర్నూలు రాయలసీమ ప్రాంతానికి చెందిన వారుగా చరిత్ర చెబుతోంది. వేమన ఉత్సవాలు ప్రతి ఏటా ఉగాది పండుగ తర్వాత వచ్చే ఆదివారం ప్రారంభమవుతాయి. ఈ సాంప్రదాయం పూర్వం నుంచి కొనసాగుతోంది.

**విశ్వవేమన కొండ ప్రాముఖ్యత :**

ప్రజాకవి యోగివేమన ఆలయం మరింత అభివృద్ధి చెందేందుకు బెంగుళూరుకు చెందిన ఆంజనేయరెడ్డి స్వామీజీ విశ్వయోగి వేమన కొండలో అభయ యోగి ధ్యానమందిరం, ప్రార్థనా మందిరం నిర్మించారు.

వేమన ఆలయానికి, సమాధిని దర్శించుకు నేందుకు వచ్చే భక్తులకు నిత్య అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు.

భక్తులు వేమన సమాధిని దర్శించుకున్న తర్వాత విశ్వయోగివేమన కొండపై ఏర్పాటు చేసిన అభయ యోగి వేమన స్వామి, ధ్యాన మందిరం, ప్రార్థనా మందిరం దర్శించుకుంటారు.

ఆంధ్రప్రదేశ్ టూరిజం శాఖ ఆధ్వర్యంలో రూ.3 కోట్లు వ్యయం చేసి వేమన విహారం, రెస్టారెంట్, విశ్రాంతి గదులు, వేమన పార్కు సర్వాంగ సుందరంగా ఏర్పాటు చేశారు. అదేవిధంగా వేమన పద్యాలను వందల సంఖ్యలో ఆలయం గోడలపై చెక్కించి, భక్తులు చదువుకోవడానికి వీలు కల్పించారు.

**వేమన గుడి**

అనంతపురం జిల్లా గాండ్ల పెంట మండలం కటారిపల్లి వాసులు వేమన గుడి నిర్మించారు. 1789ప్రాంతంలో ఆయన తమ ఊరిలోనే జీవసమాధి అయ్యారన్నది అక్కడి వారి విశ్వాసం. దీనిపై చాలా అభ్యంతరాలున్నపటికీ వూరి జనం మాత్రం వేమనకి గుడి కట్టి ఆరాధిస్తున్నారు. ఇది యదార్ధం.

**యోగి వేమన ఆశ్రమం**

అందులోభాగంగా బెంగుళూరులోనూ, కటారుపల్లి గ్రామంలో కూడా యోగివేమన ఆశ్రమం నిర్మించారు. దీనికి విశ్వవేమన కొండ అని నామకరణం చేశారు. వేమన జీవిత చరిత్ర పుస్తకాలు, పద్యాల సిడీలని ఇక్కడి లైబ్రరీలో అందుబాటులో వుంచారు. ఇక వేమన గుడికి సమీపంలో వున్న తిమ్మన మర్రి మాను చూడటానికి సందర్శకులు వస్తుంటారు.

కదిరి శ్రీ లక్ష్మీ నరసింహుని దర్శించుకొనటానికి పుతపర్తికి వచ్చే భక్తులు, పర్యాటకులు ఇక్కడికి వస్తున్నారు. ఆ సమాఖ్య క్రమంగా పెరుగుతుండటంతో రాష్ట్ర పర్యాటక శాఖ కూడా ఆ ఊరిపై దృష్టి సారించింది.

**సజీవసమాధి:**

కదిరికి 15 కి.మీ ల దూరంలో వున్న మండల కేంద్రం నల్ల చెరువులో కూడా వేమనకు మరో ఆలయం వుంది. కటారుపల్లిలో సజీవసమాధి అయినతర్వాత లేచి ఆయన ఇక్కడ వెళ్ళినట్లు నమ్మకం.


# ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి మర్రి చెన్నా రెడ్డి

**మర్రి చెన్నారెడ్డి రెండు పర్యాయాలు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి, భారత జాతీయ కాంగ్రేసు పార్టీకి చెందిన రాజకీయ నాయకుడు. ఇతను ఉత్తర ప్రదేశ్, పంజాబ్, రాజస్థాన్, తమిళనాడు రాష్ట్రాలకు గవర్నరుగా కూడా పనిచేశాడు.**

జననం

చెన్నారెడ్డి జనవరి 13, 1919న ప్రస్తుత వికారాబాదు జిల్లా, వికారాబాదు తాలూకాలోని మార్పల్లి మండలం లోని సిరిపురం గ్రామములో జన్మించాడు. ఇతని తండ్రి మర్రి లక్ష్మారెడ్డి.

చెన్నారెడ్డి 1941లో ఎం.బి.బి.ఎస్ డిగ్రీ పొందాడు. తర్వాతి రోజులో వరంగల్ లోని గాంధీ ఆసుపత్రిలో డాక్టర్ గా పని చేశాడు తర్వాత రోజుల్లో ఆంధ్ర యువజన సమితి, విద్యార్థి కాంగ్రెసును స్థాపించాడు.



ఇవే కాక అనేక విద్యార్థి, యువత, విద్యా, అక్షరాస్యత, సాంస్కృతిక సంస్థలలో చురుకుగా పాల్గొనేవాడు. ఇతను ఒక వారపత్రికకు రెండు సంవత్సరాల పాటు సంపాదకత్వము వహించాడు. అంతే కాక అనేక పత్రికలలో వ్యాసాలు కూడా ప్రచురించాడు. చెన్నారెడ్డి అప్పటి హైదరాబాదు రాష్ట్రములోని స్వాతంత్ర్యోద్య మములో పాల్గొన్నాడు.

1942లో ఆంధ్ర మహాసభ ప్రధాన కార్యదర్శిగా పనిచేశాడు. 1978 లో కాంగ్రెస్ చీలిక సమయం లో మర్రి చెన్నారెడ్డి శ్రీమతి ఇందిరాగాంధీ వర్గం లో చేరి అప్పటి సమైఖ్య ఇందిరా కాంగ్రెస్ అప్పటి ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ కు నాయకత్వ సారథ్యం వహించి సుమారు 175 నియోజక వర్గాలలో విజయం చేకూర్చి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి పదవిని చేపట్టినారు.

రాజకీయ జీవితం

గాంధీజీ పిలుపు మేరకు 1935లో ఆంధ్రమహాసభలో పాల్గొన్నారు. అది ఆయన రాజకీయ అరంగేట్రం. కార్యకర్తగా, సమావేశకర్తగా, ఖాదీ ప్రచారకుడుగా, గాంధేయుడుగా, విద్యార్థి నాయకుడుగా, ఆంధ్ర విద్యార్థి కాంగ్రెస్ వ్యవస్థాపకుడుగా అనేక స్థాయిల్లో పనిచేసి అనుభవాన్ని సంపాదించారు. 1938లో జైలు శిక్షను అనుభవించారు.

స్వాతంత్ర్య సమరయోధుడు 1985 లో డాక్టరు చెన్నారెడ్డిగారు ఆంధ్ర మహాసభ సమావేశంలో పాల్గొన్నారు. ఆంధ్ర మహాసభ అంటే, హైదరాబాదు స్టేట్ కాంగ్రేసు అవతరించక పూర్వం ఉన్న రూపమది.

నిజాం ఏలుబడిలో కాంగ్రేసు పేరుతో ఒక సంస్థను స్థాపించడానికి సాహసం లేని కారణంచేత ఆరీటి నాయకులు ఆంధ్ర మహా సభల పేరుతో పివ మహా సభలు జరిపి, నైజాం కు వ్యతిరేకంగా ప్రజలను ఉత్తేజపర్చి, వారిలో స్వాతంత్ర్య కాంక్షను రగిచ్చేవారు.

1946 లో జరిగిన రాష్ట్ర స్టేట్ కాంగ్రెసు మహాసభకు శ్రీ చెన్నారెడ్డిగారు ఆహ్వాన సంఘ కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు. చివరకు ఈ స్టేట్ కాంగ్రెసు అధ్వర్యాన్నే

హైదరాబాద్ ప్రజలు నిజాం నిరంకుశ పరిపాలనను ఎదుర్కొని పోరాడారు.

నిజాంల మీద సాగించిన ఈ పోరాటాన్ని అహింసాయుత పద్ధతిని సాగించాలని డాక్టరు చెన్నారెడ్డి గారి అభిమతము. ఈ సందర్భంలో ఆయన ఢిల్లీ వెళ్ళి ఆఖల భారత కాంగ్రెసు నాయకులు పండిట్ జవహర్లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్, డాక్టర్ రాజేంద్రప్రసాద్ గార్లను కలుసుకుని వచ్చారు. మహాత్మాగాంధీ ఆశీస్సులను కూడా పొందారు.

హైదరాబాదు స్వతంత్ర్య పోరాటం ఉధృత రూపం దాల్చడంతో, నిజాం ప్రభుత్వం నాయకులందరినీ అరెస్టు చేసింది. అరెస్టు అయిన నాయకులలో డాక్టరు చెన్నారెడ్డి కూడా ఉన్నాడు. ఆ తర్వాత, కొద్ది కాలానికి అరెస్టు అయిన వారిలో అగ్ర నాయకులు ఎనిమిది మంది నిజాం ప్రభుత్వం విడుదల చేసి, సంప్రదింపులకు ఆహ్వానించింది.

విడుదలయిన వినమందుగుది నాయకులలోనూ చెన్నారెడ్డిగారు చిన్నవాడు. సంప్రదింపులు విఫలం కావడంతో, నిజాం ప్రభుత్వం దమన నీతిని అవలంబించి, రాక్షస పరిపాలన చేయ ప్రారంభించింది. ఇదే సమయంలో ప్రభుత్వ ప్రోత్సాహంతో రాష్ట్రమంతటా రజాకారులు విఝృంభించారు.

దీనికి ప్రత్యామ్నాయంగా, స్టేట్ కాంగ్రేసు నాయకులందరు హైదరాబాదు రాష్ట్ర సరిహద్దు ప్రాంతాలకు వలసవెళ్ళి, అక్కడ నుండి ఉద్యమం సాగించారు. ఆ సమయంలో డాక్టరు చెన్నారెడ్డిగారు విజయవాడ వచ్చి, "హైదరాబాదు" అనే వారపత్రికను నిర్వహిస్తూ, హైదరాబాదు ప్రజలు సాగిస్తున్న స్వాతంత్ర్య పోరాటాన్ని ఉధృతపరిచారు.

ఈ సమయంలో భారత ప్రభుత్వం కలుగజేసుకుని నిజాంపై పోలీసు చర్యలను తీసుకుని, హైదరాబాదు సంస్థానాన్ని ఇండియాలో అంతర్భాగంగా విలీనం చేసింది. దానితో ఇండియా పార్లమెంటుకు హైదరాబాదు రాష్ట్రంలోని కొందరిని ప్రజా ప్రతినిధులుగా భారత ప్రభుత్వం తీసుకొనడం జరిగింది.

ఆనాటి ప్రార్లమెంటు సభ్యులలో డాక్టరు చెన్నారెడ్డిగారు కూడా ఒకరు. పార్లమెంటులో హైదరాబాదు లోని విషమ సంఘటనలను, పరిస్థితులను గురించి శ్రీ చెన్నారెడ్డిగారు చేసిన ప్రసంగములు నెహ్రూ, రాజాజీల వంటి వారిని ఆకర్షించాయి. దీని పర్యవసానంగా శ్రీ రెడ్డిగారు కాంగ్రేసు పార్టీ విగా ఎన్నుకోబడ్డారు.

## మరణం

డిసెంబర్ 2, 1996లో చెన్నారెడ్డి మరణించాడు. ప్రస్తుతం చెన్నారెడ్డి సమాధి హైదరాబాదులోని ఇందిరా పార్కు ఆవరణలో ఉంది. తెలంగాణ కోసం తెలంగాణ ప్రజా సమితి పార్టీ పెట్టి అన్ని సీట్లు గెలిచి, ఆ పార్టీని కాంగ్రెసులో విలీనం చేశాడు. ❊



# వెన్న ముద్ద బాల కృష్ణుని దేవాలయము

కొండవీటి గ్రామానికి దక్షిణంగా 2 కి.మీ. దూరంలో శిఖివసఖాన్ పేట (ఛెంఘిసఖాన్ పేట) అనే గ్రామం వుంది. ఇక్కడ వెన్నముద్దబాలకృష్ణుని గుడి వుంది. ఇక్కడ వున్న విగ్రహం పూర్వకాలంలో కొండవీటి రాజులచే ప్రతిష్ఠించబడింది.

కాలక్రమంలో గుడి శిథిలం కాగా విగ్రహాల్ని పూడ్చివేశారు. బహుశ ముస్లిం దాడుల సందర్భంగా ఈ విగ్రహాన్ని భూమిలో పాతి పెట్టి వుండవచ్చు. క్రీ.శ. 1800 ప్రాంతంలో కోట (గోపీనాథపురం) గ్రామంలో ఒక ముస్లిం ఇంట పునాదులు తీస్తుండగా ఈ విగ్రహం దొరికింది.

దీనిని గమనించిన అప్పటి చిలకలూరిపేట జమీందారు మానూరి వెంకటకృష్ణమ్మగారు చిలకలూరిపేటలో ఆలయాన్ని నిర్మించటానికి విగ్రహాన్ని బండిపై నెత్తించి తీసుకొని పోవుచుండగా ఛెంఘిస్ ఖాన్ పేట వచ్చేటప్పటికి బండియిరుసు విరిగిపోయినందున వారారాత్రి అక్కడే వుండిపోయారు.

ఆ రాత్రి జమీందారుకు స్వప్నములో స్వామి వచ్చి నేనిచ్చట నుండి కదలనని పలికాడట! అంతట జమీందారు అక్కడే గుడి కట్టించి ఆ విగ్రహాన్ని ప్రతిష్ఠించి అనేక ఎ భూదానాలు సమర్పించాడట.

ప్రస్తుతం ఈ గుడికి ధూపదీప నైవేద్యాలతో అంగరంగ వైభవంగా నిత్యం పూజలు జరుగుచున్నాయి. భక్తులు కూడా చాలా దూర ప్రాంతాల నుండి వచ్చి స్వామివారిని దర్శించు కుంటున్నారు. కొండవీడు కోట అభివృద్ధికమిటీ కోట అభివృద్ధికిగాను 2004 నుంచి కార్యక్రమాలను చేపట్టింది.

అది 2009-10 నాటికి ప్రభుత్వంలో కొంత కదలిక వచ్చి నిధులు కూడా మంజూరు చేయటం జరిగింది. ఈ సందర్భంలో అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంస్థ వారు ఈ ప్రాంతంలో దేవాలయాల కోసం అన్వేషిస్తూ వుండగా చెంఘిస్కాన్ పేట లో నెలకొని యున్న వెన్న ముద్ద బాలకృష్ణ విగ్రహం వారికి తారసపడ్డది. వారు విగ్రహాన్ని చూసినదే తడవు, సంభ్రమాశ్చర్యాలకు లోనై ప్రభుత్వ అనుమతితో ఇక్కడే వెన్నముద్ద బాలకృష్ణునికి కోట్ల రూపాయలు వెచ్చించి స్వర్ణమందిరం నిర్మించాలని నిర్ణయించారు.

ఇక్కడ వున్న స్వామివారి విగ్రహం కడు సుందరంగా, ముగ్ధ మనోహరంగా, నల్లరాతితో, స్వామి సంవత్సరం బాలుడైనప్పటికీ పూర్తి ఆభరణాలతో అంబాడుతూ ఒక చేత వెన్నముద్ద, రెండవ చేయి వెన్నచట్టి పై వుంచిన భంగిమలో వుంది. దీనిని దేశంలోనే అతి పెద్ద విగ్రహంగా మనం చూడవచ్చు.

ఇప్పటికే ప్రభుత్వం ఇస్కాన్ వారికి కొంత భూమిని అప్పజెప్పటం జరిగింది. ఆ భూమిలో వారు మందిర నిర్మాణం ప్రారంభించారు. పూర్తిస్థాయిలో గుడి నిర్మాణం పూర్తి అయితే కొండవీటి కీర్తికిరీటానికి ఇది ఒక కలికితురాయిగా రూపొందుతుంది. తప్పకుండా కొండవీడు కోటను దర్శించినవారు గుడిని, గుడిని దర్శించిన వారు కొండవీడును దర్శించే అవకాశం వుంది. కాబట్టి ఈ రెండూ పరస్పర పోషకాలుగా పనిచేస్తాయి.

పుట్టకోటలో కొండకు వుత్తర భాగాన క్రింద స్థలంలో శ్రీనాథ ప్రేరేపితమగు గృహరాజు మేడ" అనే రాజమందిరం ఉండేదట. నేడు ఈ ప్రదేశంలో కొన్ని

**(తరువాత భాగం 34వ, పేజీలో...)**

# మకర సంక్రమణ పుణ్యకాలం " సంక్రాంతి "

సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించే కాలమే మకర సంక్రమణము. మకర సంక్రమణము నుండి ఉత్తరాయణ పుణ్యకాలము ప్రారంభము అవుతుంది. ఆ తరువాత కుంభ, మీన, మేష,వృషభ, మిథున రాశులలో కొనసాగినంత కాలము ఉత్తరాయణము.

శారీరక పరిశ్రమకు, పూజలకు, సాధనలకు, కృషికి అనువైన, ఆవశ్యకత ఉన్న కాలము ఉత్తరాయనము. కర్కాటక రాశిలోకి సూర్యుడు ప్రవేశించిన దగ్గరినుండి మొదలై, ఆ తరువాతసింహ, కన్య, తుల, వృశ్చికం, ధనూ రాశులలో కొనసాగినంత కాలము దక్షిణాయణము.

మానసికమైన అర్చనకు,ధ్యానానికీ, యోగానికీ, దీక్షలకు,బ్రహ్మచర్యానికి, నియమ నిష్టలకు అనువైన, ఆవశ్యకత ఉన్న కాలము దక్షిణాయణము. పన్నెండు నెలల సంవత్సర కాలములో ఆరు నెలల దక్షిణాయణము దేవతలకు ఒక రాత్రి, ఆరు నెలల ఉత్తరాయణము దేవతలకు ఒక పగలు కనుక దేవతలు మేలుకునే కాలము ఉత్తరాయణ పుణ్య కాలము. కనుకనే ఉత్తరా యనము వరకూ ఎదురు చూసి ఉత్తరాయణము ప్రవేశించిన తర్వాత తనువును చాలించాడు మహాను భావుడైన భీష్ముడు.

"సంక్రాంతి" లేదా "సంక్రమణం" అంటే చేరుట అని అర్ధం. జయసింహ కల్పద్రుమం అనే గ్రంథంలో "సంక్రాంతి"ని ఇలా విర్వచించారు – తత్ర మేషాదిషు ద్వాదశ రాశి క్రమణేషు సంచరతః సూర్యస్య పూర్వస్మాద్రాశే ఉత్తరః రాశౌ సంక్రమణ ప్రవేశః సంక్రాంతిః

మేషం మొదలైన 12 రాశులలో సంచరించే సూర్యుడు ముందున్న రాశి నుండి తరువాతి రాశిలోనికి ప్రవేశించడమే సంక్రాంతి సూర్యుని చలనంలో (రధయాత్రలో) ఘట్టాలు నాలుగు. అవి మేష, తుల, కటక, మకర సంక్రమణాలు. వీటిలో మకర సంక్రమణాన్ని "సంక్రాంతి పండుగ"గా వ్యవహరిస్తారు. మార్గశిరం పూర్తి కాగానే ఉత్తరాయణం మొదల వుతుంది.

ఉత్తరాయణ పుణ్యకాలమైన సంక్రాంతి రోజున చేయు ఏ దానమైన శ్రేష్టమైనదని చెప్పబడింది. ధాన్యం, ఫలాలు, విసనకర్ర, వస్త్రం, కాయగూరలు దుంపలు, నువ్వులు, చెరకు మొదలయినవి దానం చేస్తారు. ఇవి కాక ఈ కాలమందు చేయు గోదానం వలన స్వర్గ వాసం కలుగునని విశ్వసిస్తారు.

## భోగి

ఇది సాధారణంగా జనవరి 14న జరుపుతారు. ఈ రోజున ఉదయం తెల్లవారక ముందే, అంటే 3:30, 4:00 మధ్యలో అందరూ లేచి భోగి మంటలు వెలిగిస్తారు. దీనిని సంవత్సరంలో కాలంలో ఉండే చలి పారద్రోలటానికే కాక ఇంకో సందర్భంగా కూడా జరుపుకుంటారు. ఇంట్లో ఉండే పాత చీపుర్లూ, తట్టలూ, విరిగిపోయిన బల్లలూ వగైరాలను వదిలేసి, కొత్తవాటితో నిత్య నూతన జీవితం ఆరంబించటానికి గుర్తుగా కూడా ఈ రోజున భోగి మంటలు వెలిగిస్తారు.

సాయంత్రం పూట చాలా ఇళ్ళలో స్త్రీలు, చిన్న పిల్లలు బొమ్మల కొలువును ఏర్పాటు చేస్తారు.దీనిలో పిల్లలు తమ దగ్గర ఉన్న వివిధ రకాల ఆటవస్తువులను



ప్రదర్శనగా ఉంచి ఆనందిస్తారు.

ఇంకొంత మంది భోగి పళ్ళ పేరంటం ఏర్పాటు చేస్తారు. ఇక్కడ పేరంటాళ్ళు, బంధువులు సమావేశమై, రేగిపళ్ళు, శనగలు,పూలు, చెరుకుగడలు, కొన్ని నాణాలను కొత్త బట్టలు వేసుకున్న పిల్లలపై ఆశీర్వాద సూచకంగా కుమ్మరించి దిష్టి తొలగిస్తారు. ఈ పేరంటానికి వచ్చినవారికి తాంబూలాలతో పాటు పట్టుబట్టలు, పసుపు, కుంకుమలు పెట్టడం ఆనవాయితీ.

సంక్రాంతి

సంక్రాంతి రోజున గ్రామోత్సవానికి విచ్చేసిన స్వామివారు రెండవ రోజయిన సంక్రాంతి రోజున పాలు పొంగించి, దానితో మిఠాయిలు తయారు చేస్తారు. దాదాపుగా అందరి ఇళ్ళలో అరిసెలు, బొబ్బట్లు, జంతికలు,చక్కినాలు, పాలతాలుకలు, సేమియాపాయసం, పరమాన్నం, పులిహోర, గారెలు మొదలయిన వంటకాలు చేసి, కొత్తబట్టలు ధరించి ఈ పండుగను ఆస్వాదిస్తారు.

ఈ రోజున పితృదేవతలకు తర్పణాలు వదులుతారు.ప్రతీ సంక్రమణానికీ పితృతర్పణాలు ఇవ్వాలి. కాని మిగిలిన పదకొండు సంక్రమణాలకు ఇవ్వక పోయినా, ఈ మకర సంక్రమణానికి మాత్రం తప్పకుండా పితృ తర్పణాలు ఇస్తారు. సంక్రాంతి రోజులలో మనము చూసే ఇంకో సుందర దృశ్యం. గంగిరెద్దులను ఆడించే గంగిరెద్దులవారు. చక్కగా అలంకరించిన గంగిరెద్దులను ఇంటింటికీ తిప్పుతూ, డోలు, సన్నాయి రాగాలకు అనుగుణంగా వాటిచేత చేయించే నృత్యాలు చూడటానికి చాలా రమణీయంగా ఉంటాయి.

ఆ గంగిరెద్దులు మనము ఇచ్చే కానుకలను స్వీకరిస్తున్నట్లుగా తలలు ఊపుతూ ధన్యవాదాలు తెలుపుతున్నట్లు మోకాళ్ళ మీద వంగటం వంటి విద్యలు వాటికి నేర్పిస్తారు.అయ్యగారికి దండం పెట్టు, అమ్మ గారికి దండం పెట్టు అంటూ గంగిరెద్దుల వాళ్ళు సందడి చేస్తారు.

కొత్త ధాన్యము వచ్చిన సంతోషంతో మనము వారికి ధాన్యమ్ ఇస్తాము. హరిలో రంగ హరీ అంటూ నడినెత్తిపై నుంచి నాసిక దాకా తిరుమణి పట్టెలతో, కంచు గజ్జెలు ఘల్లుఘల్లుమనగా చిందులు త్రొక్కుతూ, చేతుల్లో చిరుతలు కొడుతూ కోడిగుడ్డు లాంటి బోడి తలపై రాగి అక్షయపాత్ర కదలకుండా హరిదాసు ప్రత్యక్షమవుతాడు.

కనుమ

మూడవ రోజయిన కనుమ వ్యవసాయంలో తమకు ఎంతో చేదోడువాదోడు ఉన్నందుకు పశువులకు శుభాకాంక్షలు తెలుపటానికి జరుపుతారు. కొన్ని ప్రాంతాలలో కోడి పందాలు కూడా నిర్వహిస్తారు. అయితే ఆ పందాలను జీవహింసగా భావించి రాష్ట్ర ప్రభుత్వం నిషేధించింది. అంతే కాదు, వనభోజనాలను కూడా ఈరోజే నిర్వహిస్తుంటారు.

కనుమ నాడు మినుము తినాలనేది సామెత. దీనికి అనుగుణంగా, ఆ రోజున గారెలు, ఆవడలు చేసుకోవడం ఆనవాయితీ. కనుమ మరునాటిని ముక్కనుమ అని అంటారు. దీనికి బొమ్మల పండుగ అని పేరు. దక్షిణ భారతదేశం లోని ప్రజలు ఈ పండుగ మూడు రోజులను శ్రద్ధాసక్తులతో జరుపుకుంటారు.

సంకేతం. హరినామ కీర్తన చేస్తూ రావడం తను ఏ భోగాలకూ లొంగను కేవలం హరినామ సంకీర్తనకే వచ్చే వాడిననీ తనకు తమపర భేదాలు లేవనీ అందుకే ప్రతి ఇంటికీ తిరుగుతూ వస్తాడనే సంకేతం.

గంగిరెద్దు

ముందు వెనుకల చెరో ప్రమదునితో టశివ గణంఊ ఎత్తైన మూపురం శివలింగాకృతిని గుర్తుచేస్తూ శివునితో సహా తను సంక్రాంతి సంభరాలకు హాజరయ్యానని చెప్పే సంకేతం గంగిరెద్దు. ఆవు లేదా ఎద్దు ఇంటి ముందు ముగ్గులో నిలిచిందంటే ఆనేల ధర్మభద్దమైనదని అర్థం. “జుగోప గోరూప ధరామివోర్వీం” దీని అర్థం ఆ నేల ఆవుకి సంకేతం ఆనేలనుండి వచ్చిన పంటకు సంకేతం ముంగిట నిలిచిన వృషభం. మీరు చేసే దానమంతా ధర్మభద్దమేనంటూ దానిని మేము ఆమోదిస్తున్నామని ఇంటింటికీ పైళ్ల శేఖర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్రానికి చెందిన రాజకీయ నాయకుడు. ప్రస్తుతం

తెలంగాణ రాష్ట్ర సమితి నుండి భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గం శాసనసభ్యుడిగా ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. అసెంబ్లీ ఎన్నికలల్లో భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నియ్యాడు. పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు.

పైళ్ల శేఖర్ రెడ్డి **1968**, జనవరి 1న రాంరెడ్డి - అనంతమ్మ దంపతులకు తెలంగాణ రాష్ట్రం, యాదాద్రి - భువనగిరి జిల్లా, ఆత్మకూరు మండలంలోని కదిరేణి గూడెంలో జన్మించాడు. వ్యవసాయ కుటుంబానికి చెందిన శేఖర్ రెడ్డి ఉస్మానియా విశ్వవిద్యాలయం పరిధిలోని ఖమ్మంలో ఉన్న ఎస్.ఈ.ఎస్. మూర్తి పాలిటెక్నిక్ కళాశాలలో సివిల్ ఇంజనీరింగ్ లో డిప్లొమా పూర్తిచేశాడు.

శేఖర్ రెడ్డికి వనితతో వివాహం జరిగింది. వారికి ఇద్దరు కుమారులు ఉన్నారు. రాజకీయాలలోకి ప్రవేశించకముందు హైదరాబాద్, బెంగుళూర్‌లలో
ఒక స్థిరాస్తి రంగం (రియల్ ఎస్టేట్) లో ఉన్నాడు. సివిల్ ఇంజనీర్‌గా పనిచేశాడు.

**2014** అసెంబ్లీ ఎన్నికలలో తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ తరపున భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గం నుండి పోటీచేసి యువ తెలంగాణ పార్టీ అభ్యర్థి జిట్టా బాలకృష్ణారెడ్డిపై ఎన్నియ్యాడు.

పైళ్ల శేఖర్ రెడ్డి **54,686** ఓట్లు రాగా, జిట్టా బాలకృష్ణారెడ్డి **15,416** ఓట్లు వచ్చాయి. **2018**లో జరిగిన తెలంగాణ ముందస్తు ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ టికెట్ పై పోటీ చేసి గెలుపొందాడు.



# మంత్రి జగదీశ్ రెడ్డికి కరోనా

తెలంగాణలో కరోనా వైరస్ వ్యాప్తి తీవ్రంగా ఉంది. ఆదివారం కాస్త తగ్గుముఖం పట్టినట్లుగా కనిపించిన కేసులు సోమవారం మళ్లీ పెరిగాయి. ప్రస్తుతం తెలంగాణలో యాక్టివ్ కేసుల సంఖ్య **15** వేలకు పైనే ఉంది.

సాధారణ ప్రజలతోపాటు సినీ ప్రముఖులు, రాజకీయ నేతలు కూడా కరోనా బారిన పడుతున్నారు. ఇప్పటికే మంచు లక్ష్మి, మహేశ్ బాబు, బండ్ల గణేశ్, థమన్, పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తదితరులు వైరస్ బారినపడ్డారు.

గతవారం రాష్ట్రంలో పర్యటించిన బీజేపీ జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డాకు కూడా కరోనా పాజిటివ్ వచ్చింది.

తెలంగాణ విద్యుత్ శాఖమంత్రి జగదీశ్‌రెడ్డికి కరోనా సోకింది. జలుబు, నలత లక్షణాలతో ఇబ్బంది పడుతున్న ఆయన సోమవారం రాత్రి హైదరాబాద్‌లో కరోనా పరీక్ష చేయించుకున్నారు.

యాంటిజెన్ టెస్టులో నెగెటివ్ రాగా మంగళవారం ఉదయం వచ్చిన ఆర్‌టీపీసీఆర్ టెస్టు రిపోర్టులో కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది.

దీంతో హైదరాబాద్‌లోని తన నివాసంలో హోమ్ ఐసోలేషన్‌లో ఉంటూ చికిత్స పొందుతున్నారు. ఇటీవల తనను కలిసిన వారంతా కరోనా పరీక్షలు చేయించుకోవాలని మంత్రి సూచించారు.

మంత్రి ఆరోగ్యం విషయంలో ఆందోళన పడాల్సిందేమీ లేదని, స్వల్ప లక్షణాలు మాత్రమే ఉన్నట్లు మంత్రి సన్నిహితులు వెల్లడించారు.

**(30వ, పేజీలోని భాగం తరువాత)**

దిబ్బలు మినహా వేరే విశేషాలు కనిపించవు.

ఇక్కడ 1898 సంవత్సరంలో పుట్టకోట గ్రామ కాపురస్థుడు కుదుముల బొల్లయ్య పొలములో వీరభద్ర, కాళీ విగ్రహాలు దొరకగా ఆరు మాసాలు వుత్సవాలు నిర్వహించి తరువాత ఒక ఆలయం నిర్మించి, ఆలయానికి కొంత భూమిని దానంగా సమర్పించారు.

దీని సమీపంలో రెడ్డిరాజులు నిర్మించిన రంగనాయక ఆలయం వుండేదట. ఇందులో నాగేంద్ర ప్రతిమ ఇప్పటికీ కనిపిస్తున్నది. ఈ ప్రతిమ సప్త శిరస్సులతో అతి పెద్ద ఏకశిలా విగ్రహం.

ఇచ్చట మాణిక్యారావు వారి కోనేరు వుంది. ఆయన దానిని కర్ణాటక ప్రభువుల కాలమున ఖిలేదారుగా వుండి కట్టించాడని చెబుతారు. దీనికి తూర్పున మాణిక్యారావు వారి గుండములున్నాయి. ఇది యుద్ధంలో రావువారు వధింపబడగా వారి స్త్రీలు సహగమనము చేసిన గుండములట! ఈ గుండములకు దక్షిణంగా రెడ్డిరాజుల గృహములుండేవని చెబుతారు.

గృహరాజు మేడదిబ్బల యొద్ద జడ్డిగలబావి అని ఒకటి వుంది. గృహరాజు మేడయందు ప్రతిష్ఠించబడిన శ్రీ ఆదిలక్ష్మి కామేశ్వరి అమ్మవారి జలక్రీడా విహారార్థమై నిర్మించబడింది. దీనికి దక్షిణాన కొండపాదాన్ని ఆనుకొని చెరువు ఉంది. దీని లోతట్టు కొండల మధ్య స్థలమున "పెద దాసరయ్య" "చినదాస రయ్య" అనువారు రెండు తోటలు వేయిం చారు. ఈ దాసరయ్యలచరిత్ర ఏమిటో తెలియడం లేదు. చెరువు కట్టమీద వేణుగోపాల స్వామి గుడి కలదని కొండ వీటి సామ్రాజ్యం గ్రంథం తెలుపుతుంది.

కొండవీడు రెడ్డి రాజులకు 100 సంవత్సరాలు రాజధానిగా వెలుగొందింది. రెడ్డిరాజుల తరువాత అనేక రాజ వంశాలు ఈ ప్రాంతాన్ని పాలించాయి. వారి కాలంలో పలు దేవాలయాలు నిర్మించబడ్డాయి. ఇక్కడ బయల్పడే విగ్రహాలు మరియు దేవాలయ స్తంభాలు దీనికి తార్కాణం.

కొత్తపాలెం (పుట్టకోట) రైతు వెల్లెల సుబ్బయ్య పొలంలో పూర్తి ఆభరణాలతో అలంకరించబడి చెక్కిన భూదేవి విగ్రహం బయటపడింది. ఈ ప్రాంతంలో బయల్పడిన అందమైన విగ్రహాలలో ఇది ఒకటి.

అదే విధంగా యిదే గ్రామానికి చెందిన పల్నాటి రాములు అనే రైతు చేలో బయల్పడిన రెండు నాగులు పెనవేసుకున్న విగ్రహం. పల్నాటి చిన్నపోలయ్య అనే రైతు పొలంలో నాగుపాము విగ్రహం ఇటీవలే బయల్పడింది. ఇలా ఎన్నో విగ్రహాలు ఈ ప్రాంతంలో బయటపడ్డాయి. ఇంకా ఎన్నో విగ్రహాలు భూమిలో వుండివుంటాయి. ❉







(10వ, పేజీ తరువాత...)

కాకూడదా? రెడ్డి సామాజిక వర్గం చుట్టూ ఇన్ని వివాదాలు నెలకొన్న ఈ నేపథ్యంలో అస్సలు ఈ రెడ్లు ఎవ్వరు? రెడ్డి పదానికి అంత శక్తి ఎందుకున్నది? నిజంగానే రెడ్డి పదం శక్తి వంతమైనదా?

ఇదే నిజమైతే రెడ్లల్లో పేదలు నిరుపేదలు ఎందుకు ఉన్నారు? అస్సలు రెడ్డి పదాన్ని ఒక హోదాగానో ఒక దర్పంగానో భావిస్తూ ఆ క్రమంలో ఆ పదాన్ని ఎందుకు అహంకారానికి సూచికగా భావిస్తున్నారు !? అస్సలు రెడ్డి ఒక కులమేనా?

రెడ్డి మూలం రాష్ట్రకూటులతో ముడిపడి ఉంది. సురవరం ప్రతాపరెడ్డిగారు ఈ విషయాన్ని స్పష్టంగా తెలియజేసారు. అయినప్పటికీ రెడ్ల పుట్టు పూర్వోత్తరాలు గురించి చరిత్రకారులు పరిశోధకుల్లో ఇప్పటికీ భిన్నాభిప్రాయాలు ఉన్నప్పటికీ ఒక సమయంలో వారు యోధుల కులం – సాగు కులం అనేది నిర్వివాదాంశం !

ఏడవ శతాబ్దంలో రాష్ట్ర కూటులు దక్షిణ భారతానికి వచ్చారు అని చరిత్ర చెప్తున్నది. ఈ క్రమంలో యోధులైన రాష్ట్ర కూటులే గ్రామాధికారులుగా చెలామణి అవుతూ జనవ్యవహారంలో రట్టగుడులుగా పిలవబడ్డారు అనేది పరిశోధకుల నిర్ధారణ.

క్రీ. శ. 1065 వ ప్రాంతములో రట్టగుడులు రడ్డిగా మారి, ఆతర్వాతే క్రమంగా రెడ్డిగా మారిపోయారు అని మెదక్ జిల్లా ములుగు గ్రామము వద్ద లబించిన కల్యాణి చాళుక్యులకు సంబందించిన శాసనం తెలియజేయుచున్నది. ఈ ములుగు శాసనము ప్రకారము కదిరడ్డి మినిరడ్డి అనే పేర్లు తెలుస్తున్నాయి. వీరిని గ్రామపెద్దలుగా చరిత్ర కారులు అంచనా వేస్తున్నారు.

8 – 10 శతాబ్దాలలో రాష్ట్రకూటులు మధ్య ఉత్తర భారతదేశంలో తమ రాజకీయ విస్తరణని విస్తృతంగా గావించారు. ఈ నేపథ్యంలో తమ ఆధ్వర్యంలో బంధువులు స్నేహితులు శ్రేయోభిలాషులకు రాజ్యల బాధ్యతలని అప్పగించారు. ఇదే క్రమంలో తమ వ్యూహ ప్రతి వ్యూహాలతో బాదామి చాళుక్యుల రాజ్యాలను వీరు జయించి దక్షిణభారతంలో రాజ్య విస్తరణ చేసిన రాష్ట్ర కూటులు తెలుగునేలమీద తమ శౌర్య పతాకను రెపరెపలాడించారు.

మొదట్లో గ్రామాధికారులుగా పనిచేసిన రాష్ట్రకూటుల సంతతి ఆ తర్వాత కాకతీయుల కాలంలో సైనికాధికారులుగా సామంత రాజులుగా పని చేసారు. ఇనగాల బమ్మిరెడ్డి, రేచెర్ల నామిరెడ్డి,బేతిరెడ్డి రుద్రిరెడ్డిలు సైనికాధికారులుగా పని చేసినట్లు శాసన ఆధారాలు ఉన్నాయి.

ఈ రడ్డిలు లేదా రెడ్డిలు ఉత్తరభారతదేశం మహారాష్ట్ర నుంచి వచ్చినవారు. మహారాష్ట్ర మహారట్ట నుండి వచ్చింది. అట్లాగే రాష్ట్రకూటుల్లో రాష్ట్ర పదం పలకడంలో రట్ట అయ్యింది. ఈ రట్ట పదం లట్ట కూడా అవుతుంది.

"లట్టలూరు పురవరాధీశ్వర" అని ప్రస్తుతించడంలో లట్టలూరు అనేది మహారాష్ట్రలోని లాతూరు ప్రాంతం. ఆ ప్రాంతం నుంచి వచ్చిన వారే రట్టలు. ఈ రట్టలు కాలక్రమంలో రడ్డిలుగా మారి రెడ్డిలు అయ్యారు.

లాతూరు రట్టలు తిరె భాష మాట్లాడుతారు కాబట్టి తిరెవారు అని కూడా అంటారు. వారి తిరె భాషలో మరాఠీ భాష ఎక్కువగా మిళితమై ఉంటుంది.

రట్టలు ఉత్తర భారతం నుండి దక్షిణ భారతదేశానికి వచ్చి మొదట ఉత్తర తెలంగాణలో ఉనికి చాటుకున్నారు వారి ఉనికిని సూచిస్తూ ఊర్లు కూడా ఏర్పడ్డాయి. కరీంనగర్ దగ్గర తిరెపల్లి (5 కి.మీ.) తిరెవెల్లి (25 కి.మీ.) ఈ విధంగా ఏర్పడిన గ్రామాలే.

ఈ విధంగా తెలంగాణాలో ఆధిపత్యం చెలాయిస్తూ రెడ్డి కులజులు ప్రవేశించారని అర్థమవుతుంది. ఇది మొదలు తెలంగాణా శాసనాల్లో లో రెడ్డి కులస్థులు చాలా మంది కన్పిస్తారు.

కాకతీయ పాలకుడు మొదటి ప్రతాపరుద్రుడి కాలంలో భూస్వామ్య వాదులలో కొందరు రెడ్డిలు ఉన్నారు. ఈ సమయంలో రెడ్డీలు తమ ఆధిపత్యం కోసం భూస్వామ్య వ్యవస్థను రూపొందించారు. వారిలో ప్రముఖంగా మునగాల రెడ్లను ముందు వరసలో చెప్పుకోవచ్చు.

మునగాలకు పశ్చిమాన రెండు మైళ్ళ దూరంలో ఉన్న తడవాయిలో మునగాల జమీందారి వ్యవస్థకు సంబంధించి రెండు శాసనాలు కనుగొనబడ్డాయి–

ఒకటి – క్రీ.శ 1300 నాటిది.

రెండవది – క్రీ.శ 1306 నాటిది.

మునగాల రెడ్డి ముఖ్యులు కాకతీయ రాజవంశానికి భూస్వామ్యవాదులు అని తెలుస్తుంది. ఈ శాసనాలు మునగాల అన్నయ్యరెడ్డిని కాకతీయ పాలకుడు ప్రతాప రుద్ర అధిపతిగా ప్రకటించాయి. ఈ నేపథ్యంలో రెడ్ల మూలాలు రాష్ట్రకూటులతో ముడిపడి ఉన్నాయనే వాదనకు బలం చేకూరుతున్నది. పాలనాధికారులు చేపట్టిన రట్టలు రెడ్లుగా అవతరించారని అర్థం అవుతున్నది. పాలనాధికారాలతో ఈ సమూహం ఒక బలమైన శక్తిగా ఎదిగి పోయిందని కూడా అర్థం అయ్యింది.

జన్మతాః సిద్ధించిన శక్తి యుక్తులు, శౌర్య ప్రతాపాలు కారణంగా ఆధిపత్య ధోరణి అనివార్యంగా అలవర్చుకున్నారు. ఈ క్రమంలో భూస్వామ్య వ్యవస్థను సృష్టించారు. సామజిక అధిపతులుగా పైచేయి ప్రదర్శించారు.

రైతులుగా సాగుదారుల సమాజాన్ని సుస్థిరం చేశారు. దానం దయ బుద్దులతో రక్షకులుగా అండదండల్ని కొనసాగించారు. అన్నదాతలుగా పేరు గడించారు. ఈ గుణగణాలతో సమూహ ప్రజల యజమానులుగా ఏక ఛత్రాధిపత్యం గావించారు ! ఈ క్రమంలో –

కాకతీయులు స్వతంత్ర పాలకులుగా మారిన తరువాత, వారి పాలనలో ఉన్న వివిధ అధికారులకు ముఖ్యలకు రెడ్డి అనే బిరుదును ఉపయోగించినట్లు తెలుస్తున్నది.

కాకతీయ యువరాజు ప్రోలరాజు (1052 – 1076 ) ను కూడా ఒక శాసనం లో "ప్రోలారెడ్డి" అని పిలుస్తారు. అట్లాగే పనితనంతో ఏమాత్రం తేడా వచ్చినా రెడ్డి బిరుదును వెనక్కి తీసుకున్న సందర్భాలు కూడా ఉన్నయని కూడా అంటారు.

మహదేవపూర్‌లో ప్రతాపగిరికోట ఉన్నది ఈ కోటను ముచ్చ నాయకుడు కట్టించాడు. ఈ ముచ్చనాయకుడి పేరు రామగుండం మండలం అడవిసోమనపల్లి శాసనంలో ముచ్చరెడ్డిగా రాయబడింది.

రామేశ్వరీ పేరుతో ఉన్న దేవతకు పన్నప (భూదానం) చేసిన వివరాలని తెలియజెప్పే శాసనం ఇది. కాకతీయ రాజు మొదటి ప్రతాపరుద్రుడుగా పిలవబడే రుద్రదేవుడు ( క్రీ. శ. 1158–1195)

చేతిలో క్రీ.శ. 1159లో జగ్గదేవుడు ఓడిపోతాడు. ఓటమి తర్వాత జగ్గదేవుడు తనను తాను కాపాడుకునే ప్రయత్నంలో భాగంగా తనను శత్రురాజులు ఎవ్వరూ గుర్తు పట్టకుండా అజ్ఞాతం వహిస్తూ తన పేరును జగ్గారెడ్డిగా మార్చుకుని ఉంటాడు అని పరిశోధకులు భావిస్తున్నారు.

రెడ్డి పదం పాలనకు పర్యాయపదం గా అర్థమౌతున్న సందర్భంలో జగ్గదేవుడు కూడా తన పేరుని పాలనను సూచించే క్రమంలోకి మార్చుకుని ఉంటాడు అనేది పరిశోధకుల వాదన. ఇతడే నాయకురాలు నాగమ్మ తండ్రి అయ్యిఉంటాడు అనేది కూడా ఒక వాదన.

కాకతీయులు రెడ్డి పదాన్ని బిరుదుగా స్వీకరించి సమర్థులకు అభినందన పూర్వకంగా అందించారు. అసఫ్ జాహీల కాలానికి వచ్చేసరికి రెడ్డి జాతి వాచకంగా స్థిరపడి ఉన్నది. వీరి కాలంలో రెడ్లు సంస్థానాధీశులు, జమీందారులు, దొరల పేరుతో పాలనా పగ్గాలను స్వీకరించడం జరిగింది.

# నల్గొండ జిల్లా త్రాగునీటి ప్రదాత – పైళ్ళ శేఖర్ రెడ్డి

పైళ్ల శేఖర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్రానికి చెందిన రాజకీయ నాయకుడు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర సమితి నుండి భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గం శాసనసభ్యుడిగా ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. అసెంబ్లీ ఎన్నికలల్లో భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నియ్యాడు. పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు.

పైళ్ల శేఖర్ రెడ్డి 1968, జనవరి 1న రాంరెడ్డి – అనంతమ్మ దంపతులకు తెలంగాణ రాష్ట్రం, యాదాద్రి – భువనగిరి జిల్లా, ఆత్మకూరు మండలంలోని కదిరేణి గూడెంలో జన్మించాడు.

వ్యవసాయ కుటుంబానికి చెందిన శేఖర్ రెడ్డి ఉస్మానియా విశ్వవిద్యాలయం పరిధిలోని ఖమ్మంలో ఉన్న ఎస్.ఈ.ఎస్. మూర్తి పాలిటెక్నిక్ కళాశాలలో సివిల్ ఇంజనీరింగ్ లో డిప్లొమా పూర్తిచేశాడు.

శేఖర్ రెడ్డికి వనితతో వివాహం జరిగింది. వారికి ఇద్దరు కుమారులు ఉన్నారు. రాజకీయాలలోకి ప్రవేశించక ముందు హైదరాబాద్, బెంగుళూర్ లలో ఒక స్థిరాస్తి రంగం (రియల్ ఎస్టేట్) లో ఉన్నాడు. సివిల్ ఇంజనీర్‌గా పనిచేశాడు. 2014 అసెంబ్లీ ఎన్నికలలో తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ తరపున భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గం నుండి పోటీచేసి యువ తెలంగాణ పార్టీ అభ్యర్థి జిట్టా బాలకృష్ణారెడ్డిపై ఎన్నియ్యాడు.

పైళ్ల శేఖర్ రెడ్డి 54,686 ఓట్లు రాగా, జిట్టా బాలకృష్ణారెడ్డి 15,416 ఓట్లు వచ్చాయి. 2018లో జరిగిన తెలంగాణ ముందస్తు ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ టికెట్ పై పోటీ చేసి గెలుపొందాడు.

ఫ్లోరైడ్ కాలుష్యంతో బాధపడుతున్న నల్గొండ జిల్లా వాసులకు శుభ్రమైన త్రాగు నీటిని అందించాడు

# " జాతీయ గణిత దినోత్సవం – రామానుజన్ "

భారతీయ గణిత చరిత్రకు మెరుగులద్దిన రామానుజన్‌కు అరుదైన గుర్తింపు.. జాతీయ గణిత దినోత్సవం సున్నాను కనిపెట్టిన భారతీయులు ప్రపంచ గణిత శాస్త్రానికి అద్భుతమైన కానుక అందించారు.

సున్నా ఆవిష్కరణతో గణిత శాస్త్రం గొప్ప ప్రాధాన్యత సంతరించుకుందనే చెప్పాలి. అయితే దశాంశ పద్ధతిని గుర్తించింది భారతీయులే కావడం విశేషం. భారతీయ గణిత చరిత్రకు శ్రీనివాస రామానుజ మెరుగులు దిద్దారు. ఆయన పుట్టిన రోజును పురస్కరించుకుని ప్రతియేటా డిసెంబర్ 22ను జాతీయ గణిత దినోత్సవాన్ని జరుపుకొంటున్నారు.

అపర మేధావి అయిన రామానుజన్ 1887 డిసెంబర్ 22న తమిళనాడులోని ఉత్తర ఆర్కాట్ జిల్లా ఈరోడ్‌లో ఒక నిరుపేద అయ్యంగార్ కుటుంబంలో జన్మించారు. తన పన్నెండేళ్ల వయసులోనే గణితంలో రామానుజన్ మంచి గుర్తింపు పొందారు.

1903లో కుంబకోణంలోని ప్రభుత్వ కళాశాలలో చేరారు. అయితే గణితంపై మాత్రమ ఆసక్తి చూపేవాడు. దీంతో మ్యాథ్స్ మినహా అన్ని పరీక్షలో ఉత్తీర్ణత సాధించలేకపోయారు. 1903లో మద్రస్ విశ్వవిద్యాలయం నుంచి స్కాలర్ షిప్ పొందారు.

లెక్కల వల్ల తన కొడుకు ఎందుకలా చేస్తున్నాడని రామానుజన్ తండ్రి ఆయనకు వివాహం చేశాడు. ఇక 1912లో మద్రాస్ పోర్ట్ ట్రస్టులో క్లర్క్‌గా ఉద్యోగంలో చేరారు. అప్పుడు ఆయన జీతం రూ.25 మాత్రమే. గణితంలో ఆయన ప్రతిభను చూసి ఏ డిగ్రీ లేకపోయినప్పటికీ మద్రాస్ విశ్వవిద్యాలయం నెలకు రూ.75 ఫెలోషిప్ మంజూరు చేసింది. 1913లో మద్రాస్ పోర్ట్ ట్రస్ట్ కు వచ్చిన ప్రసిద్ధ గణిత శాస్త్రవేత్త హాకర్ రామానుజన్ పరిశోధనలు చూసి ఆశ్యర్యపోయి రామానుజన్ కనుగొన్న 120 పరిశోధనా సిద్ధాంతాలను కేంబ్రిడ్జి ప్రొఫెస్ జీహెచ్ హార్డికి పంపారు.

వాటిని పరిశీలించిన హార్డి రామానుజన్‌ను కేంబ్రిడ్జి యూనివర్సిటీకి ఆహ్వానించారు. దీంతో 1914, మార్చి 17న రామానుజన్ ఇంగ్లండ్‌కు పయణమయ్యాడు. మొదటి ప్రపంచ యుద్ధం ప్రారంభానికి కొన్ని నెలల ముందే ట్రినిటీ కళాశాలలో చేరారు. 1916లో బీఎస్సీ పూర్తి చేశారు. 1917లో లండన్ మ్యాథమెటికల్ సొసైటీకి ఎంపికయ్యారు.

1918, ఫిబ్రవరి 28న ఫెలో ఆఫ్ ద రాయల్ సొసైటీకి గౌరవం దక్కింది. ఈ గుర్తింపు పొందిన రెండో భారతీయుడిగా గుర్తింపు పొందారు. అదే సంవత్సరం అక్టోబర్‌లో ఫెలో ఆఫ్ ద ట్రినిటీ కాలేజీ పురస్కారం అందుకున్నారు.

ఈ గౌరవం అందుకున్న మొదటి భారతయుడు రామానుజన్ కావడం విశేషం. 1729ని రామానుజన్ సంఖ్య అంటారు. కాగా, రామానుజన్ అనారోగ్య సమస్యలతో 1919 మార్చిలో భారత్‌కు తిరిగి వచ్చారు. తన 32 ఏళ్ల వయసులోనే 1926 ఏప్రిల్ 26న క్షయ వ్యాధితో తుదిశ్వాస విడిచారు.

గణిత శాస్త్రంలో ఆయన సేవలకు గుర్తుగా భారత ప్రభుత్వం ఆయన పుట్టిన రోజున జాతీయ గణిత దినోత్సవంగా ప్రకటించింది. అలాగే రామానుజన్ 75వ జన్మదినోత్సం సందర్భంగా 1962లో కేంద్ర సర్కార్ పోస్టల్ స్టాంపును విడుదల చేసింది.

# రెడ్లలో ఉన్న శాఖల గురించి తెలుసుకుందాం...!

రెడ్లల్లో వడ్లల్లో శాఖలను గుర్తించడం కష్టం అనేది నానుడి. కొందరు పెద్ద మనుషుల అభిప్రాయం కూడా ఇదే ! నిరభ్యంతరంగా ఇది స్వాగతించాల్సిన విషయమే ! కానీ ఇది ఎంత వరకు? ఎవ్వరి వరకు? ఎప్పటి వరకు?

కళ్ళు మూసుకుని పిల్లి పాలు తాగినట్టు " మనం రెడ్లం" అని చెప్పుకోవడం కాదు, ఐక్యత ఎంతవరకు ఉన్నది అనేది ఆత్మపరిశీలన చేసుకోవాలి. రెడ్లల్లో ఒక శాఖకు చెందిన వారు మరో శాఖ నుండి వియ్యం అందుకోవడానికే విముఖత చూపిస్తున్నారు. ఇట్లాంటి ప్రస్తుత పరిస్థితుల్లో ఐక్యత మాట హాస్యాస్పదం అవుతున్నది.

రెడ్లంతా ఒక్కటే....! శాఖ అంటే తెగ లేదా ఉపకులం అనే అర్థం వస్తుంది. కేవలం ఆచరించిన వృత్తులు, కొనసాగిన జీవన విధానం, జీవించిన ప్రాంతం, వారి సంస్కృతి సంప్రదాయాలు, కట్టుబాట్లు,తదితర కారణాలు తర్వాతి కాలంలో శాఖలుగా లేదా ఉపకులాలుగా స్థిరపడిపోయాయి అనేది వాస్తవం.

## రెడ్ల శాఖలు – వివరణ

### మోటాటి శాఖ :

'తెలుగు ప్రాంతాల్లో ఇప్పటివరకు గుర్తింపబడిన రెడ్ల శాఖల్లో మొటాటి శాఖ ఒకటి. ఒకప్పుడు ఈ తెగను 'మొటవాడ ' అని పిలిచేవాళ్ళు. కొన్నాళ్ళకు మొటవాడ పదం దీర్ఘంతో 'మోటవాడ ' మారినట్టుగా తెలుస్తున్నది. ఆతర్వాత మోటాటిగా స్థిరపడినట్టు అర్థం అవుతున్నది. రెడ్డి జాతి గురించి వివరాలు పొందు పరిచిన వివిధ పద్యాలూ, శాసనాలు, మోటాటి శాఖ గురించిన సమాచారాన్ని అందిస్తున్నాయి.

గంగాపుర మహాత్మ్యం 'రచించిన కవి రెడ్రెడ్డి మల్లారెడ్డి దేశాయ్ తాను మోటవాడ ఉపకులానికి చెందిన వ్యక్తి గా చెప్పుకున్నాడు. క్రీ.శ. 1650–1700 ప్రాంతం లొ మల్లారెడ్డి రాసిన పద్యం ఆధారంగా ఈ విషయం తెలుస్తున్నది. ఇంక ఇక్కడ "దేశాయి" పదం " దేస " అనే సంస్కృత పదం నుంచి వచ్చింది.

దేస అంటె భూమి అని అర్థం. ఈక్రమంలో పాలనా పరం గా భూములు ఎక్కువగా ఉన్న వాళ్ళను జమిందారులుగాను దేసాయి గానూ పిలిచేవాళ్లు. మల్లారెడ్డి ఈ వరసలో ఉన్న కుటుంబానికి చెందిన వ్యక్తే. వీరు తన తాత గ్రామ చౌదరిగా పనిచేసినట్లుగా కూడా ఈ కవి పద్యాల ద్వారా పేర్కొన్నాడు.

ఇక్కడ చౌదరి అంటే శిస్తు వసూలు చేసే గ్రామాధికారి అని అర్థం. పూర్వ కాలం నుండి కూడా రెడ్డి తెగలు గ్రామాల్లో పెద్దరికాన్ని కొనసాగించే ఆనవాయితీకి ఇది ఒక నిదర్శనం అని చెప్పవచ్చు. ఇట్లా చౌదరి అనేది ఒక హెూదా అని అర్థం అవుతుంది.

సుమారు మూడు వందల సంవత్సరాల క్రితం పూర్వ పాలమూరు జిల్లా, ప్రస్తుతం గద్వాల జిల్లా అలంపూర్ ను పాలించిన తిమ్మారెడ్డి ఇలియాస్ రెండవ తిమ్మ భూపాలుడు.... తాను మొటవాడ ఉపకులానికి కు సంబందించిన వ్యక్తి గా పద్యాల్లొ రాసుకున్నాడు.

**"అట్టి గంగ కు తోబుట్టువగు చతుర్ధ**
**జాతియందు నితాంత విఖ్యాతిదనరు**
**చున్న మొటవాడకులమున నొప్పు మీరే**
**చాల బిజ్జల దాద భూపాలమౌలి"** అనేది పద్యం.

ప్రముఖ కవి, సాహితి ఉద్దండుడు, సురవరం ప్రతాపరెడ్డి వారు మోటాటి తెగ గురించి పరిశోధనాత్మక వివరణ అందిస్తూ మొటవాడ ఒక ప్రాంతానికి సంబందించిన పేరు అని పేర్కొన్నాడు. ఈ మొటవాడ

అనే పేరుకు దగ్గరి సంభందాన్ని కనబరుస్తూ వరంగల్ పట్టణంలో ఉన్న మాటెవాడ అనే ప్రాంతాన్ని ఇక్కడ ఉదహరించారు. మొటవాడ రెడ్లు ఈ మటెవాడ ప్రాంతం నుంచి వివిధ ప్రాంతాలకు విస్తరించి ఉంటారని అనేక నిర్ధారణలు తర్వాత అభిప్రాయపడినారు. అయిన ప్పటికీ....మొటవాడ౧ మాటెవాడ౧మోటటి శాఖ విషయం లో పూర్తి స్పష్టత రాలేదు అనేది వాస్తవం.

## కొనిదెన (కొట్యదొన)

1150 సంవత్సరం శాసనం లో త్రిభువ నమల్లదేవ పొత్తపి చోడ మహరాజు కమ్మనాడు, గుండికర్రు మరియు మొట్టవాడి ప్రాంతాలను జయించినట్లు పేర్కొనబడినది.

ఈ క్రమంలో మొటవాడ అనేది మొత్తానికి మొదట ఒక ప్రాంతం పేరు అనేది పరిశోధకులు అంగీకరిస్తున్న నిజం. ఈ నేపథ్యంలో ' మొట్టవాడినాడు ' ప్రాంతాన్ని గమనిస్తే..... ఒకప్పుడు పల్నాడు సీమలో బాగంగా ఉన్న మార్కాపురం ప్రాంతాన్ని మొట్టవాడినాడు అని పిలిచేవారు. ఈ మొట్టవాడి నాడు రెడ్లు కాలక్రమంలో పల్నాడు ప్రాంతం నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లి స్థిరపడి ఉండవచ్చు అనేది కూడా ఒక వాదన.

ఇందుకు కారణాలను గమనిస్తే.... పల్నాడు అంటేనే యుద్ధం ! తరచుగా ఇక్కడ జరిగే యుద్దాలవలన రెడ్లు వివిధ ప్రాంతాలకు వెళ్లి ఉంటారనేది ఒక అభిప్రాయంగా మాత్రంగా వినిపిస్తున్న మాట.

ప్రముఖ చరిత్రకారుడు యానాల వై వై రెడ్డి మాటల్లో..... వ్యవసాయం తమ ప్రధాన వృత్తిగా కలిగిన రెడ్లు వివిధ పద్ధతుల ద్వారా తమ సాగు భూములకు నీళ్లు అందించుకున్నారు. ఈ క్రమంలో మోట ద్వారా నీరు అందించిన వారు మోటాటి వారుగా పిలవబడ్డారు " అంటున్నారు

మొటాటి రెడ్లు తెలంగాణా... ఆంధ్ర.. సీమ అన్ని ప్రాంతాల్లో నివసిస్తున్నారు తెలంగాణ ప్రాంతంలో మోటాటి తెగ ఎక్కువగా విస్తరించి ఉన్నది. వనపర్తి సంస్థానాదీషులు మోటాటి రెడ్లు.

## వెలనాటి

వైదిక వెలనాటి పేరుతో బ్రాహ్మణ శాఖలు కూడా ఉన్నాయి. వీరు వెలనాట్లుగా వెలనాటి పూజారులుగా జీవనం సాగిస్తుంటారు. మరి వెలనాటి రెడ్లు ఎవ్వరు ?

కృష్ణా, గుంటూరు జిల్లాలోని కొంత భాగాన్ని..,గోదావరి, పెన్నా నదుల మద్య ఉన్న రేపల్లె – తెనాలి ప్రాంతాలను కలిపి వెలనాడు అంటారు. కటకం నుంచి పిఠాపురం వరకు విస్తరించి ఉన్న ప్రాంతం కూడా వెలనాడుగా చెప్పబడింది.

దక్షిణ తీరాంధ్రంలో 11, 12 శతాబ్దాలలో గుంటూరు ప్రాంతంలో చోళులకు సామంతులుగా పనిచేస్తూ చిన్న రాజ్యాలను పరిపాలించిన అధిపతులని వెలనాటి చోడులు అంటారు.

దక్షిణాని కి వచ్చిన తర్వాత రాష్ట్రకూటులు చాళు క్యుల కాలంలో గ్రామ పెద్దలుగా పనిచేసారు. ఆ తర్వాత కాకతీయుల కాలం లొ సైనిక అదికారులు గా మరియు సామంత రాజులుగా పని చేసారు.

ఇట్లా వెలనాడు ప్రాంతంలో పూర్వం చోళ రాజ్యాలలో ప్రత్యేక అధికారులుగా పనిచేసిన వారు, సామంతులుగా రాజ్యాలని ఏలిన వారు, తర్వాతి కాలంలో వెలనాటి రెడ్లుగా స్థిరపడి ఉండవచ్చు అనేది చరిత్రకారుల అభిప్రాయం . ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో వీరి జనాభా ఉన్నది.

## పాకనాడు లేదా పాకనాటి శాఖ

పాకనాడు అనేది ప్రాంతం పేరు. ఇది ఒకప్పుడు తెలుగు చోళులు పరిపాలించిన రాజ్యాలలో ఒక భూభాగం.

నెల్లూరు పరిసర ప్రాంతాలను పాకనాడు అంటారు. ఈ ప్రాంతం నుండి చోళ రాజ్యలలో అధికారులుగా సామంతులుగా కొనసాగిన రెడ్లు పాకనాడు తెగగా స్థిరపడిపోయారు అని చరిత్రకారులు అభిప్రాయ పడ్తున్నారు.

తమ నివాసాలకి పాకలు వేసుకున్నవారు పాకనాటి వారుగా స్థిరపడ్డారని ప్రముఖ చరిత్రకారుడు యానాల వై వై రెడ్డి మాటల్లో వినిపిస్తున్నది.

ఆంధ్ర, రాయలసీమ, తెలంగాణ ప్రాంతాల్లో విస్తరించి ఉన్న పాకనాడు రెడ్లను తెలంగాణలో పాకనాటి రెడ్లు అంటారు. ఆత్మకూరు, గద్వాల,సంస్థానాదీషులు పాకనాటి రెడ్లు.

## రేనాటి శాఖ

కడప ప్రాంతాన్ని రేనాటి చోళులు పాలించినారు అందుకే ఈ ప్రాంతాన్ని రేనాడు గా పిలుస్తారు. ఈ ప్రాంతం నుండి చోళ రాజ్యలలో అధికారులుగా, సామంతులుగా, కొనసాగిన రెడ్లు రేనాటి తెగగా స్థిరపడిపోయారు అని చరిత్రకారులు అభిప్రాయ పడ్తున్నారు.

## పంట / దేసటి శాఖ :

రెడ్డి రాజ్యం స్థాపనకు ముందు నెల్లూరు ప్రాంతాన్ని చోడులు పరిపాలన చేసారు. నెల్లూరు ఒకవైపు పరిసర ప్రాంతాలను పాకనాడు అని పిలిచినట్టుగా, మరొకవైపు ప్రాంతం పంటరాజ్యంగా ప్రసిద్ధి చెందింది.

ఈ పంటరాజ్యము లో నివశించిన దేశీయ స్థానిక రెడ్లు పంటరెడ్లుగా పిలవబడ్డారు. చరిత్రలో తొలిసారిగా రెడ్డిరాజ్యం స్థాపించిన రెడ్డిరాజులు దేసటి శాఖకు చెందిన వారు. దేసటి శాఖను పంట రెడ్లు అని ఎందుకు అంటారు? అస్సలు పంట శాఖ ఉన్నదా?

**"పంటాన్వయమునను పద్నాల్గుశాఖల<br>జక్కగా వివరింతు సత్యమరసి<br>మొటాటి వెల్నాటి మొరస నేరే డయోద్య<br>పంట పొంగలినాటి పాకనాటి<br>భూమంచి కురిచేటి మున్నూటి దేసటి<br>యొనర గండియకోట యోరుగంటి<br>యన ఒరగుచునుండు నంద్రావనీస్థలి<br>గౌరవాదిష్ఠిత కాపు కులము<br>పంట పదునాల్గు కులములం చంట జగతి<br>దర తరంబుల నుండియు వరలెడినుడి<br>వీనికుపజాతు లున్నవి వివిధములుగ<br>భుజబలాటోప పిన్నమ బుక్క భూప"**

15 వ శతాబ్దం అరవీడు వంశానికి చెందిన బుక్కరాయల కాలం నాటి భట్టురాజు చెప్పిన పద్యం ఆధారంగా పంటరెడ్లల్లో పదనాలుగు ఉపరకాలు ఉన్నారు. ఇక్కడ పంట అనేది ప్రత్యేక తెగకాదు అని అర్థం అవుతున్నది.

వ్యవసాయం చేసేవాళ్ళు, పంటలు పండించే వాళ్ళు పంట రెడ్లుగా తెలుస్తున్నది. ఎందుకంటే పంట రెడ్లల్లో మోటాటి పాకనాటి తదితరులు కూడా ఉన్నారు. ఈ వరుసలో దేసటి అనేది ఒకరకం అని స్పష్టంగా తెలుస్తున్నది.

కాగా, పంటరాజ్యాంగా ప్రసిద్ధి పొందిన నెల్లూరు ప్రాంత దేసటి రెడ్లకు పంట వర్గం మారు పేరుగా మారి ఉంటుంది అనేది కూడా ఇక్కడ స్పష్టంగా తెలుస్తున్నది.

ఇక – స్థానికులు అనే అర్థాన్ని ఇచ్చే దేశీయ పదమే దేసటిగా మారింది. దేస అంటే భూమి అని ఇదివరకే చెప్పడం జరిగింది. పూర్వం స్థానికులైన రెడ్లను " దేశరట్టొడి " అని పిలిచేవాళ్ళు.

దేశరాట్టోడులే కాలక్రమంలో దేసటిరెడ్లు గా మారారు. పంటరాజ్యంలో భూములు కలిగి ఉన్న రెడ్లు కాబట్టి దేసటి పదానికి స్పష్టత వచ్చింది.

వీళ్ళు గుంటూరు నెల్లూరు ప్రాంతాల్లో ఎక్కువగా నివసిస్తున్నారు.

## గుడాటి శాఖ

" కూడిన వారు" అంటే కలిసే వారు లేదా కలుపుకు పోయిన వారు గుడాటిగా ఏర్పడినట్టు తెలుస్తున్నది.' కూడా వెళ్లినవాళ్ళు. అంటే కలిసి వెళ్లినవాళు . కూడా పదమే గూడా అని ఉచ్చరింపబడుతూ కూడాటి గుడాటి అయ్యింది " అని కూడా వివరణ లభిస్తున్నది.

వ్యవసాయం తమ ప్రధాన వృత్తిగా కలిగిన రెడ్లు వివిధ పద్ధతుల ద్వారా తమ సాగు భూములకు నీరందించడం వలన, వారి నివాస స్థానాల వలన, వారి వంశాలకు ఆయా పేర్లు స్థిరపడ్డాయని చరిత్రకారుడు యానాల వై వై రెడ్డి పేర్కొంటూ.....గడం వేసి నీరు అందించిన వారిని గుడటి వారు అన్నారని , అదే కాలక్రమేణా గుడాటి శాఖగా మారిందని చెపుతున్నారు.

గుడాటి రెడ్లు ఎక్కువగా నల్లగొండ, నిజామాబాద్, ప్రాంతాల్లో ఎక్కువగా నివసిస్తున్నారు. ఒగ్గోళ్లు చెప్పే మల్లన్న కథలో మొటాటి, పాకనాటి, గోనె, చిట్టెపు, గుడాటి, లక్కమారి ఆరుగురూ అన్నదమ్ములూ, లక్కమారి చిన్న తమ్ముడు అని చెప్తారు. ఒకే తల్లి సంతానం అయినప్పటికీ విడిపోయి బతుకుతున్నారు అని చెప్తారు.

## పెడకంటి శాఖ

పెడకంటి రెడ్ల గురించి భిక్షగుంట్ల కథల్లో వివరాలు లభిస్తున్నాయి. వీరు చెప్పే కథ ప్రకారం.... ఢిల్లీ నవాబు ఒకరు దేవగిరి పట్టణం అడవుల్లోకి వేటకై వస్తాడు. దప్పిక అవుతుంది.

ఆ దప్పిక తీర్చుకోవడం కోసం రెడ్ల ఇంటికి వస్తాడు. అక్కడ అన్నాదమ్ముళ్ల పిల్లలు అమ్మోజమ్మ, తిమ్మోజమ్మలను చూసి మోహిస్తాడు. పెళ్లిచేసుకోవాలి అనుకుంటాడు. ఇందుకు రెడ్డి పెద్దలను అడుగుతాడు. అప్పుడు కుంటి మల్లారెడ్డి కల్పించుకుని ముహుర్తాలు చూసుకుని పెళ్లికి సిద్ధమై రావాల్సిందిగా చెప్పి పంపిస్తాడు. కుంటి మల్లారెడ్డి కార్యరంగంలోకి దిగుతాడు.

నవాబు బారి నుండి తమ ఆడబిడ్డలని కాపాడటానికి దేవగిరి పట్టణవాసులందరినీ ఏకం చేస్తాడు. 24 వేల బండ్లు కట్టిస్తాడు. శివుడి మీద భారం వేసి ఆడపడుచులని తీసుకుని దక్షిణాదిశ బయలుదేరి కాసేరు నది దాటి సాగిపోతాడు. మల్లారెడ్డి పన్నాగం గమనించి వెంబడిస్తాడు నవాబు.కానీ కాసేరు నదిని దాటలేక చనిపోతాడు.

" వీళ్ళు పెడమనుషులు.. ఎంతకయినా తెగిస్తారు " అని చనిపోతూ నవాబు అనుకుంటాడు. ఇట్లా అమ్మోజమ్మ, తిమ్మోజమ్మ తరాలే పెడకంటి రెడ్లుగా స్థిరపడిపోయారు. ఇదే కథను జానపదులు మరొకరకంగా చెప్పుకుంటారు.

జానపదుల కథ : ఒక రాజు ఉంటాడు. ఆతడు రెడ్డి గారి అందమైన ఇద్దరు ఆడబిడ్డలపై కన్నేసి వారిని వశపర్చుకోవటానికి ప్రయత్నం చేస్తాడు. ఇది గమనించిన రెడ్డి గారు తన బిడ్డలను వెంట తీసుకుని తమ కుటుంబంతో సహా పెద్దవాగు దాటి తప్పించుకుని వెళ్లిపోయే ప్రయత్నం చేస్తాడు.

ఈ పరిస్థితిలో బండి ఇరుసు విరిగి పోతుంది. అపుడు రెడ్డిగారు భయపడకుండా తన చేతులతో చక్రాలకు ఊతమిస్తాడు. చేతులు నలుగుతున్నా కూడా పట్టించుకోకుండా బండిని వాగు దాటిస్తాడు. అట్లా రాజు బారి నుండి తమ ఆడబిడ్డల మానప్రాణాలను రెడ్డిగారు కాపాడుకుంటాడు.

అంటే....ఒక రెడ్డి తలచుకుంటే ఎంతటి సాహసానికైనా... మరెంతటి త్యాగానికైనా.... సిద్ధపడతాడు అనే అర్థం ఇక్కడి కథలో ఇమిడి ఉంది.

**(తరువాత భాగం వచ్చే సంచికలో... )**

# ఈడబ్ల్యూఎస్ అమలుకు కేంద్రం నిబంధనలివీ

ఆర్థికంగా వెనుకబడిన వర్గాల (ఈడబ్ల్యూఎస్) రిజర్వేషన్లకు కుటుంబ వార్షిక ఆదాయం ఒక్కటే కొలమానం కాదు. ఇతరత్రా ఆస్తులనూ పరిగణనలోకి తీసుకుంటారు.

కుటుంబానికి ఐదెకరాలు, ఆపై వ్యవసాయ భూమి ఉంటే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లకు అనర్హులే. అలాగే 1,000 చదరపు అడుగులు, ఆపై వైశాల్యంలో నివాస గృహం/ఫ్లాట్ ఉన్నా ఈ రిజర్వేషన్ వర్తించదు.

నోటిఫైడ్ పురపాలికలు, మున్సిపాలిటీల్లో 100 చదరపు గజాలు, ఆపై విస్తీర్ణంలో నివాస స్థలం(ప్లాట్) కలిగి ఉన్నా, గ్రామీణ ప్రాంతాల్లో 200 చదరపు గజాలు, ఆపై విస్తీర్ణంలో నివాస స్థలం కలిగి ఉన్నా ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు వర్తించవు.

కుటుంబ వార్షిక ఆదాయం రూ.8 లక్షల లోపు ఉండి, పైన పేర్కొన్న పరిమితుల్లోపు స్థిరాస్తులు ఉంటేనే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు వర్తిస్తాయి.

ఈ మేరకు ఈడబ్ల్యూఎస్ అమలుకు సంబంధించిన విధివిధానాలను ప్రకటిస్తూ కేంద్ర సిబ్బంది, శిక్షణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (డీఓపీటీ) 2019 జనవరి 19న ఆదేశాలు జారీ చేసింది. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ... లాంటి ఏ ఇతర రిజర్వేషన్ల కిందకు రాని వారు ఆర్థికంగా వెనుకబడిన తరగతుల కోటాకు అర్హులు. యూపీఎస్సీతో సహా ఇతర కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యా సంస్థల్లో ఈడబ్ల్యూఎస్ పేరుతో అగ్ర కుల పేదలకు 10 శాతం రిజర్వేషన్లను రాజ్యాంగ సవరణ ద్వారా 2019 జనవరిలో నరేంద్ర మోదీ ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చిన విషయం తెలిసిందే.

ఈ క్రమంలో... దాదాపు రెండేళ్ల తర్వాత రాష్ట్రంలో సైతం 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు అమలు చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రెండు మూడు రోజుల్లో సమీక్ష నిర్వహించి ఈ రిజర్వేషన్ల అమలుకు ఉత్తర్వులు జారీ చేస్తామని ఈ నెల 21న సీఎం కేసీఆర్ ప్రకటన చేశారు.

రాష్ట్రంలో ఎవరికి ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు వర్తిస్తాయి? అనే అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం త్వరలో మార్గదర్శకాలు జారీ చేయ బోతోంది. కేంద్ర మార్గదర్శకాలకు అనుగుణంగానే రాష్ట్రంలో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల అమలుకు అవకాశాలున్నాయి.

### కుటుంబ ఆదాయ గణన ఇలా..

ఈడబ్ల్యూఎస్ కోటా కోరుకునే వ్యక్తి కుటుంబ వార్షిక వేతనం రూ.8 లక్షల లోపు ఉండాలి. ఇక్కడ కుటుంబ వార్షిక ఆదాయాన్ని లెక్కించే సమయంలో సదరు వ్యక్తి తల్లిదండ్రులు, 18 ఏళ్లలోపు ఉన్న తొబుట్టువులు, జీవిత భాగస్వామి, 18 ఏళ్లలోపు ఉన్న సంతానాన్ని పరిగణనలోకి తీసుకుంటారు.

కుటుంబంలో 18 ఏళ్లకు పైబడిన తోబుట్టువులు, సంతానమున్నా వారి ఆదాయాన్ని కుటుంబ ఆదాయం కింద లెక్కించరు. కుటుంబ సభ్యుల వేతనాలు, వ్యవసాయం, వ్యాపారం, వృతి అన్ని మార్గాల నుంచి వచ్చే ఆదాయాన్ని కుటుంబ ఆదాయంగా లెక్కిస్తారు. ❊



# రెడ్ల చరిత్ర నాటి నుండి నేటి దాకా...

ఉత్తర భారతదేశం నుంచి దక్షిణాని కి వచ్చి స్థిరపడ్డ రాష్ట్రకూటు లే రెడ్లు గా మారినారని శాసనాల ఆదారంగా తెలుసుకున్నాము.

రెడ్డి పదోత్పత్తి 7 వ శతాబ్దం నుంచి రక రకాలు గా పేరు మార్చుకుంటు వస్తుంది. మొదట 7 వ శతాబ్దంలొ రట్టగుడిగా, తర్వాత రట్టొటి, రాథొడ్, రట్టాడి, రట్టజికము, రద్రికము, రడ్డి గా మారుతూ వచ్చి చివరకు రెడ్డి దగ్గర స్తిరపడింది.

క్రీ.శ.641 వ సంవత్సరము నకు సంబందించిన గుంటూరు జిల్లా మాచర్ల శాసనం లో రట్టగుళ్ళు గా పేర్కొనబడినది.

9వ శతాబ్దము నకు సంబందించిన వరంగల్ జిల్లా లోని కొండపర్తి శాసనం లో పొలమెయరట్టోడి గా పేర్కొనబడినది. పొలమెయ రట్టోడి అనేది గ్రామ పెద్ద లేదా అధికారి పేరు అయ్యి వుండొచ్చు.

ఈ శాసనము భూమి కౌలుకు సంబందించిన ఒప్పందము గురించి తెలియ చేస్తుంది. 1065 వ సంవత్సరము ప్రాంతము లో రెడ్లు రడ్డిగా పిలవబడినట్లు మెదక్ జిల్లా లోని ములుగు గ్రామము వద్ద లబించిన కల్యాణి చాళుక్యు లకు సంబందించిన శాసనం తెలియజేయుచున్నది.

ఈ శాసనము 1065 సంవత్సరమునకు సంబందించినది. ఈ శాసనము ప్రకారము కదిరడ్డి మినిరడ్డిని గ్రామపెద్దగా నియమించినట్లు పేర్కొన బడినది. దక్షిణాని కి వచ్చిన తర్వాత రాష్ట్రకూటులు చాలుక్యుల కాలం లొ గ్రామ పెద్దలు గా పనిచేసారు. ఆ తర్వాత కాకతీయుల కాలం లొ సైనిక అదికారులు గా మరియు సామంత రాజులు గా పని చేసారు. ఇనగాల బమ్మి రెడ్డి,రేచెర్ల నామి రెడ్డి,బేతి రెడ్డి మరియు రుద్రి రెడ్డి లు సైనిక అధికారులు గా పని చేసినట్లు శాసనాల ద్వార తెలుస్తుంది. రెడ్ల లొ అనేక శాఖలు ఉన్నవి. అందులొ మొటాటి, పాకనాటి, వెలనాటి, గుడాటి, పంట(దేసటి), పెడకంటి, కుంచేటి, రేనాటి, ఓరుగంటి, భూమంచి మొదలైనవి తెలుగు ప్రాంతాల్లొ వినిపిస్తుంటవి. ఇందులొ కొన్ని నివాస ప్రాంతాల పేర్లతో యేర్పడితె మరికొన్ని కట్టుబాట్లు మరియు నడవడికతో యేర్పడినట్లు తెలుస్తుంది.

మొటాటి (మొట్టనాడు), పాకనాటి (పాకనాడు), వెలనాటి (వెలనాడు), రేనాటి( రేనాడు) ప్రాంతాల ఆదారం గా ఎర్పడినట్లు తెలుస్తుంది. పాకనాడు, రేనాడు మరియు వెలనాడు రెడ్లు: పాకనాడు, వెలనాడు, రేనాడు అనేవి ఒకప్పుడు తెలుగు చోళులు పరిపాలించిన రాజ్యాల పేర్లు.

గుంటూరు జిల్లాలోని నరసారావుపేట, గురజాల మరియు ప్రకాశం జిల్లాలోని మార్కాపురం ప్రాంతాలను కలిపి పల్నాడు సీమ అంటారు. గోదావరి, పెన్నా నదుల మద్య ఉన్న రేపల్లె మరియు తెనాలి ప్రాంతాలను కలిపి వెలనాడు అంటారు.

నెల్లూరు చుట్టు ప్రక్కల ప్రాంతాలను పాకనాడు అంటారు. కడప ప్రాంతాన్ని రేనాడు చోలులు పాలించినారు అందుకే ఈ ప్రంతాన్ని రేనాడు గా పిలుస్తారు. పాకనాడు,రేనాడు మరియు వెలనాడు

తొ ప్రాంతాలు ఉండడం వలన పాకనాటి రెడ్లు , రేనాటి(రేనాడు) మరియు వెలనాటి రెడ్ల విషయంలో కొంత స్పష్టత వచ్చింది. అయితే తెలంగాణ ప్రాంతం తో పాటు కర్నూలు,క్రిష్ణా మరియు గుంటూరు జిల్లాల్లో ఎక్కువ గా ఉన్నటువంటి మొటవాడ (మొటాటి) రెడ్లు ఏ ప్రాంతానికి చెందినవారు అనే విషయంలో స్పష్టత లేదు.

మొటవాడ (మొటాటి) రెడ్లు:కవి రెడ్డి మల్లారెడ్డి (1650–1700) ప్రాంతం లొ రాసిన పద్యం లొ తాను మోటవాడ వంశానికి చెందిన వ్యక్తి గ చెప్పుకున్నాడు.అంతేకాకుండ తన తాత గ్రామ చౌధరి గా పనిచేసినట్లు పేర్కొన్నాడు."

అట్టి గంగ కు తోబుట్టువగు చతుర్థ జాతియందు నితాంత విఖ్యాతిదనరుచున్న మొటవాడ కులమున నొప్పు మీరేచాల బిజ్జుల దాద భూపాలమౌలి తిమ్మ భూపాలుడుసుమారు మూడు వందల సంవత్సరాల క్రితం అలంపూర్ ను పాలించిన రెండవ తిమ్మ భూపాలుడు (తిమ్మ రెడ్డి) తాను మొట్టవాడకు సంబందించిన వ్యక్తి గా పద్యాల్లొ రాసుకున్నాడు.

దీన్ని బట్టి మొట్టవాడ నె మొటాటి అని,ఇది ఒక ప్రాంతానికి సంబందించిన పేరు అని తెలుస్తుంది. అయితె మొట్టవాడ అనే పేరు కు దగ్గరగా పోల్చిచూస్తె వరంగల్ పట్టణంలో మట్టెవాడ అని ఒక ప్రధానమైన వీది ఉన్నది.

మొట్టవాడ రెడ్లు మట్టెవాడ ప్రాంతం నుంచి వచ్చి ఉంటారని స్వర్గీయ సురవరం ప్రతాప రెడ్డి

**( తరువాతి భాగం 46వ, పేజీలో )**

**( 38 వ, పేజీలోని భాగం తరువాత )**

పురుడు పోసుకుంది. కొంతకాలానికి చిన్నపరెడ్డి హత్యలో ప్రత్యక్షంగా పాల్గొన్న ముగ్గురు వ్యక్తులు చంపబడ్డారు. రామకృష్ణారెడ్డి కొద్ది రోజులు జైలుకు వెళ్ళాదు కానీ కేసు నిరూపించబడలేదు.

**రాజకీయరంగంలో**

1983లో టీడీపీ ఆవిర్భావం జరిగింది. రాజకీయ ముఖచిత్రం మారిపోయింది. సీమలో ఆధిపత్య పోరుకి పార్టీలు వేదిక అయ్యాయి. ఈ సమయంలో ప్రత్యర్థి బిజ్జం వర్గం కాంగ్రెసులోనే ఉండటం మూలాన, చల్లా టీడీపీలో చేరారు.

ఇది ప్రత్యక్ష రాజకీయ ప్రవేశం. 1983 – 2020 వరకు మూడు సార్లు ఎమ్మెల్యేగా (1983–1999–2004) వివిధ నియోజక వర్గాల నుండి గెలుపొందారు. మరణించే నాటికి ఎమ్మెల్సీగా కొనసాగారు.

ముఖ్యంగా సీమ ప్రాంతంలో ఎన్నికలు అంటే అది కొదమ సింహాల పోరు! గెలిచినా ఓడినా ఒకటే విలువ! తోడుగా ఫాక్షన్ పంజా. ఈ పరిస్థితుల నేపథ్యంలో ఓటమి అనేది వెనకడుగు కాదు. ఎవ్వరి బలాబలాలు వాళ్ళకి ఉంటాయి.

1983 ఎన్నికల్లో టిడిపి నుండి పోటీచేసి పాణ్యం ఎమ్మెల్యేగా గెలిపొందారు. నిత్యం ప్రజలతో మమేకమై రోడ్లు, తాగునీరు, విద్యుత్ వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు పెద్దఎత్తున శ్రీకారం చుట్టారు.

1989లో డోన్ అసెంబ్లీ స్థానం పోటీ చేసి ఓటమి పాలయ్యారు.అయినప్పటికీ ప్రజల మధ్యే తిరిగారు. 1991లో నంద్యాల పార్లమెంట్ అభ్యర్థిగా టిడిపి నుండి బరిలో నిలిచి, కాంగ్రెస్ అభ్యర్థి గంగుల ప్రతాపరెడ్డి చేతిలో ఓటమి చవిచూశారు.కానీ నిరాశ చెందలేదు.

1994లో కోవెలకుంట్ల అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేసి

( 45వ, పేజీ తరువాత...)

గారు అభిప్రాయపడినారు. సురవరం ప్రతాప రెడ్డి గారు ఇంకా కొంతకాలం జీవించి ఉంటె మొటాటి శాఖ విషయం లో పూర్తి స్పష్టత వచ్చి ఉండెది. అయితే మొటవాడ ను పోలిన మరో ప్రాంతం పేరు మొట్టవాడినాడు. ఒకప్పటి పల్నాడు సీమలో బాగంగా ఉన్న మార్కాపురం ప్రాంతాన్ని మొట్టవాడినాడు గ పిలిచేవారు.

దీనిని బట్టి అలోచిస్తే మొటవాడ (మొటాటి) రెడ్లు పల్నాడు ప్రాంతం నుంచి వచ్చి ఉండొచ్చు అనేదానికి కొంత బలం చేకూరుతుంది.అయితే పల్నాడు లో తరచుగా జరిగెడి యుద్దాలవలన మొటాటి రెడ్లు కొందరు తెలంగాణా ప్రాంతాలకు తరలివెల్లి వుండొచ్చు.

కొనిదెన (కాట్యదొన) 1150 సంవత్సరం శాసనం లో త్రిభువనమల్లదేవ పొత్తపి చోడ మహరాజు కమ్మనాడు, గుండికర్రు మరియు మొట్టవాడి ప్రాంతాలను జయించినట్లు పేర్కొనబడినది. మొట్టవాడి-నాడు గురించి కల్యాణి చాలుక్యుల సంబందించిన త్రిపురాంతకం ఆలయ శాసనం లో చెప్పబడినది.

త్రిపురాంతకం ఆలయ శాసనం ప్రకారం మొట్టవాడి-నాడు లో కవలకుంట, రాచగొండ, సతకోడు, ముత్తువాలు, కంభంపాడు,మ్రానెపల్లి, మేడపి, గుట్టలపల్లి, మిరియంపాడు మరియు దువ్వలి మొదలగు గ్రామాలు ఉండెవి. బాపట్ల శాషనంలో కూడా మొట్టవాడి గురించి ప్రస్తావించబడినది.

బాపట్ల శాసనం ప్రకారం మొట్టవాడి-నాడు యొక్క త్రిపురాంతక ఆలయానికి పుల్లలచెరువు అనే గ్రామాన్ని ఇచ్చినట్లు వ్రాయబడినది.

కమ్మనాడు క్రింద ప్రెంపల్లి,మధుకంబల్లి, పల్లమెట్ట, ఉప్పుగుండురు, పెద్ద గంజాం, కదకుదురు, కురవద, పయుందొర్రు, చిన్న గంజాం,కణుపరితి, పులిచెరువు, కోత్యదొన, అక్కరజు చెరువు, బల్లికురువ, గుందియపుండి, జొన్నప్రోలురు, అమ్మలపుండి, ఎద్దనిపుండి, రామకురు,చెంజెర్వు, కొప్పరం, సోఘరేవు మొదలగు గ్రామాలు ఉన్నట్లు ఇతర అదారాలను బట్టి తెలిస్తుంది.

పంట (దేసటి) రెడ్లు: 12,13 వ శతాబ్దంలలో పంట రాజ్యము నెల్లూరు చోడుల పరిపాలనలో భాగం గా వుండెది. పంట రాజ్యము లో నివశించినవారె పంట రెడ్లుగా పిలవబడియుంటారని చరిత్రకారులు అభిప్రాయపడినారు.

పంట రెడ్డి వంశస్తులు అద్దంకి ని రాజధాని గా చేసుకుని రెడ్డి రాజ్య స్తాపనకు పునాది వేశారు, తర్వాత కొండవీడు కు రాజధాని ని మార్చి పరిపాలనను కొనసాగించారు. ప్రోలయ వేమారెడ్డి,అన వోటారెడ్డి, అన వేమా రెడ్డి, కుమర గిరిరెడ్డి,కటయ వేమారెడ్డి,అల్లాడ రెడ్డి,వీర భద్రారెడ్డి మొదలగు వారు దాదాపు 123 సంవత్సరములు పరిపాలించారు.

కొండవీడు ను పాలించిన రాజులను దేసటి రెడ్లు అనికూడ పిలిచేవారు.దేసటి రెడ్డి(దేశ రట్టొడి నుంచి వచ్చింది) అంటె స్తానిక రెడ్లు అని అర్థం వచ్చును.దేసటి అనేది పంట రెడ్ల లొ ఒక రకం

అయ్యికూడ ఉండొచ్చు లేదా ఇంటిపేరు ఐనా అయి వుండొచ్చు. పంట కులము లో పద్నాలుగు రకాలు వున్నట్లు గా 15 వ శతాబ్దపు అరవీడు వంశానికి చెందిన బుక్కరాయల కాలం నాటి భట్టు రాజు చెప్పిన పద్యం ద్వార తెలుస్తుంది.

"పంటాన్వయమునను పద్నాల్గుశాఖలజక్కగా వివరింతు సత్యమరసిమొటాటి వెల్నాటి మొరస నేరే డయోద్యపంట పొంగలినాటి పాకనాటిభూమంచి కురిచేటి మున్నూటి దేసటియొనర గండియకోట యోరుగంటియన ఒరగుచునుండు నంధ్రావనీ స్థలిగౌరవాదిష్ఠిత కాపు కులముపంట పదునాల్గు కులములం చంట జగతిదర తరంబుల నుండియు వరలెడినుడి వీనికుపజాతు లున్నవి వివిధములు గభుజబలాటోప పిన్నమ బుక్క భూప"

భూమంచి రెడ్లు:భూమంచి పదం బహుమంచి(చాలా మంచివారు) నుంచి ఏర్పడినట్లు కొందరి అభిప్రాయము. మంచి భూమి ని కలిగి ఉన్నవారు అని మరి కొందరి అభిప్రాయము. భూమంచి రెడ్లు ఈస్ట్ మరియు వెస్ట్ గోదావరి జిల్లాల్లొ ఎక్కువ గ ఉంటారు.

దేశ్ ముఖ్,దేసాయి మరియు చౌధరి :దేశ్ ముఖ్,దేసాయి మరియు చౌధరి అనేవి రెడ్ల శాఖలు కావు.వివిద హోదాలల్లో పనిచేసిన రెడ్లు రాను రాను అవే తమ శాఖలు గా చెప్పుతున్నారు కాని అవి కేవలము రెడ్ల హోదా మరియు స్తోమతను బట్టి పిలవబడిన పేర్లు మాత్రమే.

దేశ్ ముఖ్, దేసాయి మరియు చౌధరి మొదలగునవి ఉత్తరాదినుంచి తెలుగు ప్రాంతానికి వచ్చినవి.దేశ్ ముఖ్ మరాఠ ప్రాంతంలో ఎక్కువగా వినిపిస్తది. దేశ్ ముఖ్ అనే టైటిలు తో కొన్ని గ్రామాల భూముల పైన లేదా కొంత భూబాగం పైన హక్కులు కలిగి ఉన్నవాల్ల ను పిలిచేవాల్లు.దేసాయి దేస అనే సంస్కృత పదం నుంచి వచ్చింది. దేస అంటె భూమి(ల్యాండ్).

పాలనా వరం గా ల్యాండ్ లార్డ్స్ (జమిందారులు) ను దేసాయి గా పిలిచేవాల్లు.రెడ్డి మల్లారెడ్డి పద్యాల లొ చెప్పినదానిని బట్టి చౌధరి అనేది కేవలం ఒక హోదా నే అని అర్థం అవుతుంది.

కొంత మంది చౌధరి రెడ్డి శాఖ అని చెప్పుతుంటారు, కాని చౌధరి రెడ్డి అంటే శిస్తు వసూలు చేసే గ్రామ పెద్ద అని మల్లారెడ్డి పద్యాల ద్వార తెలుస్తుంది.

తెలంగాణా లొ దొరలు మరియు పటేండ్లు :దొర మరియు పటేలు అనే పదాలు నిజాం రాజుల పాలన మొదలైనప్పటి నుంచి అంటే 1724 తర్వాత తెలుగు ప్రాంతాల్లో వాడకంలోకి వచ్చినవి.దొర మరియు పటేలు అంటె కులం కాదు కేవలం ఒక హోదా మాత్రమె.

ఒకే కుటుంబం కు చెందిన రెడ్డి వంశీయులు వివిద గ్రామాలకు వలసబోయి కొందరు దొర గా పిలవబడితె మరికొందరు పటేండ్లు గా పిలవబడినారు. అలాగె ఒకే కుటుంబానికి చెందిన కొందరు వెలమ వంశీయులు వలస కారణం గా విడిపోయి కొందరు పటేండ్లు గా మరికొందరు దొరలు గా పిలవబడినారు.

# చరిత్ర మరుగున పింగళి మధుసూధన్ రెడ్డి ఘనత

భారతీయులు ఎందులోనూ తక్కువ కాదని చాటి చెప్పేందుకు ఓ హైదరాబాదీ ఇంజనీరు నడుం బిగించారు. భారత్ తొలి కారు గురించి పలు ఆకసక్తికర విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం...

నిజాం ట్రాన్స్‌పోర్టులో ఇంజనీరుగా పని చేసే మధుసూదన్‌రెడ్డికి రవాణాలో దేశ ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, ఇక్కడి పరిమితులు బాగా తెలుసు. అనేక వ్యవహరాల సమాహారంగా వ్యక్తిగత ట్రాన్స్‌పోర్ట్ కోసం దేశీయంగా కారు తయారు చేయలేమా అనే సందేహం ఆయన్ని చుట్టుముట్టింది.

దీంతో తన ఇంట్లోనే కారు తయారీ కాన్సెప్టుపై అవిశ్రాంతంగా శ్రమించారు. స్వాతంత్రం వచ్చి హైదరాబాద్ స్టేట్ భారత్‌లో విలీనం అయ్యేనాటికి కాగితంపై కారుకి సంబంధించిన వర్క్(డీపీఆర్) అంతా పూర్తయ్యింది.

## బ్రాండ్ పింగళి....

స్వాతంత్రం వచ్చిన తర్వాత కారు తయారీలో మరింతగా తలామునకలయ్యారు పింగళి మధుసూదన్‌రెడ్డి.

స్థానికంగా ఉన్న కంపెనీల సహకారంతో ఛాసిస్, ఇంజన్, వీల్ మెకానిజం, స్టీరింగ్ మెకానిజం తదితర పనులన్నీ పూర్తి చేశారు.

ఆ తర్వాత కారు విడిభాగాలను అసెంబ్లింగ్ చేసేందుకు హిందూస్థాన్ ఎయిరోనాటిక్స్ లిమిటెడ్ (హాల్), హైదరాబాద్ సహకారం తీసుకున్నారు. అలా 1957 నాటికి తొలి కారును తయారు చేశారు. ఈ కారుకి పింగళి పేరు పెట్టారు.

## ట్యాంక్‌బండ్‌పై చక్కర్లు

స్వాతంత్రం సిద్ధించి దేశ విభజన సమస్యలు, పేదరికంతో మిగిలిన దేశం అంతా పోరాటం చేస్తుంటూ



పారిశ్రామిక రంగం, పరిశోధనల్లో హైదరాబాద్ దూసుకుపోవడం మొదలైంది.

హాల్‌లో తయారైన ప్రోటోటైప్ దేశీ కారు విదేశీ కార్లతో పోటీ పడుతూ హైదరాబాద్ రోడ్లపై ముఖ్యంగా ట్యాంక్‌బండ్‌పై పింగళి కారు చక్కర్లు కొట్టింది. టెస్ట్ రైడ్ సక్సెస్‌ఫుల్ కావడంతో కార్ల తయారీపై దృష్టి పెట్టాలని నిర్ణయించారు.

## నెహ్రూ మెచ్చిన కారు

అప్పటి భారత ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ బెంగళూరు పర్యటన సందర్భంగా పింగళి కారుని అక్కడికి తరలించారు. నెహ్రూ స్వయంగా కారుని చూసి నడిపించారు. పక్కన ఉన్న ఇంజనీరు మధుసూదన్‌రెడ్డి కారుకి సంబంధించిన అన్ని వివరాలు వెల్లడించారు.

దేశంలోని మధ్య తరగతి ప్రజలకు ఈ కారు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు. భారీ ఎత్తున కార్ల తయారు చేస్తే బాగుంటుందని వివరించారు.

## మన కోసం

అప్పటికే అమెరికా, యూరప్‌లో అనేక కార్ల మోడళ్లు ఉన్నా అవేవీ భారత స్థానిక పరిస్థితులకు తగ్గట్టుగా లేవు. ఇక్కడుండే ఉమ్మడి కుటుంబాలు, ప్రయాణాల్లో ఎక్కువగా తీసుకెళ్లే లగేజీ,వేడి వాతావరణం, గతుకుల రోడ్లు తదితర సమస్యల ఉండేవి. విదేశీ కార్లు కొనుక్కున్నవారు సైతం పూర్తిగా నగరాలు, పట్టణాలకే పరిమితమయ్యేవారు. కానీ పింగళి కారు ఈ సమస్యలన్నీ దూరం చేసే సాధనంగా తోచింది. దీంతో ఈ కారు తయారీకి పూర్తి ప్రతిపాదనలు సిద్ధం చేయాలనే ఆర్డర్లు వచ్చాయి.

## ధర ఎంతంటే

టూ సిలిండర్, టూ స్ట్రోక్ పెట్రోల్ ఇంజన్‌తో 7 బీహెచ్‌పీ సామర్థ్యంతో కారును తయారు చేస్తే ఒక్కో కారు తయారీకి రూ. 4,500 ఖర్చు వస్తుందని నిర్ణయించారు.

పన్నులు కలుపుకుంటే రూ. 5000 దగ్గర ఈ కారు మార్కెట్‌లోకి తేవచ్చని. తొలి విడతగా 7,000 కార్లు తయారు చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు కేంద్రానికి ప్రతిపాదనలు పంపారు.

## చైనా తెచ్చిన చేటు

కారు తయారీ కోసం ప్రభుత్వ అనుమతుల కోసం ఎదురు చూస్తున్న తరుణంలో 1962లో ఇండో చైనా వార్ రావడంతో పింగళి కారు తయారీ ప్రతిపాదనలు పెండింగ్‌లో పెట్టారు.

ఆ తర్వాత నెహ్రూ మరణంతో ఢిల్లీలో పింగళి కారు ప్రతిపాదనలు పట్టించుకునే వారే కరువయ్యారు. అలా ఏళ్ల పాటు కారు తయారీ ప్రతిపాదన మూలనపడింది.

## రంగంలోకి నిజాం మనువడు

దేశీయంగా తయారయ్యే మొదటికారు హైదరాబాద్ నుంచే రావాలని నిజాం మనువడు సంకల్పించారు. దీంతో కారు తయారీకి అనుమతులు ఇచ్చి, హైదరాబాద్‌లో ఫ్యాక్టరీ పెట్టాలంటూ నిజం మనువడు ముకరంజా 1970లో కేంద్రాన్ని కోరారు.

కారణాలు ఏవైనా మరోసారి పింగళికి చుక్కెదురైంది. హైదరాబాద్‌ను కాదని జపాన్. పింగళికి అనుమతులు రాకపోయినా దేశీ కారు తయారీ అంశం మాత్రం అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ మదిలో నాటుకు పోయింది. ఆ కారణంగానే ఎమర్జెన్సీ తర్వాత పరిస్థితులు చక్కబడ్డాక

**(తరువాతి భాగం 64 వ, పేజీలో)**

# కరోనా థర్డ్‌వేవ్ గురించి ఆందోళన వద్దు - డా॥ గురవా రెడ్డి

కరోనా థర్డ్ వేవ్ గురుంచి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. కరోనా కొత్త రకం అంటే ఓమిక్రాన్ విస్తరిస్తోంది.

**ఇది సోకితే వుండే లక్షణాలు లక్షణాలు :**

1. జలుబు
2. గొంతు గరగర, పొడిదగ్గు
3. ఒంట్లో కొద్ది పాటినలకడ .
4 ఒకటి రెండు రోజులు జ్వరం .

**చేయాల్సినవి :**

1. వారం రోజుల పాటు వేడి నీటిని తాగండి . రోజుకు 4 లీటర్‌లు – పెద్దలు బీ పిలల్లు –2 లీటర్లు
2. వేడి నీటిలో ఉప్పు వేసుకొని గార్గిల్ చెయ్యడం బీ
3. బి, సి , డి విటమిన్ మాత్రలు జింక్ మాత్రలు వారం పాటు తీసుకోవడం .
4 . అల్లం పసుపు కషాయాన్ని రెండు మూడు రోజుల పాటు తీసుకోవడం టీ చాలా కొద్దిగా .. టీ తాగినట్టు.. రోజుకు ఒకటి లేదా రెండు సార్లు.
5 షుగర్ వ్యాధి లేని వారు రోజుకు ఒక అరటిపండు, అందరూ పాల కూర , నానపెట్టిన బాదాం – వారం పాటు తీసుకొంటే మంచిది .
6. ఎందుకైనా మంచిది. పల్స్ ఆక్సీ మీటర్‌లో ఆక్సిజన్ చూసుకోవడం.అది 94 కంటే ఎక్కువ ఉండాలి
7. జ్వరం ఉంటే డోలో 650

**ఎప్పుడు ఆసుపత్రికి వెళ్ళాలి ?**

1. అయిదు రోజులకు కూడా జ్వరం తగ్గక పొతే
2. ఆక్సిజన్ శాతం 92 దాటి ఇంకా కిందకు పడిపోతుంటే .

**అవసరం లేనివి :**

కరోనా అవునా కాదో తెలుసు కోవడానికి టెస్ట్ చేసుకోవడం, HRCT స్కానింగ్ చేయించుకోవడం

**కీడు చేసేవి :**



భయపడడం , పైన చెప్పినవి కాకుండా ఇతరత్రా మాత్రలు ముఖ్యంగా మాలను ఫైరవీర్ మాత్రలు, స్టెరాయిడ్ మాత్రలు ఇంజక్షన్‌లు తీసుకోవడం – ఇవి చేస్తే మీ ఆరోగ్యం దారుణంగా దెబ్బతిని పోతుంది .

ఇది వేగంగా విస్తరిస్తుంది. కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఈ లక్షణాలు వున్నాయంటే ఇక అందరికీ సోకినట్టే .. కాబట్టి లక్షణాలు ఉన్న వారు ఒక రూమ్ లో ఐసోలేటె కావడం లాంటివి అక్కర లేదు . గర్భిణీ లు , చంటి పిల్లలు పాలిచ్చే తల్లులు ఇలాంటి వారి గురించి ఎటువంటి భయం వద్దు . ప్రత్యేక జాగ్రత్తలు అవసరం లేదు.

**ఇది ఎవరికి డేంజర్?**

గతం లో ఒక సారి సోకిన వారికి దీనితో ఎలాంటి సమస్య లేదు. వారు వాక్సిన్ వేసుకున్నా వేసుకోకున్నా ఎలాంటి సమస్య లేదు. గతం లో సోకకుండా తప్పించుకున్న వారు వాక్సిన్ వేసుకొని ఉంటే కూడా దీనితో సమస్య లేదు.గతం లో సోకకుండా వాక్సిన్ వేసుకోకుండా ఉన్న వారు మాత్రం జాగ్రత్తలు తీసుకోవాలి . వారి సహజ ఇమ్యూనిటి బలహీనంగా ఉంటే వారికి దీనితో సమస్యలు రావొచ్చు .

తెలియని వారికి తెలియచెప్పండి. అనవసరంగా టెస్టింగ్ కేంద్రాలకు వెళ్లి డబ్బు తగలేసుకొంటున్నారు. కొన్ని మాత్రలు తిని క్యాన్సర్ ముప్పు తెచ్చుకొంటున్నారు. సెకండ్ వేవ్ తరువాత బ్లాక్ ఫంగస్ వచ్చింది. ❋

# ప్రముఖులారా ఒక్కసారి ఆలోచించండి

ఇటు కత్తి పట్టినా..అటు కలం పట్టినా.. అన్ని రంగాల్లో తన ప్రజ్ఞని కనపరచి, ప్రజల పట్ల తనవారు, పరాయి వారు అన్న వివక్షత లేకుండా, సుభిక్షంగా ఈ తెలుగు నేలను పరిపాలించిన ఘనత మా రెడ్డి రాజులది..

రాజ్యం యేలాలన్నా , వ్యవసాయం చేయలన్నా , సారధ్యం వహించాలన్నా .. సాయం చేయులన్నా.. అన్నా అంటే, నేనున్నా అంటూ ముందుకు వచ్చి , తనకి ఉన్నా లేకున్నా, పక్కవాడి బాగు గురించి అలోచించి..

మంది బాగుంటేనే మనం బాగుంటాం అని, నిత్యం జనహితం గురించి ఆలోచించే ఘన కీర్తి మా రెడ్డిలది .. ఏ రంగం లో అడుగుపెట్టినా తన ప్రత్యేకతని నిలబెట్టుకుంటూనే.. ఎదుటి వారి లో ప్రతిభకు సానపెట్టి, వారిని తన-పర భేదం లేకుండా ప్రోత్సహించిన ఘనత మా రెడ్డిలది ..

ముఖ్యంగా తెలుగు సినీ పరిశ్రమ ప్రస్థానం మొదలయ్యిందే మన రెడ్డి నిర్మాతల దగ్గరినుంచే... ఆనాటి రెడ్డి, కేవీరెడ్డి, నాగిరెడ్డి గార్లతో మొద లుకొని..


ఎమ్మెస్ రెడ్డి గారు, శ్యాం ప్రసాద్ రెడ్డి గారు, అచ్చిరెడ్డి గారు, కృష్ణా రెడ్డి గారు,కోదండ రామిరెడ్డి గారు ఇలా ఎందరో మన రెడ్డి నిర్మాతలు దర్శకులు ఈనాడు గొప్పగా ఘనం గా కీర్తించబడుతున్న నటీ నటులను పరిచయం చేసారు

యేరు దాటే వరకు ఓడ మల్లన్న యేరు దాటాక బోడి మల్లన్న అన్న చందాన తయారయ్యి ంది నేటి సినీ ప్రపంచం... మొదట్లో నిర్మాతలు కుర్చీల మీద కూర్చుంటే వారి దగ్గర కింద కూర్చుని తమ విధేయత ని చూపించిన తరం లేదు ..

నేడు నిర్మాతలను కూడా తమ చిటికిన వ్రేలి మీద ఆడించేతరం మొదలైంది..చాపకింద నీరులా చేరి, నెమ్మది నెమ్మది గా ఈ సినీ ఇండస్ట్రీ లో తమ కులాధిపత్యాన్ని పెంచుకుంటూ వచ్చి ఒక్కరొక్కరుగా వారసులను పెంచుకుంటూ...

ఇక్కడ గుత్తాధి పత్యాన్ని సాధించి మన రెడ్డి నిర్మాతలకు ఉనికి లేకుండా చేసారు.. కుటుంబ కథా చిత్రాలు లేవు..

వినోదం పేరుతో వెర్రి మొర్రి వేషాలు ..



బాక్సాఫీస్ రికార్డు లు అంటూ అబద్దపు లెక్కలు ..ఒకప్పుడు కారెక్టర్ పరంగా విలన్ పాత్రల పేర్లు ఉండేవి ..నాగ భూషణ్ రావు, ఫణి భూషన్ రావు అంటూ...కాని ఇప్పుడు యాక్షన్ సినిమాల్లో ఫాక్షనిజంని చూప్పించి, విలన్ పాత్రలకు రెడ్డి అనే పేరు వచ్చేలా పెట్టి.. విలన్ అంటేనే రెడ్డి, రెడ్డి అంటేనే ఫాక్షనిజం అంటూ అపోహ కల్పించేలా విలన్ పాత్రలను తయారు చేసి ఈ ప్రపంచానికి రెడ్డి అంటే ఫాక్షనిజానికి, విలనిజానికి పర్యాయ పదంగా మార్చేసారు..

అదే విలన్ పాత్రలకి మీ మీ కులాల పేర్లు వచ్చేలా పెట్టగలరా..లేదు పెడితే మీ కుల సంఘాలు ఒప్పుకోవు.అంతెందుకుమీరే ఒప్పుకోరు.అంతెందుకు ఎవరైనా మిమ్మల్ని ఏమైనా అంటే మీరు తట్టుకోలేరు.

ప్రెస్ మీట్‌లు, పేస్ బుక్‌లు, ట్విట్టర్‌లు ..ఇలా సోషల్ మీడియాలో దేన్నీ వదలకుండా రచ్చ రచ్చ చేస్తారు.. ఇప్పుడు అదే రచ్చ మా నుంచి ఆశించకండి..అది మంచిగా ఉండదు. చివరిగా ఒక్కమాట, ఈ సినిమా లో సన్నివేశాలు,పాత్రలు కేవలం కల్పితం. ఎవరిని ఉద్దేశించి కాదు..


ఈ చిత్రంలో చూపించబడిన పక్షులు, జంతువులు హింసకు గురిచేయబడలేదు..

అని వేస్తె సరిపోదు..

మీ సినిమాల ఎదుటి వారి మనోభావాలతో ఆడుకోవడం మీకు మంచిది కాదు అని మరొక్కసారి పత్రికాముఖంగా విజ్ఞప్తి చేస్తున్నాం.రెడ్డి అంటే పెద్దరికానికి..హుందాతనానికి .. మానవత్వానికి .. ఓ నిలువెత్తు రూపం, మా మంచి తనాన్ని అలుసుగా తీసుకోవద్దు.

రెడ్డిల పేర్లతో సినిమాలు తీస్తూ , మీ సినిమా లలో విలన్ పాత్రలకు మా రెడ్డి ల పేర్లు పెడుతూ, మాకు విలన్లుగా మారొద్దు.. సినిమా అందరికి వినోదం..దాన్ని మేం అభిమానిస్తాం .. ఆదరిస్తాం. కాని మమ్మల్ని వినోదంగా చూపిస్తాం అంటే మేం ఊరుకోం .. ❈

# 7ఓ క్లాక్ బేడ్ తెచ్చియండబ్బా...గీ మనిషికి...!




7ఓ క్లాక్ బ్లేడ్‌గానీ తెచ్చి ఇవ్వమంటావా..? ఏంటీ...ఆ రోజే అన్నమాట నిలబెట్టుకొని ఉండి ఉంటే బాగుండేదేమో అని అనిపిస్తుంది. అయినా నాకో డౌటనుమానం... లేని తలకాయ పచిచేయని మెడకాయ ఏం కోసుకుంటావ్‌లే గానీ, ఇలాంటి ట్వీట్లు పెట్టి వెదవలాగా మిగిలిపోకబ్బా...సూడటానికి ఆల్రెడీ పిచ్చోడి మాదిరి ఉంటావ్... గీ ఎర్రి కూతలు నీకెందుకబ్బీ ..హీరో పేర్లు మేం పెట్టమని అడగలే...గిక్కడ రౌడిగాళ్ళకి మా పేర్లు పెట్టమని అడగలే...పౌరుషం అంటేనే రెడ్డి అని చెప్పడానికి బోయి తొక్కలో కాలేసింద్రులే గానీ, కత్తికి లేదు...కండకి లేని దురద నీకేందుకబ్బా...నీ తో(పీ)క కోసేవాడు లేక గానీ, నీకు తీయొచ్చిన నీలి సిత్రాలేదో తీసుకు దొబ్బు...మద్దె మద్యెల ఖాళీ చేసుకొని ట్విట్టర్‌లో పిత్తడం ఎందుకో..మాతో తలంటించుకోవడం ఎందుకో తెలియదు గానీ, గణేష అబ్బీ నీకో తూరి నిజం చెప్తా ఇంటావా..? మొన్న సునిషిత్ అంట ఎవరో ఆయన ఛాన్సులన్నీ నువ్వే దొబ్బేసావ్ అంటగా...చెప్పుకొని బాధపడుతుండలే...ఇచ్చేయ్ అబ్బీ...మీ తమ్ముడే కదా... పక్కపక్క వార్డ్ లే అంటగా...ఎర్రగడ్డల... ❈

# సాయుధ పోరాటంలో రెడ్లు

## " నర్రా బాలసిద్దా రెడ్డి "

ఉండేళ్లకు ఎదురునిలవాలంటే సాహసానికి స్నేహితుడై ఉండాలి. తోడేళ్లను తరిమికొట్టాలంటే ధైర్యానికి చుట్టరికమై ఉండాలి. అవును...కాలాంతకులపై కదం తొక్కాలంటే తానే ఒక ఆయుధమై ఉండాలి..అతడు.... వేల చేతులు చాచిన చీకట్లను చీల్చి చెండాడిన మహోజ్వల స్వప్నం – నర్రా బాలసిద్దారెడ్డి....

### వివరాల్లోకి వెళ్తే...

మెదక్ జిల్లా కొండపాక మండలం బందారం గ్రామానికి చెందిన సిద్దారెడ్డి..రాజమ్మ దంపతులకు 1928 లో బాల సిద్దారెడ్డి జన్మించాడు. వీరిది వ్యవసాయక రైతు కుటుంబం. వీరు జన్మించే నాటికి తెలంగాణ నిజాం చీకటి పాలనలో మగ్గుతున్నది. పెత్తందారీ వ్యవస్థ గ్రామాలపై కొరడాలు ఝులిపిస్తున్నది.

ఒకవైపు భారత స్వాతంత్ర్య పోరాటం వీరుల స్ఫూర్తి పంచుతూ....మరోవైపు తెలంగాణ వెనకబాటు తనం అస్తిత్వానికి ఆత్మగౌరవ పాఠాలు నేర్పుతూ...సమాజంలో ఒక నవ శకానికి నాంది పలుకుతున్న కాలం బాల సిద్దారెడ్డి బాల్యం!

ఈ క్రమంలో యుక్త వయసు వచ్చేనాటికి ఒక ధ్యేయం అతడిలో రూపు దాల్చింది.అదే.. సమరోత్సాహం!

### రజాకార్ ఆగడాలు,– గ్రామరక్షణ దళం

1947 – 1948 కాలం తెలంగాణను చిగురుటాకులా వణికించింది. రజాకార్ వ్యవస్థ గ్రామాలపై పంజా విసురుతూ వికృత విహారంతో అట్టుడికించడం మొదలయ్యింది. పండించిన ధాన్యానికి భద్రత లేదు. స్త్రీల మాన ప్రాణాలకు రక్షణ లేదు. పసి పిల్లలకు భవిష్యత్తు భరోసా లేదు. ఎటు చూసినా రజాకార్ కరాళ కేళి... విలయ తాండవం...!

ఈ పరిస్థితుల్లో బందారం గ్రామంలో ఒక గ్రామ రక్షణ పుట్టుకొచ్చింది. రజాకార్ శక్తుల నుండి అన్నివిధాలా గ్రామాన్ని రక్షించడం కోసం యువత నడుం బిగించింది. దళమై దాష్టికాలను అడ్డుకోవడం కోసం ఎదురు నిలిచింది. ఈ దళాన్ని ముందుండి నడిపించిన పద్దెనిమిదేళ్ల యువకుడు.... నర్రా బాలసిద్దారెడ్డి.

### చుట్టు పక్కల గ్రామాలకు భద్రత

బందారం గ్రామంలో ఆవిర్భవించిన గ్రామ రక్షణ దళం క్రమంగా చుట్టుపక్కల పది గ్రామాల వరకు పనిచేయడం మొదలెట్టింది.

ఆయా గ్రామాల యువకులు కూడా బందారం దళానికి వెన్నుదన్నుగా నిలబడ సాగారు. ఈ క్రమంలో దళం శక్తి పెరిగింది. కానీ ఆయుధ శక్తి తగినంతగా లేదు. వడిసెల రాళ్లు, గుత్పలు, కర్రలు, దళం ఆయుధాలుగా ఉన్నాయి. అప్పటికే రజాకార్ల వద్ద నాటు తుపాకులతో పాటుగా ఆధునిక ఆయుధాలు ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో రజాకార్లను ఎదుర్కొని నిలబడాలంటే సిద్దారెడ్డి దళానికి ఆయుధాలు తప్పనిసరిగా అవసరం అయ్యింది.

ఇందుకు బందారం గ్రామంలో కమ్మరి వీరయ్య సిద్దారెడ్డి దళానికి సహకారం అందించాడు. రహస్యంగా నాటు తుపాకులు తయారు చేసి అందించాడు.

## దళాన్ని బలోపేతం చేసిన ఘనత

రజాకార్లకు వ్యతిరేకంగా గ్రామ దళాన్ని నడిపించడం అంటే ప్రాణాలపై ఆశ వదులుకుని సమరంలోకి దిగడమే. ఎప్పుడు ఎవ్వరు ఏ దిశ నుండి దాడులు నిర్వహిస్తారో తెలియదు.

క్షణ క్షణం అప్రమత్తతే జీవితం. ఈ పరిస్థితుల్లో దళం బలోపేతం కోసం గ్రామాల్లో యువతను సిద్ధం చేయడం, దాడులు తిప్పికొట్టడంలో శిక్షణ ఇవ్వడం, రజాకార్లను పసిగట్టి సమాచారం చేరవేయడం, ఎత్తుగడల్లో యువతతో పాటుగా మహిళల సహకారాన్ని తీసుకోవడం, వంటి బాధ్యతలను ఆదేశించడంలోనే కాదు, నిర్వహించడంలోనూ బాలసిద్దారెడ్డి అవిశ్రాంతంగా శ్రమించాడు.

## కమ్యూనిస్టు పార్టీ ప్రభావం

తెలంగాణ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టులు, ఆర్యసమాజ్ వర్గాలు, కాంగ్రెస్ శ్రేణులు ఎవ్వరి దారుల్లో వారు తమ పోరాటాన్ని కొనసాగించి రజాకార్లను ఎదుర్కొన్నారు. ఈ క్రమంలో బాలసిద్దారెడ్డి కమ్యూనిస్ట్ ప్రభావంతో పోరాటం నడిపించాడు.

నిజాం నిరంకుశ పాలనను వ్యతిరేకిస్తూ రజాకార్లను తుదముట్టించడమే లక్ష్యంగా .....భైరాన్ పల్లి సంఘటన ప్రేరణగా.....తెగించి ఉద్యమంలో పాల్గొన్నసిద్దిపేట - సిరిసిల్ల దళం నాయకుడు ఎడ్ల గురువారెడ్డి సహచర్యంలో బాల సిద్దారెడ్డి పోరాట పాఠాలు అభ్యసించాడు.

కొలనుపాక కొదమసింహాలు ఆరుట్ల సోదరులతోనూ బాల సిద్దారెడ్డి సైద్దాంతిక సంబంధ బాంధవ్యాలు కలిగి ఉన్నాడు..

భైరాన్ పల్లి, బెక్కల్లు,కూటిగల్లు ఘటనలు బాల సిద్దారెడ్డికి ప్రేరణనందించాయి.

## భూ పంపిణీ

అంటరాని తనం, వెనకబాటు తనం, పేదరికం, ఇవన్నీ ఆనాటి సమాజంలో తీవ్రంగా ప్రబలి ఉన్న సామాజిక రుగ్మతలు. ఈ పరిస్థితుల్లో ఉద్యమం సాగించి, పేదలకు..హరిజనులకు భూమి పంపకాలు చేయించాడు. ఇది వారి ఉద్యమ జీవితంలో ఉదాత్తమైన ఘటన.

ప్రభుత్వ బాంచరాయి భూములు రెండు వందల ఎకరాలను తన పర్యవేక్షణలో హరిజనులకు పంచిపెట్టడం ద్వారా ఎందరో అట్టడుగు జీవితాలకు ఆసరా దొరికిందని వేరే చెప్పక్కరలేదు.

## కుటుంబం

బాల సిద్దారెడ్డి భార్య రత్నమాల. అందరూ రత్నమ్మ అని పిలిచేవాళ్ళు. ఈ దంపతులకు ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె.

దళం నడిపించడంలో బాలసిద్దారెడ్డి తెలివి తేటలు ఎదురులేనివి. చూస్తే......ఒక్క ఆలోచనతో వందమందిని కదిలించే బాలసిద్దారెడ్డి అస్సలు చదువుకోలేదు. పోరాటం తర్వాత పార్టీ ప్రోత్సాహం తో విశ్రాంత ఉద్యోగి నర్సింహులు సహకారం తో చదవటం,రాయటం నేర్చుకున్నాడు

తాను పెద్దగా చదువుకోకపోయినా - "" పుస్తకాలు చదవడం మాత్రమే కాదు.. పుస్తకాలు రాయాలి కూడా "" అంటూ ఎందరినో సాహిత్యం వైపు ప్రేరేపించిన ఘనత బాలసిద్దారెడ్డి సొంతం. వీరి మాటలని ఆదర్శంగా తీసుకుని తెలంగాణ బతుకు చిత్రాలను యథాతతంగా మాగాణాల్లో చిత్రీకరించిన రచయితల్లో వీరి కుమారుడు నందిని సిధారెడ్డి

ఒకరు కావడం విశేషం.. కవి రచయిత, సామాజిక ఉద్యమకారుడు. తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి అధ్యక్షుడు,""నాగేటి సాల్లల్ల నా తెలంగాణ.. నా తెలంగాణ"" అంటూ తెలంగాణ ఆర్తిని...ఆకాంక్షను... సంస్కృతిని ప్రపంచానికి చాటి చెప్పిన దార్శనికుడు –నందిని సిద్ధారెడ్డి గారి గురించి ఈ సందర్భంగా ప్రత్యేకంగా పరిచయం అవసరం లేదు.

## కాలధర్మం

తాను అడుగు ముందుకు వేసి అందరిని ముందుకు నడిపించి..తాను ప్రాణాలకు తెగించి అందరి ప్రాణాలకు తాను అడ్డుగా నిలిచి..అదర్శంగా అందరివాడుగా జీవించినంత కాలం నిండుగా నిరాడంబరంగా బతికిన నర్రా బాలసిద్దారెడ్డిరులేనివి. చూస్తే......ఒక్క ఆలోచనతో వందమందిని కదిలించే బాలసిద్దారెడ్డి అస్సలు చదువుకోలేదు. పోరాటం తర్వాత పార్టీ ప్రోత్సాహంతో విశ్రాంత ఉద్యోగి నర్సింహులు సహకారంతో చదవటం,రాయటం నేర్చుకున్నాడు

తాను పెద్దగా చదువుకోకపోయినా – పుస్తకాలు చదవడం మాత్రమే కాదు.. పుస్తకాలు రాయాలి కూడా "" అంటూ ఎందరినో సాహిత్యం వైపు ప్రేరేపించిన ఘనత బాలసిద్దారెడ్డి సొంతం. వీరి మాటలని ఆదర్శంగా తీసుకుని తెలంగాణ బతుకు చిత్రాలను యథాతతంగా మాగాణాల్లో చిత్రీకరించిన రచయితల్లో వీరి కుమారుడు నందిని సిధారెడ్డి ఒకరు కావడం విశేషం.. జీవించినంత కాలం నిండుగా నిరాడంబరంగా బతికినయోధుడు బాల సిద్దారెడ్డి 2011 లో ఈ ప్రపంచంతో సెలవు తీసుకున్నాడు.జీవించినంత కాలం నిండుగా నిరాడంబరంగా బతికినయోధుడు బాల సిద్దారెడ్డి 2011లో ఈ ప్రపంచంతో సెలవు తీసుకున్నాడు.

### ఆరు దశాబ్దాల చిత్రకారుడు
# పాకాల తిరుమల్ రెడ్డి

పాకాల తిరుమల్ రెడ్డి (జనవరి 4, 1915) చిత్రకళారంగంలో పి.టి.రెడ్డిగా చిరపరిచితుడు. అంతర్జాతీయ ఖ్యాతినార్జించిన చిత్రకారుల్లో పి.టి.రెడ్డి ముఖ్యుడు. ఆరు దశాబ్దాలుగా చిత్రకళారంగంలో అలుపెరుగని కృషి చేసిన మహనీయుడు ఆయన. మరణించే వరకు కుంచెలను రంగరించిన తెలంగాణ చిత్రకారుడాయన.

కరీంనగర్ జిల్లా అన్నారం గ్రామంలో 1915, జనవరి 4 న జన్మించాడు. 1942లో బొంబాయి సర్ జె.జె.స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ నుంచి చిత్రకళల మొదటి ర్యాంకుతో డిప్లొమా పొందాడు. దేశంలోని అన్ని ముఖ్య పట్టణాల లోనే కాక ఆస్ట్రేలియా, యు.కె, జపాన్, పశ్చిమ జర్మనీ తదితర విదేశాల్లో సైతం చిత్రకళాప్రదర్శనలు నిర్వహించాడు.

తనతో భావ సారూప్యత కలిగిన నాటి యువ చిత్రకారులు మాజిద్, ఎం. ఏ. భోస్లే, బాప్టిస్టా, ఎం.వి, కులకర్ణిలతో కలిసి "ది కాంటెంపరరీ గ్రూప్ ఆఫ్ పైంటర్స్" అనే సంస్థను కూడా స్థాపించి నిరంతరం చిత్రకళా కార్యక్రమాలను నిర్వహించేవాడు.

ఆంధ్రప్రదేశ్ లలితకళా అకాడమీ విశిష్ట సభ్యునిగా, కార్యదర్శిగా, అధ్యక్షుడిగా అనేక హోదాల్లో పనిచేసాడు. అత్యంత ప్రతిష్ఠాత్మకమైన అవార్డులెన్నో అందుకున్నాడు.

హైదరాబాదు నారాయణ గూడ లోని తన నివాసాన్ని ఒక పెద్ద చిత్రకళా ప్రదర్శనా నిలయంగా తీర్చిదిద్దిన పి.టి.రెడ్డి చిరస్మరణీయుడు. తెలంగాణ జీవితం, ఘర్షణ, పల్లెటూరు రైతు, చిక్కిన స్త్రీ, ఆందోళనలు

**( మిగిలిన భాగం 37వ, పేజీలో )**

# పేదలంటే కొన్ని కులాలు కాదు. కోట్లాదిమంది ప్రజలు!



ఈ కింది ఉన్న మహిళ, నల్గొండ జిల్లా చండూర్ ప్రాంతానికి చెందినవారు.నిరుపేద రెడ్డి కుటుంబం. బతుకు కోసం హైదరాబాద్ వచ్చి, కర్మన్ ఘాట్ ప్రాంతంలో ఒక ఇంటిమెట్ల కింది చిన్న స్థలంలో "జొన్న రొట్టెలు" తయారు చేస్తూ ఆ కుటుంబం బతుకుతున్నారు.

ఈ జొన్నరొట్టెలతో ఆ కుటుంబ పిల్లల విద్యా, వైద్యం, జీవన ప్రమాణాలు ఎలా ఉంటాయో ఆలోచించండి? పిల్లల విద్యకు లక్షలు, కోవిడ్ లాంటి ఈ పరిస్థితి లో వైద్యానికి లక్షలు ఈ కుటుంబం ...ఈ ఆదాయంతో భరించగలదా? ఈ అగ్రకుల పేద రెడ్డి కుటుంబాన్ని ఆదుకోడానికి ఏ ప్రభుత్వ పథకం ఉందో చెప్పగలరా? ఎన్నేళ్ళు ఇలా బతుకు...

ప్రభుత్వమా... పేదరికం అనేది వ్యక్తులు, కుటుంబాలకు చెందిన సమస్య. కానీ మీరు పేదరికాన్ని కులాల కొలమానంగా తీసుకుంటే ,దేశంలో ఎట్లా పేదరికాన్ని రూపుమాపుతారు?

మారిన గ్లోబలైజేషన్ లో ప్రతికులంలో ధనవంతులు మరింత ధనవంతులుగా మారుతున్నారు. పేదలు మరింత పేదలుగా మారుతున్నారు. కులాల ప్రకారం పేదరికాన్ని లెక్కగట్టడం అశాస్త్రీయం.

ఇలాంటి పద్ధతిలో పేదరికాన్ని లెక్కిస్తే దేశం ఎప్పటికీ అభివృద్ధి చెందదు. మీరనుకుంటున్న బంగారు తెలంగాణగా మారదు...విశ్వగురుగా మారదు. ప్రతి వ్యక్తి స్వయం సమృద్ధి సాధించేవిధంగా మీ ఆర్థికవిధానాలు, ప్రభుత్వ విధానాలు మార్చండి. భారత్‌ని విశ్వగురుగా నిలపండి. కులాల ప్రాతిపదికన పేదరికాన్ని లెక్కిస్తూపోతే... వేల కోట్లకు పడగలెత్తిన వాడు కూడా రిజర్వేషన్ ఫలితాలను అనుభవిస్తూ.. ప్రతి ప్రభుత్వ పథకాన్ని వినియోగించుకొని లబ్ధి పొందుతూ...అబ్బో... రెడ్డి దొరలు మీకేందయ్యో అని, నోసటితో వెక్కిరిస్తూ... మా రెడ్డి తోకలను చూసి వెర్రినవ్వులు నవ్వుతాడు.

ఇలా... పోనివ్వమని మన బ్రతుకేదో బ్రతుకుతుంటే.. ఓరి వేర్రినాగన్నా...నువ్వు రౌడి రెడ్డివని, మా మేము ట్యాక్సుల రూపంలో , ఫీజుల రూపంలో చెల్లిస్తుంటే మేము అందించిన ఆర్థికసాయంతో నిలబడిన మీరా మమ్ములను విలన్లను చేసి నిలిపేది?

మీకు తెలుసో తెలియదో కానీ, పల్లెల్లో ఇప్పటికి కూడా రెడ్లను చాలా గౌరవంతో పిలిచేవాళ్ళు ఉంటారు. వాళ్ళలోనే మాలో విలనిజాన్ని చూసి జంకుతూ...మమ్ముల్ని వెలివేసి బ్రతికే వాళ్ళు ఉన్నారు. ❊

# వివక్ష ఎదుర్కొంటుంది ఎవరు...?

సామాజిక వివక్ష పోయింది,ఆర్థిక వివక్ష వచ్చింది! కాలం చెల్లిన వాదనలు, విధానాలు మానండి. పేదరికం ప్రాతిపదికన ఆర్థికవిధానాలు ,ప్రభుత్వ విదానాలు మార్చండి.




ఈ చిత్రంలో ఉన్న "టీ స్టాల్ ', శివం , ఉస్మానియా యూనివర్సిటీరోడ్డులో ఒక ఫుట్ పాత్ పై , బస్ స్టాప్ దగ్గర ఉంది.

ఈ స్టాల్ మెదక్ జిల్లా, నారాయణ్ ఖేడ్ ప్రాంతానికి చెందిన నిరు పేద రెడ్డి కుటుంబానికి చెందిన ఒక తల్లి, ఆమె యువకుడైన కుమారుడు నడుపుతున్నారు.

అక్కడికి రోడ్డుపై ఆటోలు నడిపివారు ఎక్కువగా వచ్చి టీ తాగుతారు. ఒకప్పుడు అగ్రకులాలు హోటళ్లలో రెండు గ్లాస్ ల విధానంతో మమ్ములని వివక్ష కి గురి చేశారని, కొన్ని సామాజిక వర్గాలు వాదించే వారు ,ఇప్పటికి వాదిస్తున్న విషయాన్ని గుర్తుచేస్తున్నాను.

అటువంటి అగ్రకులంలోని రెడ్డి కుటుంబానికి చెందిన వ్యక్తులు బతుకుకోసం ఈ చిత్రంలో ఆటోవాలాలకి చాయ్ అందిస్తూ.. స్వయంగా వారి గ్లాస్ లు కదుగుతున్నారు.

ఈ వృత్తిని నేను తప్పుపట్టడం లేదు, ఆత్మవిశ్వాసంతో బతుకుతున్న వీరిని అభినందిస్తున్నాను. కానీ వీరు ఎంత దారుణస్థితి లో ఉంటే వీరు ఇక్కడ చాయ్ అమ్ముకుంటుండొచ్చు? వీరు చాయ్ అమ్ముకుంటుంన్నందుకు వీరిని వారు బంధువులు, గ్రామస్తులు ఎంత చులకన మాట్లాడుకుంటుండొచ్చు? అయిన ఆ కులస్తుల నుండి సహకారం అందదు.

ప్రభుత్వం నుండి ఎటువంటి ఆర్థిక సహకారం అందదు? మరి ఇలాంటి వేలాది పేద రెడ్డి కుటుంబాలను ఆదుకునేది ఎవరూ? రాజ్యానిది బాధ్యత కాదా.....? ప్రజల ఆలోచన విధానాలు, ప్రభుత్వపాలన విదానాలు,ఆర్థిక విధానాలు మారాల్సిన అవసరం లేదా? దేశంపై భక్తి, ప్రజలపై ప్రేమ, అంబేద్కర్ పై అభిమానం ఉన్న ప్రతి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి ఆలోచించాల్సిన సమయం...! ❉

# గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రత్యేక వ్యాసం

భారతదేశ చరిత్రలో జనవరి 26, 1950వ సంవత్సరం భారతీయులందరం గుర్తు పెట్టుకోవాల్సిన అతి ముఖ్యమైన రోజు. 200 సంవత్సరాలపాటు బ్రిటీష్‌వారి పరిపాలనలో మగ్గిన మన దేశానికి మన దేశానికి ఆగస్టు 15, 1947న స్వాతంత్ర్యం వచ్చింది.

అప్పటివరకూ మనదేశ పరిపాలనా విధానం పూర్తిగా బ్రిటీష్ రాజ్యాంగం ప్రకారం జరిగేది. వారిని మనదేశం నుంచి వెళ్లగొట్టిన తరువాత మన దేశాన్ని మనమే పరిపాలించుకునేందుకు ఒక రాజ్యాంగాన్ని తయారు చేసుకోవాల్సి వచ్చింది.

1950, జనవరి 26న రాజ్యాంగం నిర్మించబడి, డాక్టర్ బాబూ రాజేంద్ర ప్రసాద్ మొట్టమొదటి రాష్ట్రపతిగా, భారతదేశం పూర్తి గణతంత్ర దేశం అయ్యింది.

ఆరోజు నుంచి భారతదేశంపూర్తిగాప్రజా ప్రభుత్వంగా రూపుదిద్దుకుంది. గణతంత్రరాజ్యం అంటే.. ప్రజలే ప్రభుత్వము, ప్రభుత్వమే ప్రజలు అర్థం.


కాగా..స్వాతంత్ర్యం వచ్చిన తరువాత భారత రాజ్యాంగాన్ని తయారు చేసేందుకు ఎంతోమంది మేధావులు, ఎన్నో దేశాల రాజ్యాంగాలను పరిశీలించారు.


ఎన్నో రకాల అంశాలతో చాలాకాలంపాటు రాజ్యాంగ ఏర్పాటుకు కృషిచేసి రూపొందించారు. రాజ్యాంగాన్ని తయారు చేసేందుకు డాక్టర్ బాబూ రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షతన రాజ్యాంగ పరిషత్‌ను ఏర్పాటు చేశారు.

**1947 ఆగస్టు 29న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఛైర్మన్‌గా రాజ్యాంగ ముసాయిదా కమిటీ ఏర్పాటయ్యింది. అనేక సవరణల అనంతరం 1949 నవంబరు 26న భారత రాజ్యాంగాన్ని రాజ్యాంగ పరిషత్ ఆమోదించింది.**

**రెండు సంవత్సరాల, 11 నెలల, 18 రోజుల కాలంలో పూర్తి చేసిన భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగంగా గుర్తింపు పొందింది.**

ఇలా తయారైన రాజ్యాంగాన్ని 1950 జనవరి




భారత రాజ్యాంగ ప్రవేశికలో ఉన్న ఈక్వాలిటీ సాధించడానికే...ఈ రిజర్వేషన్ల పేరుతో ఈ వెలివేత

26వ తేదీ నుంచి అమలుజరిపారు. ఆనాటి నుంచి భారతదేశము "సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర" రాజ్యంగా అవతరించబడింది. అప్పటినుంచి ఈరోజును గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటున్నాము.

ముఖ్యంగా మనదేశ రాజధాని ఢిల్లీ నగరంలో భారత రాష్ట్రపతి ఆధ్వర్యంలో ఈ గణతంత్ర వేడుకలు అత్యంత వైభవంగా జరుగుతాయి.

ముందుగా రాష్ట్రపతి దేశం కోసం ప్రాణాలర్పించిన నాయకుల గురించి ప్రసంగిస్తారు. ఆ తరువాత వివిధ రంగాలలో నిష్ణాతులైన విద్యార్థులకు పతకాలను అందజేస్తారు.

అదే విధంగా ఈ రోజును పురస్కరించుకుని దేశ రాజధానిలోనూ, రాష్ట్ర రాజధానుల్లోనూ గొప్ప గొప్ప పెరేడ్‌లను నిర్వహిస్తారు. అనేక పాఠశాలల నుంచి వేలాదిమంది విద్యార్థులు ఈ పెరేడ్‌లలో పాల్గొంటారు.

దేశ రాజధాని న్యూఢిల్లీలోనే కాకుండా.. ఆయా రాష్ట్ర రాజధానుల్లోనూ, ప్రతి ఒక్క ఊరిలోనూ, ప్రతి ఒక్క పాఠశాలలోనూ జనవరి 26ను పురస్కరించుకుని జాతీయ జెండాను ఎగురవేసి వందనం చేస్తారు.

ఈ సందర్భంగా భారతదేశ స్వాతంత్ర్యానికి కృషి చేసిన అమరవీరుల త్యాగఫలాలను కొనియాడుతూ, వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని ప్రతి ఒక్కరూ ప్రతిజ్ఞ చేస్తారు.

గడిచిన ఏడేళ్లలో దేశ పరిపాలనకు సంబంధించి విధానపరమైన మార్పులెన్నో చేసిన మోదీ సర్కార్ ఇప్పుడు జాతీయ పండుగల విషయంలోనూ సంచలన నిర్ణయం తీసుకుంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న భారతీయులు కుల,మతాలకు అతీతంగా జరుపుకొనే జాతీయ పండుగలు.. ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం, జనవరి 26 గణతంత్ర దినోత్సవం. ఈ రెండు సందర్భాల్లో ప్రపంచ దేశాల్లోని భారత రాయబార కార్యాలయాలు, ఎన్నారై సమూహాలు వేడుకలు నిర్వహిస్తుండటం తెలిసిందే.

కాగా, గణతంత్ర వేడుకలకు సంబంధించి ఈ ఏడాది నుంచి సరికొత్త విధానం అమల్లోకి రానుంది. దీనికి సంబంధించి కేంద్ర ప్రభుత్వ అధికార వర్గాలు కీలక విషయాలను వెల్లడించాయి..


ఈ ఏడాది నుంచి భారత గణతంత్రవేడుకలు జనవరి 23 నుంచే ప్రారంభం కానున్నాయి. జనవరి 24న నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి పురస్కరించుకొని ముందుగానే గణతంత్ర వేడుకలు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి.

ఈ(2022) ఏడాది నుంచి ప్రతి సంవత్సరం జనవరి23 నుంచే రిపబ్లిక్‌డే వేడుకలను నిర్వహించనున్నారు.

భారత చరిత్ర, సంస్కృతికి సంబంధించిన ముఖ్యమైన అంశాలను స్మరించుకోవడంపై ప్రధాని మోదీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం నిర్ణయించినట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. ఇందులో భాగంగా సుభాష్ చంద్రబోస్ జయంతిని పరాక్రమ్ దివాస్‌గా జరుపుకోవాలని నిర్ణయించింది.

ఇప్పటికే ఆగస్టు 14న దేశ విభజన సంస్మరణ దినోత్సవంగానూ, అక్టోబర్ 31న సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని జాతీయ ఐక్యత దివాస్‌గా ప్రభుత్వం నిర్వహిస్తోంది.

కాగా, దేశంలో కొవిడ్ వ్యాప్తి నేపథ్యంలో ఢిల్లీలో ఈనెల 26న జరిగే గణతంత్ర వేడుకలకు కేవలం 24 వేల మందికి అనుమతి ఇవ్వనున్నట్లు కేంద్రం



వెల్లడించింది. కరోనాకు ముందు 2020లో జరిగిన రిపబ్లిక్ వేడుకల్లో దాదాపు లక్షా 25 వేల మంది పాల్గొన్నారు. గతేడాది కొవిడ్ నిబంధనల మధ్య 25 వేల మందిని అనుమతించినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

## 1950లో మొదటి గణతంత్ర వేడుకలు

1950 జనవరి 26న పురానా ఖిలా ఎదుట ఉన్న బ్రిటిష్ స్టేడియంలో రిపబ్లిక్ డే పెరేడ్ జరిగింది. డా. రాజేంద్ర ప్రసాద్ మొదటి రాష్ట్రపతిగా ప్రమాణ స్వీకారం చేశారు. జవహర్‌లాల్ నెహ్రూ, సి.రాజగోపాలాచారి అక్కడే ఉన్నారు.

ఆ ఉదయం.. ఆ స్టేడియంలో మువ్వన్నెల జాతీయ జెండాను ఎగురవేశారు. ఆ తర్వాత పెరేడ్ ప్రారంభమయ్యింది. గాల్లోకి పేల్చిన తుపాకీ చప్పుళు ఆ ప్రాంతమంతా ప్రతిధ్వనించాయి.

చివరి బ్రిటిష్ వైస్రాయ్ లార్డ్ లూయిస్ మౌంట్‌బాటన్ నుంచి గవర్నర్ జనరల్ బాధ్యతలను సి.రాజగోపాలాచారి అప్పటికే స్వీకరించి ఉన్నారు.

వీదేశీ పాలన పూర్తిగా అంతరించిపోయి, అధికారాన్ని అప్పగించిన గురుతులే రిపబ్లిక్ డే! స్వతంత్ర దేశంగా పురుడుపోసుకుని ప్రపంచ దేశాల కూటమిలో సంపూర్ణ స్వతంత్ర దేశంగా భారత్ చేరింది. అప్పటికే అంతర్ధానమైన నేతాజీ సుభాస్ చంద్రబోస్ 'ఢిల్లీ చలో' పిలుపునిస్తూ రిపబ్లిక్ డే వేడుకల్లో తిరిగి ప్రత్యక్షమవుతారన్న వార్తలు దావానంలా వ్యాపించాయి.


అప్పటికి రెండేళ్ల ముందే మహాత్మ గాంధీ మరణించారు. రిపబ్లిక్ వేడుకల్లో ఆయన లేకపోవడం లోటుగా కనిపించింది. ఇప్పుడు జరుపుతున్నంత ఆర్భాటంగా ఆనాటి రిపబ్లిక్ డే వేడుకలు జరగలేదు. కానీ అప్పటికి ఆ వేడుకలు కూడా బ్రహ్మాండంగానే జరిగాయని చెప్పుకోవాలి. రిపబ్లిక్ వేడుకల్లో నేవీ, ఎయిర్ ఫోర్స్, సైనిక దళాలు పాల్గొన్నాయి కానీ రాష్ట్ర ప్రభుత్వాల శకటాలు ఆనాడు లేవు.

ఇప్పటిలా న్యూ ఢిల్లీ, ఎర్రకోటల మీదుగా పెరేడ్ సాగలేదు. ఆనాటి పెరేడ్ మొత్తం ఆ స్టేడియానికే పరిమితమైంది. కానీ 1951 నుంచి పెరేడ్ ఒక ప్రాంతానికే పరిమితం కాలేదు.మొట్టమొదటి భారత సైన్యాధిపతి కరియప్ప. ఈయన బ్రిటిష్ ప్రభుత్వంలో కూడా ఎంతో గౌరవం, కీర్తి సంపాదించిన వ్యక్తి.

"ఈరోజు నాకు, మీకు, మనతో పాటు మన కుక్కలకు కూడా స్వాతంత్ర్యం వచ్చింది" అంటూ సైనికాధిపతి కరియప్ప బారత సైన్యాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. కరియప్ప ప్రసంగం. అక్కడివారిలో ఆనందం, ఉత్సాహాన్ని నింపాయి.

ఇప్పటికీ నాకు గుర్తే. రిపబ్లిక్ డే సందర్భంగా జామా మసీద్ సమీపంలోని ఓ హోటల్ యజమాని అందరికీ స్వీట్లు పంచాడు. ఆ స్వీట్ల రుచి నాకింకా గుర్తుంది. అవి మహాద్భుతంగా ఉన్నాయి.

చాందినీ చౌక్‌ను అందంగా ముస్తాబు చేశారు. వీధుల నిండా ప్రజలు. వారి చేతుల్లో చిన్నచిన్న జాతీయ జెండాలు. వారంతా చాలా ఉత్సాహంగా కనిపించారు. ఎక్కడచూసినా బంతిపూలహారాలు. పూల వ్యాపారులు ఆ ప్రాంతమంతా రోజా పూలను చల్లారు. ఒకరికొకరు పువ్వులు ఇచ్చిపుచ్చుకుని శుభాకాంక్షలు చెప్పుకున్నారు.



# అపర భగీరథుడు ఏరాసు అయ్యపురెడ్డి

అయ్యపురెడ్డి గారు కర్నూలు జిల్లాలో గల దిగరేవుల అనే చిన్న గ్రామంలో ఏరాసు తిరుపంరెడ్డి గారికి జన్మించారు. భూస్వామ్య కుటుంబం. రాజకీయ కుటుంబం. చిన్నప్పటి నుండి తెలివిగలవాడు. చదువంటే ఇష్టం. అఖండమైన జ్ఞాపకశక్తిపరుడు.

కర్నూలు మునిసిపల్ హైస్కూలులో యస్.యస్.యల్.సి., వరకు చదివాడు. జిల్లా వను వచ్చాడు. ఇంటర్మీడియెట్, బి.ఎ. అనంతపురంలో చదివాడు. క్లాసులో ఎప్పుడూ మొదటివాడే. లా కోర్సు మద్రాసులో చదివాడు. డిస్టింక్షన్లో పాసయాడు.

థర్డ్ ఫారం నుంచి రాజకీయాలంటే ఆసక్తిగా వుండేవాడు. విద్యార్థి నాయకుడిగా రాజకీయాల్లో పాల్గొన్నాడు. గాధీగా ఉన్నాసాలకు ఆకర్షితుడైనాడు. 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని జైలుకెళ్ళాడు.

1946లో న్యాయవాది వట్టా వుచ్చుకొని కర్నూలు జిల్లా కోర్టులో ప్రాక్టీసు మొదలు పెట్టాడు .

1947లో కాచూక్షమ్మతో వివాహమైంది. ఆమె అన్నివిధాల సహకారం అందించింది.

1955లో కాంగ్రెస్ తరఫున సోషలిస్టు పార్టీ నిర్వహించాడు. ప్రకాశం మంత్రివర్గం వడిపోయింది. ఉప ఎన్నికలొచ్చాయి. కర్నూలు జిల్లాలోని నందికొట్కూరు నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రముఖ కమ్యూనిస్ట్ నేత చంద్ర వుల్లారెడ్డిపై పోటీచేసి గెలిచాడు. అవుడు అయ్యవరెడ్డి వయసు 32 సంవత్సరాలు. బెజవాడ గోపాలరెడ్డి, నీలం సంజీవరెడ్డి, కళా వెంకట్రావు వగైరా హేమాహేమీలున్న నమయమది. గ్రామాలలో వర్యటించి ప్రజా నమస్యలపై ఎక్కువ శ్రద్ధ చూపాడు.

1-11-1956 మొదటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి నీలం సంజీవరెడ్డి ముఖ్యమంత్రి. అయ్యదేవర కాళేశ్వరరావు స్పీకరు. అవుడు ప్రభుత్వం తరవున గవర్నర్ కి “మోషన్ ఆఫ్ థాంక్స్” మూవ్ చేసేటంతటి గొప్ప అదృష్టం పొందాడు.

1962లో మళ్ళీ చంద్ర పుల్లారెడ్డిని ఓడించి ఆంధ్రప్రదేశ్ శాసనసభకు ఎన్నికైనాడు. తన నియోజకవర్గంలో విద్యుత్, రోడ్లు, స్కూళ్ళు, రవాణా సౌకర్యాలు తెచ్చాడు. అయ్యవురెడ్డి జవహర్‌లాల్ నెహ్రూకు ప్రీతిపాత్రుడు. 1956లో, 1962లో ఎన్నికల ప్రచారానికి నెహ్రూ తన నియోజకవర్గానికి వచ్చి ప్రచారం చేశాడు.

శ్రీశైలం ప్రాజెక్టు కోసం అహరహం పనిచేసి 1963లో నెహ్రూగారిని పిలిచి శంకుస్థాపన చేయించిన వారిలో ముఖ్యుడు.

1967 ఎన్నికలలో ఓడిపోయి 1972లో తిరిగి ఏకగ్రీవంగా ఎన్నికైనాడు. అవుడు పి.వి. నరసింహారావుగారు ముఖ్యమంత్రి. ప్రత్యేకాంధ్ర ఉద్యమం వచ్చింది. పి.వి. ప్రభుత్వాన్ని దించి రాష్ట్రపతి పాలన పెట్టారు.

అవుడు అయ్యావురెడ్డి ము వదిమంది నాయకులను కలుపుకొని ఢిల్లీకి పోయి ఆంధ్రను విడదీయొద్దని, ప్రధానమంత్రి ఇందిరాగాంధీని, రాష్ట్రపతి వి.వి.గిరిని, హోం మంత్రి దీక్షిత్ గారిని కలిసి అనుకూలమైన మాట తీసుకున్నారు. తండ్రికి వలెనే ఇందిరాగాధీకి కూడ అయ్యవురెడ్డి ఇష్టుడు.

**(తరువాత భాగం 65 వ పేజీ )**

# రెడ్ల పాలనలో మునగాల సంస్థాన చరిత్ర

ఈ సంస్థానం కృష్ణా, నల్లగొండ జిల్లాల సరిహద్దుల్లో ఉంది. దీనికి మరో వైపు ఖమ్మం జిల్లా సరిహద్దుగా ఉంది. ఈ పరగణాలో 40 గ్రామాలు ఉండేవి.

ఈ పరగణాను జమిందారీ అని, సంస్థానమని కూడా వ్యవహరించేవారు. దీని రాజధాని నడిగూడెం. ఈ సంస్థానం 1766కు ముందు తెలంగాణలో భాగంగా ఉండేది. తర్వాత కృష్ణా జిల్లాలో భాగమైంది. 1959లో తిరిగి నల్లగొండ జిల్లాలో కలిసిపోయింది.

మునగాల, లింగగిరి పరగణాల చుట్టూ నైజాం రాజ్యం ఉండేది. బ్రిటిష్ పరిపాలనలోని ఈ రెండు జమీన్లు నిజాం రాజ్యంలో దీవుల్లా ఉండేవి. ఈ పరగణాల వాసులకు నైజాం ప్రాంతంలోని నల్లగొండ జిల్లాతోనే సంబంధ బాంధవ్యాలు ఉండేవి.

నాగరికత, వ్యవహార ధోరణి మొత్తం ఈ నైజాం ప్రాంతం తరహాలోనే ఉండేది. ఈ సంస్థాన పాలకులైన గార్లపాటి(వరంగల్), కీసర(ఖమ్మం), నాయని (వరంగల్) వంశస్థులు తెలంగాణకు చెందినవారు. అందువల్ల ఈ సంస్థానాన్ని తెలంగాణలో అంతర్భాగంగా చెప్పవచ్చు.

మొదటి కుతుబ్‌షా చివరి కాలంలో గార్లపాటి వంశీయులు మునగాల పరగణాకు దేశాయిలుగా ఉండేవారు. ఈ వంశ స్థాపకుడి గురించి వివరాలు తెలియదు. కానీ ఈ వంశానికి చెందిన ఎల్లప్ప, నాగప్ప గురించి తెలుస్తోంది.

అయ్యన్న దేశాయి వారి తర్వాతి కాలానికి చెందినవాడు. ఇతడు 1652-93 మధ్యకాలంలో పాలించాడు. అధికారంలోకి వచ్చిన అయ్యన్నకు రుణభారం పెరిగింది. దీంతో 1687లో పరగణాలోని సగభాగాన్ని సిద్దలూరు వెంగన్న, రామప్ప అనే గోల్కొండ వ్యాపారులకు విక్రయించాడు.

అయ్యన్న దేశాయి కుమారుడి మరణానంతరం అతడి భార్య సుభద్రాదేవి పరగణా వ్యవహారాలు చూసుకునేది. అదే సమయంలో కీసర వారు మునగాల పరగణాలో వ్యవసాయం చేసేవారు. వీరు



గార్లపాటి వారి నుంచి పరగణాను తీసుకొని ఇజారా చెల్లించేవారు. సుభద్రాదేవి సోదరుడు ముకుందప్ప. 1693లో చెలరేగిన ఒక తిరుగుబాటును అణచివేయడంలో ఇతడు ఔరంగజేబుకు సాయం చేసి సనదు పొందాడని పరగణా రికార్డులను బట్టి తెలుస్తోంది.

కుతుబ్‌షాహీల కాలంలో మునగాల సంస్థానాన్ని గార్లపాటి వంశీయులు పాలించారు. మొగల్ పాలనా కాలంలో ఈ సంస్థానంలో కీసర వంశ పాలన మొదలైనట్లు తెలుస్తోంది.

కీసర వంశీయుల మొదటి రాజధాని రేపాల. తర్వాత రాజధానిని శిరిపురానికి మార్చారు. ఈ వంశీయులు పాలిస్తున్న క్రమంలోనే గోల్కొండలో అసఫ్‌జాహీలు అధికారంలోకి వచ్చారు.

1756లో సలాబత్ జంగ్ ఉత్తర సర్కారులను ఫ్రెంచి వారికి ఇచ్చాడు. కానీ తర్వాత అధికారంలోకి వచ్చిన రెండో అసఫ్‌జా నిజాం అలీ 1766లో ఈ సర్కారులను బ్రిటిషర్లకు కట్టబెట్టాడు. దీంతో మునగాల, లింగగిరి పరగణాలు బ్రిటిషర్ల ఆధీనంలోకి వెళ్లాయి.

1802లో ఈ సంస్థానంలో జమిందారీ పద్ధతి ప్రవేశపెట్టారు. పేష్‌కుష్‌లు పన్ను వసూలు చేసి బ్రిటిషర్లకు ఇచ్చేవారు. ఈ సంస్థానాన్ని కీసర వెంకట నరసింహారావు, ముకుందప్ప, నరసన్న, కోదండ రామయ్య (1814), వెంకట నర్సింహారావు (1818), గోపమ్మ, లచ్చమ్మలు వరసగా పాలించారు.

తర్వాత ఈ సంస్థానంలో నాయని వెంకట రంగారావు (1900) మునగాల రాజా పదవిని పొందాడు. ఇతడు కొమర్రాజు వెంకట లక్ష్మణరావును దివాన్‌గా నియమించుకున్నాడు. జాతీయోద్యమ ప్రభావం వల్ల మునగాల రాజాలో ఆదర్శ భావాలు ఎక్కువగా ఉండేవి. రావిచెట్టు రంగారావు, కొమర్రాజు వెంకట లక్ష్మణరావు 1901లో హైదరాబాద్‌లో శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయాన్ని ప్రారంభించారు.

1904లో హన్మకొండలో రాజరాజనరేంద్ర భాషా నిలయం, 1905లో సికింద్రాబాద్‌లో విజ్ఞాన చంద్రికా మండలిని స్థాపించారు.

విద్యా విషయాల్లో సలహాలు, సూచనలు ఇవ్వడానికి ఆకిలి చెంచు రామయ్యను, కట్టడాల నిర్మాణం కోసం గణేశ్వరరావును, సంస్థానంలో వ్యవసాయ, పారిశ్రామిక రంగాల అభివృద్ధికి పింగళి వెంకయ్యను మునగాల రాజా నియమించాడు.

వెంకయ్య జపాన్, కంబోడియా తదితర దేశాల్లో పర్యటించాడు. ఆయా దేశాల్లోని వ్యవసాయ, పారిశ్రామిక పద్ధతులను ఆకళింపు చేసుకొని సంస్థానంలో నూతన వ్యవసాయ పద్ధతులను ప్రవేశపెట్టాడు. మునగాల రంగారావు క్రమంగా ఆదర్శభావాలకు దూరమయ్యాడు.

ఈలోగా సంస్థానంలో తిరుగుబాట్లు జరిగాయి. 1930లో కరణాల తిరుగుబాటు ప్రారంభమైంది. అది రైతుల తిరుగుబాటుగా రూపాంతరం చెందింది. మునగాల రాజా వీటిని నిర్దాక్షిణ్యంగా అణచివేశాడు.

1947లో మునగాల సంస్థానం మద్రాసు రాష్ట్రంలో విలీనమైంది. ఆంధ్రప్రదేశ్ అవతరించాక 1959లో నల్లగొండ జిల్లాలో కలిసిపోయింది.

**(49వ, పేజీలోని భాగం తరువాత )**

దేశీ కారు తయారీపై ఇందిరా దృష్టి పెట్టారు.

కానీ అప్పటికే నలభై ఏళ్లు దాటి పోవడంతో సాంకేతికంగా పింగళి వెనుకబడి పోయింది. దీంతో స్వదేశీ కారు కల అనేక మలుపులు తిరిగి చివరకు జపాన్ సహకారంతో మారుతిగా మార్కెట్‌లోకి వచ్చింది.

### ఎగ్జిబిషన్‌కే పరిమితం

పరిస్థితులు అనుకూలించి ప్రభుత్వం నుంచి అనుమతులు లభిస్తే తొలి దేశీ కారుగా మార్కెట్‌లోకి రావాల్సిన పింగళి కారు దాదాపు డెబ్బై ఏళ్ల పాటు హాల్ ఎగ్జిబిషన్‌కే పరిమితమైంది.

చివరకు ఎవరికీ అంతుచిక్కని రీతిలో 2017లో ఎగ్జిబిషన్ నుంచి కూడా ఈ కారు మాయమైంది. హైదరాబాద్ ఘన చరిత్రలో చోటు దక్కించుకోలేకపోయిన పింగళి కారు చివరకు ఫోటోలకే పరిమితమైంది.

### అలా జరిగి ఉంటే

పింగళి కారు తయారీకి వేగంగా అనుమతులు వస్తే ఆటోమొబైల్ సెక్టార్‌లో హైదరాబాద్ రూపు రేఖలు మారిపోయి ఉండేవి. కానీ అలా జరగలేదు.

ఆ తర్వాత కాలంలో ఆటోమొబైల్ మాన్యుఫ్యాక్చరింగ్ సెక్టార్ తమిళనాడు, మహారాష్ట్ర, గుజరాత్‌లలో ఎక్కువగా వచ్చాయి. కాగా ఇటీవల మహీంద్రా ట్రాక్టర్స్, టాటా ఏయిరోస్పేస్‌తో పరిస్థితిలో మార్పు వచ్చింది. తాజాగా ప్రభంజనంలో యూకేకి చెందిన మోటో వన్ మరికొన్ని కంపెనీలు హైదరాబాద్‌లో పెట్టుబడులకు రెడీ అయ్యాయి.

❋

**(61వ, పేజీలోని భాగం తరువాత )**

బలగం వెంగళరావు హయాంలో రాయలసీమకు నీళ్ళకోసం ఆయన కాదన్నా మళ్ళీ ఇందిరాగాధీ దగ్గరకెళ్ళి తెలుగుగంగ, శ్రీశైలం నీరు సాధించారు.

1978లో ఇందిరాగాధీ ఎమర్జన్సీ విధించి లోక నాయక్ జయప్రకాష్ నారాయణను అరెస్టు చేయటాన్ని సహించలేక కాంగ్రెసుకు రాజీనాచూ చేసి జనతా పార్టీలో చేరాడు.

1980లో మళ్ళీ కాంగ్రెస్ తరపున పోటీచేసి గెలిచాడు. అంజయ్య మంత్రివర్గంలో న్యాయశాఖ మంత్రి అయాడు. అవుడు లీగల్ ఎయిడ్, లోక్ అదాలత్, జ్యుడిషియల్ ఆకాడమీలను తొలిగా ఏర్పాటు చేశాడు. ప్రజలందరికీ న్యాయాన్ని చేరువ చేయాలని ఆయన కోరిక. న్యాయ పాలనలో మార్పులు తెచ్చి వున్ననలు పొందాడు.

తరువాత కాంగ్రెస్ పార్టీ పోకడలు వివరీతానికి చేరాయి. ఎన్.టి. రామారావుకు మెరిటీ వున్నా అన్యాయంగా దింపేయటం చూని మళ్ళీ కాగ్రెసుకు రాజీనామా యిచ్చాడు.

1985లో ఎన్.టి.ఆర్. కారికపై పార్లమెంటు ఎన్నికల్లో టి.డి.పి అభ్యర్థిగా పోటీచేని గెలిచాడు. అఖిల భారత వబ్లిక్ అకౌంట్స్ కమిటీ ఛైర్మన్ అయాడు. అవుడు రాజీవ్ గాంధీతో వరిచయమైంది.

కాయను ఏవిధంగా సంస్కరించాలో నివేదిక ఇవ్వమని రాజీవ్ గాధీ కోరగా సంస్కరణలు తయారుచేసి యిచ్చాడు. కాని ఎన్.టి.ఆర్.కు దూరమయాడు. 1994 నుండి 2001 వరకు ఆర్.బి.ఐ. డైరెక్టరుగా ఉన్నాడు.


అయ్యవురెడ్డి వనితనమే ఆయనను రాజకీయాలలో క్లిక్ చేసింది. ఏ ప్రతివక్ష నాయకుడూ ఆయనను ఎప్పుడూ విమర్శించని గొప్ప రాజకీయ

జీవితం ఆయనది. కాని రాజకీయాలు, సమాజం త్వరితగతిన చెడిపోయాయి. వినుగుచెందాడు.

అయ్యావరెడ్డికి సాహిత్యాభిలాష వున్నది. కొనరాజు రామువయ్య చౌదరి "కొండవీటి వైభవం" అనే పుస్తకాన్ని రాని ఆయన కంకితమిచ్చాడు. లాయరుగా ఆయనకున్న అనుభవంతో లా గ్రంథాలు రాశాడు. వాటిలో ల్యాండు నీలింగు చట్టంపై వ్రాసిన పుస్తకం, న్యాయవాదులలో, న్యాయమూర్తులలో బహుళ ప్రచారం పొందింది.

న్యాయవాదిగా, క్రిమినల్ న్యాయవాదిగా మంచి పేరు సంపాదించారు. ఆయన శావకశక్తి అద్భుతం. ఎంత పెద్ద మర్దరు కసైనా కాగితంపై కలం పెట్టి ఒక్క అక్షరం కూడా రాయకుండా సాక్ష్యాలలో ప్రతివాక్యాన్ని గురించి ఆర్యుమెంటు చెప్పగల దిట్ట. చివరి క్షణం వరకు లాయరుగా వనిచేసి పేదలకండగా వున్నాడు.

అయ్యవురెడ్డికి ముగ్గురబ్బాయిలు. ఒక్క అమ్మాయి. పెద్దబ్బాయి వ్రతాని రెడ్డి ఎం.ఎల్.ఏ. గా ప్రజాసేవలో వున్నాడు. ఇంతటి బహుముఖ ప్రజ్ఞాశాలి అయ్యవురెడ్డి కులానికొక నంవద. ❉



## ( 61వ, పేజీలోని భాగం తరువాత )

అన్నీ కలిసిపోయిన రంగుల నైపుణ్యం ఆయనది. హైదరాబాద్, బొంబాయి వీధులు, ఆర్థిక, రాజకీయ, సాంఘిక ప్రభావాలు, మార్మిక, తాంత్రిక, శృంగార భావనల సమ్మిశ్రితం ఆయన కళ. కర్రతో, రాతితో ఆయన మలిచిన శిల్పాలు ప్రత్యేకం.

జాతీయంగానూ అంతర్జాతీయంగానూ చేసిన ప్రదర్శనలలో పి.టి.రెడ్డి చిత్రాలు ఎన్నో కళాసంస్థల మరియు ఔత్సాహికుల సేకరణలో చేరాయి. వీటిలో ప్రముఖంగా చెప్పుకోదగినవి బకింగ్ హాం పేలస్, లండన్, న్యూడిల్లి నందలి రాష్ట్రపతి భవన్, ఎంబసీ ఆఫ్ జి.డి.ఆర్., పార్లమెంట్ హౌస్ ఇంకా డిల్లి కాలేజీ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్, నేషనల్ గేలరీ ఆఫ్ మోడర్న్ ఆర్ట్,కేంద్ర లలితకళా అకాడమీ న్యూడిల్లి, కర్నాటక, కాశ్మీర్, ఆంధ్రప్రదేశ్ లలితకళా అకాడమీలతో పాటు జే.జే. స్కూల్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ బొంబాయి, అకాడమి ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ కలకత్తా, హైదరాబాద్ స్టేట్ మ్యూజియం, కాలేజ్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ హైదరాబాద్, సాలార్ జంగ్ మ్యూజియం, ఆల్ ఇండియా ఫైన్ ఆర్ట్స్అండ్ క్రాఫ్ట్స్. న్యూడిల్లి, టాటా ఇన్స్టిట్యూట్ ఆఫ్ పండమెంటల్ రీసర్చ్ బొంబాయి మరికొన్ని యునైటెడ్ కింగ్ డం, అమెరికా, యుగోస్లోవియా, పిలిపీన్స్, ఫ్రాన్స్, స్విడ్జర్లాండ్, జర్మనీ ఆస్ట్రేలియా తదితర దేశాలనందు వివిధ ప్రైవేట్ వ్యక్తుల సేకరణలో కూడా వీరి చిత్రాలు వున్నాయి.

తన ఎనభై ఏళ్ళ సుధీర్ఘ కళాయానంలో ప్రతిభంధకాలెన్ని ఎదురైనా తన అనితర సాధ్యమైన కృషి, పట్టుదలతో తెలుగు చిత్రకళను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్ళిన ఈ అసమాన ప్రతిభాశాలి 1996, అక్టోబర్ 21 న మరణించాడు. పి.టి.రెడ్డి భార్య ప్రముఖ రచయిత్రి పి.యశోదారెడ్డి. ❉

## రెడ్డి జాగృతి – చందా వివరాలు

రెడ్డి సామాజిక వర్గానికి చారిత్రక, వర్తమాన విషయాలకు... రాబోవు భవిష్యత్తుకు ఉపయోగపడే సమాచార వారధి...లాభాపేక్షను పక్కన పెట్టి రెడ్ల ఆత్మగౌరవాన్ని ఎలుగెత్తి చాటుతూనే, మన రెడ్ల అభివృద్ధికి దోహదమయ్యే ప్రతి అంశాన్ని సృజిస్తూ...మీ ఇంట అడుగుపెట్టిన రెడ్డి జాగృతి మానస పుత్రిక మన రెడ్డి జాగృతి. మీకు చేరువ అవుతున్న రెడ్డి తేజం పత్రిక చందాదారులుగా చేరండి. చేర్పించండి. రెడ్ల ఐఖ్యతను చాటుకుందాం.

1 సంవత్సరం – రూ. 400/– 3 సంవత్సరాలు – రూ. 1000/– (పోస్టల్ ఛార్జీలు )

మరింత సమాచారం కోసం సంప్రదించండి. ఫోన్ : 9533099999 వాట్సాప్ : 9290906777

బ్యాంక్ ఎకౌంట్ వివరాలు : REDDY JAGRUTHI SEVA SANGAM

A/C No : 0439104000126090, IFSC Code : IBKL0000439

ఆన్‌లైన్ బ్యాంకింగ్ ద్వారా, మనీ ట్రాన్స్‌ఫర్ యాప్ ద్వారా కూడా చందాదారులుగా చేరవచ్చు. మా గూగుల్‌పే ద్వారా 93909 06777 కి చందా పంపించిన తరువాత, ఆ స్క్రీన్‌షాట్‌తో సహా, మీ పూర్తి పోస్టల్ చిరునామాను టైప్ చేసి 9290906777 కి పంపగలరు. ❊

## రచనలకు ఆహ్వానం :

రెడ్ల సామాజిక, సాహిత్య, చారిత్రక, వారసత్వ సంపదల గురించిన ప్రతీ అంశాన్ని ప్రాంతీయ, రాజకీయ, భౌగోళిక అంశాలకు అతీతంగా ఉన్న రెడ్డి బంధువులకు చేరవేసేందుకు వస్తున్న “ రెడ్డి జాగృతి ” మాసపత్రిక రచనలకు ఇదే మా ఆహ్వానం.

### రచయితలకు సూచనలు :

1. రెడ్డి సామాజిక వర్గానికి చెందిన రచనలు, ప్రస్తుత, చారిత్రక అంశాలను ప్రతిబింబించే విధంగా ఇతివృత్తం ఉండాలి. మరి ఏ ఇతర వర్గాన్ని కించపరచకుండా...అగౌరవ పదాలను ఉపయోగించకుండా ఉండాలి.

2. మీ స్వంత రచన అని హామీ పత్రాన్ని మీ రచనతో పాటు జతపరచాలి. ఇతివృత్తం...తక్కువ నిడివిలో, ఎక్కువ అంశాన్ని చెప్పే విధంగా ఉండాలి.

3. రెడ్డి సామాజిక వర్గానికి నవఉత్తేజాన్ని కలిగించే విధంగా రచనలు ఉండాలి. యువతకు దారిచూపే విధంగా ఉండాలి. ఎటువంటి నెగటివ్ కోణాలను, నిరుత్సాహపరచే విధంగా ఉండే రచనలు స్వీకరించబడవు.

4. ఇంతకు ముందు మీరు పంపిన రచనలు ఎక్కడా ప్రచురితం కానివై ఉండాలి. బ్లాగులు, వెబ్‌పేజీలు మినహాయింపు. రెడ్డి రచయితలు వ్రాసిన పాత సాహిత్యం, రెడ్డి చారిత్రక అంశాలతో సంబంధించిన స్థలాల గురించి మాకు తెలియజేయండి.

5. మీ రచనలు చేతిరాతతో, యూనికోడ్ ఫార్మేట్‌లో (ఫోన్ తెలుగు టైపింగ్), అనూస్క్రిప్ట్ మేనేజర్ (డీటీపీ ప్రతులు), పీడీఎఫ్, వర్డ్ ఫార్మేట్, పేపర్స్ అయితే స్కాన్ కాపీ ద్వారా...మా మెయిల్ ఐడీకి పంపవచ్చు. పరిశీలించిన తరువాత, ఎడిటర్ నిర్ణయం మేరకు ప్రచురింపబడుతాయి. ❊

మీ రచనలు పంపవలసిన మెయిల్ ఐడి : editorreddyjagruthi@gmail.com








RBN











**రెడ్డి బిజినెస్ నెట్‌వర్క్ నిర్వహించబోయే "బిజినెస్ ఎక్స్‌పో" వాల్‌పోస్టర్, పాంప్లేంట్ ఆవిష్కరణ**

RNI No.TELTEL/2017/73529 REDDY JAGRUTHI Monthly, Postal Date : 14th & 15th Every Month, Publishing on Every Month 7th, Jan 2022

